ఇది మంచి ప్రభుత్వం

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 50 | విజయవాడ, శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 20 September 2024 | Rs

ఇది మంచి ప్రభుత్వం

కల్తీ నెయ్యిపై ఆధారాలున్నాయి

- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

అన్నదానం, లడ్డూల్లో నాణ్యత తగ్గిందని, శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడినట్లు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని, కల్తీ నెయ్యి కమీషన్లను రికవరీ చేసి శ్రీవారి హుండీలో వేయిస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. శ్రీవారి లడ్డూల్లో జంతువుల కొవ్వు వాడినట్లు సిఎం చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై నారా లోకేష్ పై విధంగా స్పందించారు. వైవి సుబ్బారెడ్డికి తాను సవాల్ విసురుతున్నానని, తిరుమలకు వచ్చి ప్రమాణం చేయాలన్నారు. ప్రజాగళం హామీల్లో భాగంగా తొలి మైలురాయి దగ్గర చెప్పినట్లుగా బంగారుపాళ్యం వద్ద డయాలసిస్ యూనిట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తిరుపతికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో లోకేష్ మాట్లాడుతూ.. వైసిపి హయాంలో టిటిడిలో జరిగిన అవినీతిపై తాము స్పష్టమైన ఆరోపణలు చేశామన్నారు. ఏడుకొండల జోలికి వెళ్లొద్దని అప్పుడే చెప్పామన్నారు. నెయ్యిని ఎన్‌డిడిఎఫ్‌కు పంపిస్తే జంతువుల కొవ్వు పదార్థాలతో తయారు చేసిన నూనె ఉందని నిర్ధారించారన్నారు. తిరుమల పవిత్రతను తాము కాపాడతామన్నారు. కొత్తగా వచ్చిన ఇఒ లడ్డూ నాణ్యతను పెంచారన్నారు. వైసిపి ప్రభుత్వంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారు తన రెడ్ బుక్ చూస్తే భయపడుతున్నారన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన నాయకులు పొలకల మల్లిఖార్జున్, రాజారెడ్డి, వూసా మాధవరావు, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

టిడిపిలోకి పలువురు వైసిపి నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నెల్లూరులోని పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేరారు. పురపాలక శాఖ మంత్రి పి నారాయణ నేతృత్వంలో 15 మంది నెల్లూరు కార్పొరేటర్లు, నుడా మాజీ ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌తో పాటు మరో 50 మంది టిడిపిలో చేరారు. టిడిపి ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. కాగా, అదానీ పోర్ట్స్ ఎమ్‌డి కరన్ అదానీ.. మంత్రి లోకేష్‌ను కలిశారు. వరద బాధితులకు సాయం అందించినందుకు కరన్‌కు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని వివరించారు.

అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వెలగపూడి సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఆయనతోపాటు మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే టి శ్రావణ్‌కుమార్ ఉన్నారు. అనంతరం స్థానికులతో కొద్దిసేపు మాట్లాడారు. పలువురు మహిళలు తాము పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రికి వివరించారు. క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం అక్కడే సిఎం మహిళలకు స్వయంగా వడ్డించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 100 రోజుల పాలనలో చేయాల్సినంత చేస్తున్నామని తెలిపారు.

యువ రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆదోని (కర్నూలు)

అప్పుల బాధ తాళలేక యువ రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కర్నూలు జిల్లా ఆదోని మండలం గురువారం చోటు చేసుకుంది. పోలీసులు వివరాల మేరకు... నాగలాపురం గ్రామానికి చెందిన నరసింహులు (25) తనకున్న 80 సెంట్ల పొలంతో పాటు మరో ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. సరైన దిగుబడి రాక పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి నెలకొంది. అప్పుల ఊబిలో చిక్కుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. రైతు నరసింహులుకు భార్య, కుమార్తె ఉన్నారు. మృతుని భార్య ప్రస్తుతం తొమ్మిది నెలల గర్భిణీ. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంగుల భద్రతపై కౌంటర్ దాఖలు చేయండి

ప్రజాశక్తి - అమరావతి

తనకు 3ప్లస్3 భద్రతను ఉపసంహరించడాన్ని సవాలు చేస్తూ ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. భద్రత ఉపసంహరణ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాణహాని నేపథ్యంలో తనకున్న 3ప్లస్3 భద్రతను పునరుద్ధరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ బ్రిజేంద్రరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

సూపర్ సిక్స్ కోసం ఎదురుచూపులు

- 100 రోజుల్లో అమలుకు నోచుకోని తొలిహామీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు కోసం రాష్ట్రప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయినా ఇవి అమలుకు నోచుకోలేదు. 2023 మే 27,28 తేదీల్లో రాజమండ్రిలో జరిగిన టిడిపి మహానాడులో భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను విడుదల చేశారు.

ఈ హామీలనే టిడిపి కూటమి తన ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా పొందుపరిచింది. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీ దీపావళికి అందిస్తామని బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. మహాశక్తి పేరుతో మహిళలకు ప్రధానంగా నాలుగు హామీలను ఇచ్చింది. తల్లికి వందనం, ఆడబిడ్డనిధి, మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ప్రయాణం పథకాలను ప్రకటించింది. వీటితో పాటు రైతుకు రూ.20వేల ఆర్థిక భరోసా, యువగళం కింద యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగభృతి అందిస్తామని ప్రకటించింది.



ఎన్నికల వేళ టిడిపి కూటమి ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు ఇవే

తల్లికి వందనం ఎప్పుడు?

తల్లికి వందనం పేరుతో బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందిస్తామని టిడిపి కూటమి హామీఇచ్చింది. అమ్మఒడి పేరుతో పిల్లలు ఎంతమంది ఉన్నా వైసిపి ప్రభుత్వం రూ.15వేలు తల్లుల ఖాతాల్లో జమచేసింది. వీటిల్లో కూడా కోతలు విధించి ఐదేళ్లల్లో నాలుగుసార్లే అమలు చేసింది. కోతలు లేకుండా తమ ప్రభుత్వం బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు చొప్పున అందిస్తామని సూపర్‌సిక్స్‌లో తొలి హామీగా పేర్కొన్నారు. బడులు తెరిచి నాలుగు నెలలు కావొస్తున్నా ఈ హామీ అమలుపై ప్రభుత్వం ఏమీ మాట్లాడలేదు, ప్రస్తుతం ఇంటర్మీడియట్ వరకు సుమారు 80లక్షల మంది విద్యార్థులు రాష్ట్రంలో ఉన్నారు. తెల్లరేషన్‌కార్డు, ఆదాయపు పన్ను పరిమితి వంటి నిబంధనలు పెట్టినా సుమారు 60లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాల్సి ఉంటుంది.

వెనక్కి వెళ్లిన ఉచిత ప్రయాణం

మహాశక్తిలో భాగంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని కూటమి హామీ ఇచ్చింది. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అమలవుతుందని రవాణా శాఖమంత్రి ఎం రామ్‌ప్రసాద్ రెడ్డి తొలుత ప్రకటించారు. అయితే ఇప్పటికీ అమల్లోకి రాలేదు. ఉచిత బస్సు ప్రయాణం కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అయితే రాష్ట్రప్రభుత్వం ఈ హామీ అమలు చేసేందుకు సరిపడ బస్సులను, అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు ఆ దిశగా ప్రయత్నాలు లేవు. స్త్రీనిధి కింద 18ఏళ్లు నిండిన ప్రతిమహిళకు నెలకు రూ.1500లు అందిస్తామని హామీ ఇచ్చింది. దీనిపై కూడా ఇంతవరకు ప్రభుత్వ ప్రకటన లేదు.

యువగళం హామీ నిరుద్యోగభృతి

టిడిపి ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్ర యువగళం పేరుతో నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. లేదంటే నెలకు రూ.3వేలు చొప్పున నిరుద్యోగభృతి కల్పిస్తామని పొందుపరిచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తొలిరోజు ఐదు హామీలపై సంతకాలు చేశారు. వీటిల్లో 16,347 డిఎస్సి పోస్టుల భర్తీ కూడా ఉంది. అయితే నిరుద్యోగ భృతి హామీని ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందోనని నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు.

రైతుకు అందని ఆర్థిక సహాయం

రైతుకు ప్రతి ఏటా రూ.20వేల ఆర్థిక సహాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్‌లో హామీ ఇచ్చింది. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ చివరి దశకు వచ్చినా ఇప్పటి వరకు సాయం ప్రభుత్వం అందించలేదు. రబీలోనైనా ప్రభుత్వం ఈ సహాయం అందిస్తుందా? లేదా? అని రైతులు ఎదురుచూస్తున్నారు. అయితే వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు దీనిని ఎలా అమలు చేస్తారనేది చూడాలి.

'ఉక్కు' ప్రయివేటీకరణపై వామపక్ష కార్పొరేటర్ల నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న గంగారావు, స్టాలిన్

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ కార్పొరేటర్లు గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఐ ఫ్లోర్ లీడర్ ఎజె.స్టాలిన్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ సర్కారు తీరుతో విశాఖ స్టీల్‌ప్లాంట్ తీవ్ర సంక్షోభ స్థితికి వెళ్లిందని, మూసివేత దిశగా సాగుతోందని తెలిపారు. మూడింటిలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లను మూసివేశారన్నారు. అనేక డిపార్టుమెంట్లు నిలిచిపోయాయని తెలిపారు. రోజుకు 21 వేల టన్నులు స్టీల్ ఉత్పత్తి చేయాల్సి ఉండగా నేడు 4 వేల టన్నులకు ఉత్పత్తి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న జరిగే జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో ఉక్కు అంశంపై చర్చ జరగాల్సి ఉందని తెలిపారు. ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, తక్షణం రూ.5 వేల కోట్లు వర్కింగ్ కేపిటల్ మంజూరు చేయాలని, అప్పులపై ఐదేళ్ల మారిటోరియం విధించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామిని జివిఎంసిలోని అఖిలపక్ష పార్టీల కార్పొరేటర్లు కలిసి చర్చించేందుకు అవసరమయ్యే తీర్మానం చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే తాము మేయర్‌కు రాత పూర్వకంగా ఈ విషయాన్ని విన్నవించామని పేర్కొన్నారు. టిడిపి, వైసిపి, జనసేన పార్టీల ఫ్లోర్ లీడర్లకు కూడా తమ ప్రతిపాదనకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇప్పటికీ కౌన్సిల్ అజెండాలో తమ ప్రతిపాదన రాలేదని తెలిపారు. తక్షణమే తమ ప్రతిపాదనను సప్లిమెంటరీ అజెండాలోనైనా, టేబుల్ అజెండాగానైనా పొందుపర్చాలని డిమాండ్ చేశారు.

ఒక చేత్తో నిధులిచ్చి మరో చేత్తో వెనక్కి

- స్టీల్ ప్లాంట్‌కు రూ.500 కోట్లు మంజూరు చేసిన ఉక్కు మంత్రిత్వ శాఖ
- పిఎఫ్, జిఎస్‌టి చెల్లింపులకే వాడాలంటూ షరతు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఒక చేతితో నిధులు ఇచ్చి మరో చేతితో కేంద్రం లాగేసుకుంటుంది. షరతులతో కూడిన నిధులు మంజూరు చేసినప్పటికి అవి తిరిగి కేంద్రానికి వెళ్లిపోతున్నాయి. పిఎఫ్, జిఎస్‌టి వంటి కేంద్ర సంస్థలకు ఆ నిధులు వెళ్తున్నాయి. ఉక్కు కార్మికులకు, స్టీల్‌ప్లాంట్‌కు ఈ నిధులు దోహదపడడం లేదు. స్టీల్‌ప్లాంట్‌కు రూ. 500 కోట్లు మంజూరు చేస్తున్నట్లు గురువారం రాత్రి కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఆ నిధులకు షరతులు కూడా విధించింది. ఈ మేరకు ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యానికి ఆ మంజూరు ఉత్తర్వులు అందాయి. నిధులను చట్టబద్ధమైన చెల్లింపుల కోసం మాత్రమే ఉపయోగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. జిఎస్‌టి, ఉద్యోగి భవిష్య నిధి కంట్రిబ్యూషన్‌లు, వెండార్ చెల్లింపులు లేదా ప్రభుత్వ లెవీలు వంటి వాటికే ఉపయోగించాలని కండీషన్లు పెట్టింది. ఆర్ఐఎన్ఎల్ బకాయిలను చట్టబద్ధంగా నిర్వహించాలని, ఈ కఠిన నిబంధనలకు కట్టుబడి స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం వ్యవహరించాలని, ఏదైనా డీవియేషన్ జరిగి, జాబితా నుంచి ఏదైనా తేడాగా నిధుల దుర్వినియోగం జరిగితే వెంటనే చెల్లింపులను నిలిపివేయాలంటూ కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)కు ఆదేశాలిచ్చినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. నిధుల వినియోగం, చెల్లింపులపై ఆర్ఐబికి నియంత్రణ ఉంటుందని వెల్లడించింది. ఆర్ఐఎన్ఎల్ చట్టబద్ధమైన తన ఆర్థిక బాధ్యతలను చూసేలాగ నిధుల కేటాయింపులు చేయకపోతే స్టీల్ మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోనున్నట్లు పేర్కొంది.

అక్రమ కేసు ఎత్తేయండి

హోంమంత్రి అనితను కోరిన నటి జెత్వానీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అక్రమ కేసుతో మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పెట్టారని, తనపై కె విద్యాసాగర్ బనాయించిన అక్రమ కేసును కొట్టివేయాలని ముంబయి సినీనటి కాదంబరి జెత్వానీ కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర సచివాలయానికి జెత్వానీ తన తల్లిదండ్రులు, న్యాయవాదులతో వెళ్లి హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జెత్వానీ తనను విద్యాసాగర్, రాష్ట్ర పోలీసులు వేధించిన తీరును హోంమంత్రికి వివరించారు. తనకు న్యాయం చేయాలని కోరారు. తనకు, కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరారు. తన కేసుల్లో ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు కేసులు పెట్టి అన్ని విధాలుగా వేధించారని ఆరోపించారు. వ్యక్తిగతంగా తీరని నష్టం కలిగించారని, తగిన రీతిలో నష్టపరిహారం ఇవ్వాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కేసులో రాజకీయ ప్రమేయం ఎంత వుందనేది విచారణలో తేలుతుందన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముంబయిలో నటి కాదంబరి జెత్వానీపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో పోలీసులు అడ్డగోలుగా వ్యవహరించారని తెలిపారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆమె ఐఫోన్లను రెండు సార్లు ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేశారని తెలిపారు. దానికి సంబంధించిన అలర్ట్‌లు ఆమె మెయిల్‌కు వచ్చాయన్నారు. ఐఫోన్‌లు ఓపెన్ చేయడం కుదరకపోవడంతో దాంట్లో ఉన్న డేటా డిలీట్ చేయాలని చూశారని తెలిపారు. ఫోన్ లాక్ ఓపెన్ చేయాలని చూడటంతో జెత్వానీకి మెయిల్ అలెర్ట్ వచ్చిందన్నారు. ఐఫోన్‌లో సూపర్ సెక్యూరిటీ ఉండటం వల్ల ఫోన్ ఓపెన్ చేయలేకపోయారన్నారు. ఈ కేసులో జెత్వానీకి న్యాయం జరగాలన్నారు. దుబాయ్‌లో ఉన్న ఆమె సోదరుడికి ఇచ్చిన లుకౌట్ నోటీసును వెనక్కి తీసుకున్నందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసులో పెద్దవాళ్ల పేర్లు ఉన్నాయని, విచారణలో తెలితే వారిపైనా పోరాటం చేస్తామన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

- గ్రీవెన్స్‌లో మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, ఎమ్మెల్యే బి రామాంజనేయులుతో కలిసి టిడిపి కార్యాలయంలో గురువారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులతో మంత్రి మాట్లాడి చర్యలు తీసుకున్నారు. తిరుపతి జిల్లా నాయుడు పేటకు చెందిన బి రంజిత్ పాప చికిత్స కోసం సహాయం చేయాలని కోరగా.. రూ.20 వేల ఆర్థిక సాయం గొట్టిపాటి అందించారు. స్కిల్ ఆపరేటర్లకు జీతం ఇప్పించి న్యాయం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంత్రిని కోరారు. డిఎస్‌సి-2018లో స్పోర్ట్స్ కోటాలో పిఇటిగా ఉద్యోగం పొందిన తనను అక్రమంగా నిలిపివేశారని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కూరాకులపల్లికి చెందిన గాజుల పుష్పవతి ఫిర్యాదు చేశారు. గతంలో పాఠశాల విద్యాశాఖ కమిషనరు కె సురేష్‌కుమార్ బంధుప్రీతితో తనకు అన్యాయం చేశారని ఫిర్యాదు చేశారు.

గ్రీవెన్స్ నిర్వహణ జాబితా విడుదల

టిడిపి కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌లో పాల్గొనే నాయకుల పేర్లు విడుదలయ్యాయి. ఈ నెల 20న పార్టీ నేతలు నెట్టెం రఘురాం, కెఎస్ జవహర్, 21న నూకసాని బాలాజి, షేక్ అబ్దుల్ అజీజ్, 23న జివిరెడ్డి, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, 24న గుణపాటి దీపక్ రెడ్డి, మంతెన రామరాజు, 25న కొనకళ్ల నారాయణ, కొమ్మలపాటి శ్రీధర్ పాల్గొంటారు.

ప్రజల్లోకి 100 రోజుల కార్యక్రమం

- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అనేక కార్యక్రమాలు చేపట్టామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని చెప్పారు. మాజీ సిఎం వైఎస్ జగన్ ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో జగన్ తన సొంత పత్రికకు ప్రజాధనాన్ని దోచిపెట్టారని ఆరోపించారు. గత పాలనంతా దోపిడీలకు, ప్రచార ఆర్భాటాలకు నిలయమైందని పేర్కొన్నారు.

అమరావతిపై విషం కక్కుతున్న జగన్ : సోమిరెడ్డి

రాజధాని అమరావతిపై వైఎస్ జగన్ విషం కక్కుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. కృష్ణానదికి రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా చెక్కుచెదరలేదని అన్నారు. హైదరాబాద్, చెన్నై వంటి పెద్దపెద్ద నగరాలు వరదల సమయంలో అతలాకుతలమైన ఘటనలు చూశామన్నారు. వర్షం వల్ల వచ్చిన నీరు తప్ప ఎలాంటి వరద అమరావతిని టచ్ చేయలేకపోయిందని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆపేందుకు జగన్ కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. మెడికల్ కళాశాలలపై దుష్ప్రచారం మానుకోవాలని టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. కళాశాలల పేరు చెప్పి నిధులను వైఎస్ జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. టిటిడి ప్రసాదం కోసం వాడే నెయ్యితో జగన్ ఆటలాడారని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ఒక ప్రకటనలో ఆరోపించారు.

త్వరలో ఎపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ

- మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024ను త్వరలో విడుదల చేస్తామని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా విద్యుత్‌శాఖ అధికారులతో సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. మినీ, మెగా సోలార్ పార్కుల ఏర్పాటు పనుల గురించి ఆరా తీశారు. సోలార్ పార్కుల ఏర్పాటుతో ఉద్యోగ కల్పనపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి సూచించారు. కొత్త వ్యవసాయ కనెక్షన్లపై ఆరా తీశారు. కొత్తగా 40 వేల కనెక్షన్లు అందించేలా లక్ష్యం పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇప్పటి వరకు 12 వేల వరకు కనెక్షన్లు ఇచ్చినట్లు మంత్రికి అధికారులు వివరించారు. మీ-సేవా, అధికారుల చుట్టూ తిరగకుండా 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్‌చేసి కనెక్షన్ బుక్ చేసే విధానాన్ని తీసుకొచ్చామని, దీనివల్ల ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని అధికారులు తెలిపారు. పిపిపి పద్ధతిలో విద్యుత్ వాహనాలకు ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించేందుకు ఇప్పటికే టెండర్లు ఖరారు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డిప్యూటీ కార్యదర్శి కుమార్ రెడ్డి, వర్చువల్‌గా డిస్కమ్‌ల సిఎమ్‌డిలు ఐ పృథ్వీతేజ్, పట్టాన్‌శెట్టి రవిసుభాష్, కె సంతోషరావు పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని సుంకర రమేష్ మృతి

ప్రజాశక్తి - విజయవాడ



సుంకర రమేష్ (ఫైల్)

లారీ ఓనర్స్ అసోసియేషన్ కృష్ణా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, లారీ ఓనర్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మాజీ అధ్యక్షులు, సిపిఎం అభిమాని, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సుంకర రమేష్ (66) గురువారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన... ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు బొప్పన టవర్స్‌లో గల తన స్వగృహంలో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఆయనతోపాటు ఆయన కుటుంబ సభ్యులూ సిపిఎం అభిమానులుగా ఉన్నారు. రమేష్ స్వగ్రామం కృష్ణా జిల్లా పామర్రు మండలం కురుమద్దాలి. అక్కడ పాఠశాల స్థాయి నుండే ఎస్ఎఫ్ఐలో పని చేశారు. అనంతరం విజయవాడ ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐకు పునాది వేసిన ముఖ్యుల్లో ఒకరిగా ఉన్నారు. ఇతర సంఘాల దాడులను, బెదిరింపులను ఎదుర్కొని గట్టిగా నిలబడ్డారు. సిపిఎం, ప్రజా ఉద్యమాలకు చేయూతనిచ్చారు. లారీ ఓనర్స్ అసోసియేషన్, లారీ ఓనర్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బాధ్యతలను నిజాయితీ, నిబద్ధతతో నిర్వర్తించి మంచి పేరు తీసుకొచ్చారు. గురువారం సాయంత్రం స్వర్గపురి శ్మశాన వాటిలో అంత్యక్రియలు జరిగాయి.

పలువురు నేతల నివాళి

ప్రసాదంపాడులో రమేష్ భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, వి.ఉమామహేశ్వర రావు, లారీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైవి ఈశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమోతు రాజా, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్, పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి అరుణ్ కుమార్, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, ఆల్ ఇండియా మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ఆర్‌వి.నరసింహారావు, 'అమ్మ' ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పూర్వ అధ్యక్షులు వై.సుబ్బారావు, చెన్నుపాటి వజీర్ సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

రమేష్ మృతికి మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఛైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, ఎంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ సంతాపం తెలిపారు.

ప్రేమ వివాహం చేసుకున్నారని దళితుడిపై దాడి

- ఆరుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రేమ వివాహం చేసుకున్నారని దళిత యువకుడు, అతని బంధువులపై పెత్తందారులు దాడికి పాల్పడ్డారు. దొరికిన వారిని దొరికనట్లు కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన తిరుపతి జిల్లా కెవిబిపురం మండలం అంజూరు పంచాయతీ అంజూరుపాలెం గ్రామం అరుంధతి వాడలో చోటు చేసుకుంది. బాధితుల వివరాల మేరకు...

అంజూరు పాలెంకు చెందిన దళిత యువకుడు, బిసి సామాజిక తరగతికి చెందిన అమ్మాయి ప్రేమించుకున్నారు. వీరి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో నెల రోజుల కిందట ఇంటి నుంచి పారిపోయి గుడిలో పెళ్లి చేసుకున్నారు. దీన్ని జీర్ణించుకోలేని యువతి తల్లిదండ్రులు, బంధువులు కెవిబిపురం పోలీస్ స్టేషన్‌లో దళిత యువకుడిపై కిడ్నాప్ కేసు పెట్టారు. తమ కుమార్తెను వెంటనే తీసుకురావాలంటూ యువకుడి బంధువులపై దౌర్జన్యానికి దిగారు. దీంతో యువతి, యువకులు ఈనెల 18న తిరుపతి ఎస్‌పిని ఆశ్రయించారు. యువతి తల్లిదండ్రులు, బంధువుల నుంచి వారికి ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలంటూ నారాయణవనం సిఐ, కెవిబిపురం ఎస్ఐకి డిఎస్‌పి ఆదేశాలు ఇచ్చారు. గురువారం తెల్లవారుజామున యువతి బంధువులు దళిత యువకుడి బంధువులపై దౌర్జన్యానికి దిగారు. ఇళ్లల్లో ఉన్న మహిళలను బయటకు లాక్కొచ్చి కర్రలతో చితకబాదారు. ఈ దాడిలో జ్యోతి, సుజాత, బుజ్జమ్మ , చిన్నమ్మ, వెంకటమ్మ , బత్తెయ్య తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో జ్యోతి బాలింత. ఆమెను తిరుపతి రుయాకు తరలించారు. క్షతగాత్రులను శ్రీకాళహస్తి ఆస్పత్రికి తరలించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

అరుంధతి వాడపై పెత్తందారుల దాడి వెనుక పోలీసుల హస్తం, నిర్లిప్తత ఉందని ప్రజా సంఘాలు ఆరోపించాయి. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కెవిపిఎస్, బిఎస్‌పి, ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు పరామర్శించారు. దళితులపై పాశవికంగా దాడి చేసిన వారిపై అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

వరద బాధితులు 11.90 లక్షల మంది

- ప్రభుత్వానికి రెవెన్యూశాఖ నివేదిక
- ముంపులో లక్ష ఇళ్లు
- నష్టపరిహారానికి రూ.6,737 కోట్లు అవసరం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఇటీవల చోటుచేసుకున్న భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 11.90 లక్షల మంది బాధితులుగా మారారు. సుమారుగా లక్ష ఇళ్లు రోజుల తరబడి ముంపులో ఉన్నాయి. లక్షకు పైగా ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఈ మేరకు సమగ్ర నివేదికను రూపొందించిన రెవిన్యూశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. బాధితులను ఆదుకోవడానికి కనీసం 6,737 కోట్ల రూపాయలు అవసరమవుతాయని ఈ నివేదికలో పేర్కొన్నారు. నివేదికలోని వివరాల ప్రకారం వరదల కారణంగా 13 జిల్లాల్లోని 179 మండలాలు ప్రభావితమైనాయి. మొత్తం 422 గ్రామాలు వరద నీటిలో ముంపునకు గురికాగా, 25 పట్టణాల్లోని 142 వార్డులు దెబ్బతిన్నాయి. ముంపులో 11,90,076 మంది బాధితులుగా ఉన్నారని నివేదికలో పేర్కొన్నారు. అత్యధికంగా ఎన్‌టిఆర్ జిల్లాలోనే 6.54 లక్షల మంది బాధితులుగా ఉండగా, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కూడా నష్టం భారీగా జరిగింది. వరదల కారణంగా 66 మంది మృత్యువాత పడ్డారని, అలాగే ఆవులు, గేదెలు, ఎద్దులు, గొర్రెలు, మేకలు వంటి పశుసంపద 678 మరణించాయని, 3,489 కోళ్లు మృత్యువాత పడ్డాయి,

ఇళ్లకు భారీగా నష్టం

ఈ వరదలు, వర్షాల కారణంగా భారీ సంఖ్యలో ఇళ్లకు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. 5,852 ఇళ్లు పూర్తిగా, 28,453 ఇళ్లు పాక్షికంగా ధ్వంసమైనట్లు నివేదికలో పేర్కొన్నారు. మొత్తం లక్ష ఇళ్ల వరకు నీటిలో ముంపునకు గురికాగా, అందులో 63 వేల ఇళ్లు ఒక్క ఎన్టీయార్ జిల్లాలోనే ఉన్నట్లు గుర్తించారు.

లక్షకుపైగా ఎకరాల్లో నష్టం

వర్షాలు, వరదల కారణంగా వ్యవసాయ, ఉద్యానవన పంటలకు కూడా భారీ నష్టం వాటిల్లింది. వ్యవసాయ రంగంలో 1,12,411 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లగా, అందులో వరి పంటకే ఏకంగా 89,695 హెక్టార్లలో నష్టం వాటిల్లింది. ఉద్యానవన పంటలు కూడా తొమ్మిది వేల హెక్టార్లకుపైగా నష్టం చవిచూసాయి. ఎక్కువగా అరటి, పసుపు పంటలకే నష్టం వాటిల్లింది. వీటితోపాటు పట్టు పరిశ్రమ, చేనేత, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య రంగాల్లో కూడా నష్టం వాటిల్లినట్లు నివేదికలో పొందుపరిచారు.

ధ్వంసమైన రోడ్లు

ఈ వరదలు, వర్షాలకు 4,345 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు, 2,188 కిలోమీటర్ల పంచాయితీరాజ్ రోడ్ల ధ్వంసమయ్యాయి. వీటిమరమ్మతులకే 2,718 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. పట్టణాల్లో కూడా 563 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసమైనట్లు గుర్తించారు. అలాగే నీటిపారుదల రంగంలో కూడా 425 చిన్న నీటి చెరువులు, 1,082 కాలువలకు గండ్లు పడ్డాయని గుర్తించారు.

శాఖల వారీ నష్టం వివరాలు (రూ. కోట్లలో)

విభాగం	కావాల్సిన నిధులు
ఇళ్లు	395.75
వ్యవసాయం	269.10
నీటి వనరులు	1,964.28
పట్టణాల్లో నష్టం	491.99
కమ్యూనిటీ	25.75
గిరిజన సంక్షేమం	24.78
తాత్కాలిక మరమ్మతులు	852.62
పూర్తి పనులకు	5,874.78

జిల్లాల వారీగా బాధితుల సంఖ

జిల్లా	జనాభా
అల్లూరి సీతారామరాజు	79,064
కాకినాడ	61,592
తూర్పు గోదావరి	431
పశ్చిమ గోదావరి	781
ఏలూరు	17,159
కృష్ణా	2,37,000
ఎన్టీఆర్	6,54,473
గుంటూరు	1,04,276
బాపట్ల	30,000
పల్నాడు	5,300
మొత్తం	**11,90,076**

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 50 | విజయవాడ, శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 20 September 2024 | Rs

2.4 ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యం

- 21 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ
- సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

6

అశ్విన్ సెంచరీ

- జైస్వాల్, జడేజా అర్ధసెంచరీలు
- భారత్ 339/6, బంగ్లాదేశ్‌తో తొలిటెస్ట్

8

కూటమి పాలన @ 100 రోజులు

- సంక్షేమ పెన్షన్ల పెంపు • కొన్ని పథకాల రద్దు, ఇంకొన్ని పేర్ల మార్పు
- పోలవరం, అమరావతిపై ముందుకు • సూపర్‌సిక్స్ కోసం ఎదురుచూపులు
- స్మార్ట్‌మీటర్లు, ఆస్తిపన్ను, ఇతర భారాలపై పాత విధానమే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో టిడిపి ఆధ్వర్యంలోని జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 100 రోజులు పూర్తయింది. వైసిపి ప్రభుత్వ విధానాలతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజానీకం టిడిపి కూటమికి భారీ మెజార్టీని కట్టబెట్టిన విషయం తెలిసిందే. అదే సమయంలో ప్రభుత్వ పనితీరుమీద కూడా ప్రజలు పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారు. అయితే, ఈ వందరోజుల పాలనలో టిడిపి కూటమి ప్రభుత్వం ఆ అంచనాలను ఏ మేరకు అందుకున్నదన్నది చర్చనీయాంశమే! ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సామాజిక పెన్షన్లను పెంచుతూ తీసుకున్న నిర్ణయం ప్రజల్లోకి సానుకూల సంకేతాలను పంపింది. అన్న క్యాంటీన్లను విడతల వారీగా ప్రారంభిస్తున్నారు. గురువారం నాడుకూడా వెలగపూడి సచివాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు రెండో విడత క్యాంటీన్ ప్రారంభోత్సవాలు చేశారు. మెగా డిఎస్‌సి ఫైలుపై సంతకం చేసినా, నిరుద్యోగుల కోరికతో పరీక్షల నిర్వహణ కొంతకాలం వాయిదా వేసినట్లు చెబుతున్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో వివాదాస్పదంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయడం, ధాన్యం బకాయిల చెల్లింపు వంటి పనులను ప్రభుత్వం చేసింది. అయితే, సూపర్ సిక్స్ హామీలు ఇంకా అమలకు నోచుకోలేదు. గత ఎన్నికల విజయంలో ఈ హామీలు కూడా కీలకం కావడంతో వాటి అమలుకోసం ప్రజానీకం ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో విభజన హామీల అమలు

ఈ ఏడాది జూన్ 12న ముఖ్యమంత్రిగా పదవీస్వీకార ప్రమాణం చేస్తున్న చంద్రబాబు నాయుడు (ఫైల్ ఫొటో)

విషయంలో అడుగుముందుకు పడలేదు. ప్రత్యేకహోదా గురించి కూటమి నేతలు మాట్లాడే పరిస్థితిలేదు. విశాఖ ఉక్కు పరిశ్రమ రక్షణ కోసం కార్మికులు ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్వాకం కారణంగా ఈ ఆందోళనలను ఉధృతం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గత ప్రభుత్వ హయంలో గందరగోళంగా మారిన రాష్ట్ర రాజధాని విషయంలో ప్రజలకు స్పష్టత వచ్చింది. అమరావతిలోనే రాజధాని కొనసాగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. అమరావతికి కేంద్రం నుండి రూ.3000 కోట్లు వచ్చాయి. మరో 15 వేల కోట్ల రుపాయలను రుణంగా ఇప్పిస్తామని కేంద్రం ప్రకటించింది. ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ఒకటికి, రెండు సార్లు రాష్ట్రానికి వచ్చి చర్చించి వెళ్లారు.

నిపుణుల పరిశీలన అనంతరం 900 కోట్ల రూపాయలతో పోలవరం డయాఫ్రం వాల్‌ను మళ్లీ కట్టాలని నిర్ణయించారు. గోదావరిలో నీటిమట్టం తగ్గిన తరువాత ఈ పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. అయితే, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించే విషయంలో ముందడుగు పడలేదు.

పట్టణ ప్రాంతాల్లో పన్నులు పెంచబోమని ఎన్నికల ముందు చెప్పినా ఆచరణ భిన్నంగా ఉంది. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తానని హామీనిచ్చినా ఆ దిశలో చర్యలు లేవు. స్మార్ట్ మీటర్ల విషయంలోనూ ఇదే స్థితి. ఇటీవల ఆదానీ కంపెనీ నుండి వాటిని పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. మొత్తంమీద కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఉదారవాద ఆర్థిక విధానాల అమలు గత ప్రభుత్వం మాదిరే కొనసాగింది. లాగే పలు సంక్షేమ పథకాలకు పేర్లు మార్చారు. ముఖ్యంగా జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం పేరును, జగనన్న గోరుముద్ద, అమ్మఒడి వంటి పథకాల పేర్లతోపాటు సుమారు 28 సంక్షేమ పథకాల పేర్లలో మార్పులు చేశారు. క్రమంగా మిగిలిన వాటినీ మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఒక్కొక్కటిగా మార్చుకుంటూ వస్తున్నారు.

బుడమేరుపై యాక్షన్ ప్లాన్

- మంత్రి నిమ్మల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడలో బుడమేరు వరదలకు శాశ్వత పరిష్కారం చూపేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. విజయవాడలోని జలవనరులశాఖ కార్యాలయంలో బుడమేరుపై యాక్షన్ ప్లాన్ కోసం జలవనరులశాఖ, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, సర్వే అధికారులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విజయవాడను ముంపు రహిత నగరంగా మార్చేందుకు కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. బుడమేరు వాగు వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుండి పాత ఛానల్, విజయవాడ నగరం, గుడివాడ నుండి, కొల్లేరు దాకా వుందన్నారు. వెలగలేరు, కవులూరు, ఈలప్రోలు, పైడురుపాడు, గొల్లపూడి మీదుగా విద్యాధరపురం, విజయవాడలోని 14, 15, 16 వార్డుల్లో, గుణదల, రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు వరకు మొత్తంగా 13.25 కిమీ మేర బుడమేరు ఆక్రమణలు జరిగాయన్నారు. దీనిపై ముఖ్యమంత్రికి నివేదిస్తామన్నారు. అలాగే చీమలవాగు, కేసరపల్లి, ఎనికేపాడు యుటిల సామర్థ్యం పెంచాల్సిన అవసరం వుందన్నారు. ఎనికేపాడు నుండి కొల్లేరు వరకు వెళ్లే 50.6 కిమీ కాలువ గట్లను మరింత బలోపేతం చేయ డానికి కార్యాచరణ రూపొందించాలని కోరారు. బుడమేరు పాత ఛానల్ అంతా నగరంలోని ఇళ్ల మధ్య నుండి ప్రవహిస్తోందని, దీనికి సమాంతరంగా వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుండి పాముల కాలువ, ముస్తాబాద్ కెనాల్ మీదుగా ఎనికేపాడు వరకు కెనాల్‌ను తవ్వడం ద్వారా బుడమేరుకు వచ్చే వరద నీటిని మళ్లించే అవకాశం వుంటుందని తెలిపారు. ఈ యాక్షన్ ప్లాన్‌ను త్వరలోనే ముఖ్యమంత్రి ముందుంచుతామని తెలిపారు.

'జమిలి'ని తిప్పికొట్టండి

మోడీ ప్రభుత్వ 'ఒక దేశం ఒకే ఎన్నిక' డ్రైవ్‌ను వ్యతిరేకించండి

సిపిఎం పిలుపు

న్యూఢిల్లీ : ఒక దేశం ఒకే ఎన్నిక పేరుతో మోడీ ప్రభుత్వం ముందుకు తెస్తున్న ప్రమాదకరమైన ఎత్తుగడను ప్రజాస్వామ్యం, బహుళత్వం, సమాఖ్యవాదం వంటి వాటికి విలువనిచ్చే పార్టీలన్నీ గట్టిగా వ్యతిరేకించడంతోబాటు, ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఎం పిలుపునిచ్చింది. పార్టీ పొలిట్‌బ్యూరో గురువారం నాడిక్కడ ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కోవింద్ కమిటీ సిఫారసులను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఇదే గనుక అమలు జరిగితే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థ దెబ్బతినిపోతుంది. లోక్‌సభ ఎన్నికతో పాటు నిర్వహించేందుకు వీలుగా కొన్ని శాసన సభల ఆయుష్షును కుదించేలా ఈ ప్రతిపాదనలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఒక వేళ కుప్పకూలితే, అసెంబ్లీని రద్దు చేస్తారు. అప్పుడు ఆ అసెంబ్లీ మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. ఇవన్నీ కూడా రాజ్యాంగంలో నిర్దేశించిన ఐదేళ్ల పదవీ కాలానికి తమ ప్రతినిధులను ఎన్నుకునే ప్రజల హక్కును కాలరాయడమే. అదీకాక, మిగిలిన పదవీకాలానికి సదరు అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలన్న సిఫారసు పలుసార్లు ఎన్నికల నిర్వహణను నివారించడమే ఈ కొత్త పథకం ఉద్దేశమని ఏదైతే ఊదరగొడుతున్నారో అ లక్ష్యాన్నే ఇది దెబ్బతీస్తుంది. మధ్యంతర ఎన్నిక తర్వాత, ఐదేళ్ల పదవీ కాలం ముగింపులో మరోసారి ఎన్నికలు నిర్వహించాల్సి వుంటుందని ఈ కొత్త పథకం చెబుతోంది.

అన్ని పంచాయతీలు, మున్సిపల్ సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదన సమాఖ్యవాదంపై దాడి తప్ప మరొకటి కాదు. ఇది విపరీతమైన కేంద్రీకరణకు దారితీయడమే గాక, వికేంద్రీకరించబడిన స్థానిక సంస్థల నిర్ణయాధికారాన్ని హరిస్తుంది. పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అనేది రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశం. రాష్ట్రాలకు గల ఆ హక్కును ఇది నిరాకరించజూస్తున్నది. భారతదేశానికి గల అపారమైన వైవిధ్యం, వివిధ రాష్ట్రాల్లో వుండే విభిన్నమైన పరిస్థితుల దృష్ట్యా ఇది పూర్తిగా అసంబద్ధమైన ప్రతిపాదన అని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది.

ఒక దేశం, ఒక ఎన్నిక అనే భావన ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి మానస పుత్రిక. ఒకే ఒక్క నాయకుడి ఆధ్వర్యంలో నిరంకుశ యూనిటరీ రాజ్యం ఏర్పడాలన్నదే దీని అసలు ఉద్దేశమని పొలిట్‌బ్యూరో విమర్శించింది.

ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించే ఎలాంటి ప్రయత్నాన్నైనా సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ప్రజాస్వామ్యం, బహుళత్వం, సమాఖ్యవాదం వంటి వాటికి విలువిచ్చే పార్టీలన్నీ ముందుకొచ్చి ఈ ప్రమాదకర ఎత్తుగడను ఐక్యంగా తిప్పికొట్టాలని పొలిట్‌బ్యూరో కోరింది.

రేపటి నుంచి అత్యవసర సేవలందిస్తాం

- బెంగాల్ వైద్యుల ప్రకటన

7

'జమిలి'పై టిడిపి, వైసిపి వైఖరి వెల్లడించాలి

- 100 రోజుల పాలనలో మాటలకూ, ఆచరణకూ పొంతన లేదు
- విశాఖ ఉక్కును సెయిల్‌కు అప్పగించాలి : వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జమిలి ఎన్నికలు దేశానికి, ప్రజలకు నష్టదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఉదయం ఒంగోలు సుందరయ్య భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జమిలి ఎన్నికల విధానాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందని, ఇది దేశంలోని ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక అనే నినాదంతో దీన్ని ముందుకు తెచ్చారని, అది రానురానూ 'ఒకే దేశం.. ఒకే నేత మోడీ' అన్నట్లుగా మార్చుతారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో విభిన్న జాతులు, కులాలు, మతాలున్నందునే ఫెడరల్ వ్యవస్థను తెచ్చారని విమర్శించారు. రాష్ట్రాల్లో ఒకవేళ ప్రభుత్వాలు కూలినా వెంటనే ఎన్నికలు జరిపే పరిస్థితి ఉండబోదన్నారు. పెద్దనోట్ల రద్దుతో నల్లధనం పోతుందని చెప్పారని, ఇప్పుడు ఎన్నికల్లో ఎన్ని రూ.కోట్లు ఖర్చు పెట్టారో తెలియదా? అని ప్రశ్నించారు. కాశ్మీర్‌లో ఆర్టికల్ 360 నిబంధన ఎత్తేస్తే ఉగ్రవాదం పోతుందని చెప్పారని, ఇప్పుడు నిజంగా పోయిందా? అని ప్రశ్నించారు. ఐదేళ్లలో నిరుద్యోగం, ధరలు పెరిగాయని, వాటిని నియంత్రించారా? అని ప్రశ్నించారు. కనీసం పెట్రోలు ధరలు కొంత కాలం పెంచకుండా ఉంటామన్న ప్రకటన కూడా చేయలేని దుస్థితిలో కేంద్రం ఉందని ఎద్దేవా చేశారు. నష్టదాయకమైన జమిలి ఎన్నికలపై టిడిపి, వైసిపి తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయపార్టీల మనుగడకు నష్టం జరుగుతుందని తెలిసినా మోడీ భయంతో ఈ రెండు పార్టీలూ మౌనంగా ఉన్నాయన్నారు. వాస్తవానికి దేశంలో బిజెపి, జెడియు తప్ప ఎవరూ అంగీకరించ లేదన్నారు. 50 శాతానికి పైగా జనాభాకు ప్రాతినిధ్యం వహించే పార్టీలు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాయని గుర్తుచేశారు. దామాషా ఎన్నికల విధానమే ప్రత్యామ్నాయమని చెప్పారు. రాష్ట్రంలో మాటలకు తగ్గట్లుగా పాలన లేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు ఇంతవరకూ అమలులోకి రాలేదని, పింఛన్ల పెంపు తప్ప మిగతావేవీ అమలులో లేవన్నారు. వరదల్లో

మిగతా 5లో

కేంద్ర మంత్రి బిట్టూపై ఎఫ్‌ఐఆర్

బెంగళూరు : కేంద్ర మంత్రి, బిజెపి నేత రవనీత్‌సింగ్ బిట్టూపై బెంగళూరులోని హైగ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదైంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారతీయుడు కాదని, తన జీవితకాలంలో అధిక సమయం విదేశాల్లోనే గడుపుతారని, విదేశీ పర్యటనల్లో భారత్ గురించి తప్పుగా మాట్లాడతారని బిట్టూ ఇటీవల వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా వేర్పాటువాదులు, బాంబులు, తుపాకీలు తయారుచేసేవారు, విమానాలు, రైళ్లు, రహదారులను తగులబెట్టే దేశ శత్రువులే రాహుల్‌ను సమర్థిస్తారని, దేశానికి అతిపెద్ద శత్రువు, నెంబర్ వన్ టెర్రరిస్ట్ ఎవరైనా ఉన్నారంటే అది రాహులేనంటూ ఆయన నోరుపారేసుకున్నారు. దీనిపై కాంగ్రెస్ నేతల ఫిర్యాదు మేరకు బుధవారం నాడిక్కడ కేసు నమోదైంది. ఢిల్లీ హైకోర్టులో కూడా పిల్ దాఖలైంది.. ఢిల్లీలోని బిట్టూ నివాసం, కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఆయన ఇంటి ముట్టడికి ప్రయత్నించిన కార్యకర్తల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బిజెపి నేతలు రాహుల్‌కి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.

ప్రతి ఇంటికీ సురక్షిత నీరు

- మూడేళ్లలో కుళాయిలు ఏర్పాటు
- ముఖ్యమంత్రి చంద్రబాబు

గ్రామీణ నీటి సరఫరా, జల్‌జీవన్ మిషన్ పథకంపై సమీక్షలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ సురక్షిత నీరు కుళాయిల ద్వారా అందించాలని, అందుకనుగుణంగా పనుల్లో పురోగతి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా, జల్‌జీవన్ మిషన్ పథకంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. తొలుత అధికారులు జల్‌జీవన్ మిషన్‌పై ముఖ్యమంత్రికి వివరించారు. 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాల్సి ఉందని తెలిపారు. 2019కు ముందే 31.66 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు వివరించారు. 2019-24 మధ్యకాలంలో వైసిపి ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వలేదని, అందువల్ల ఐదు జిల్లాల్లో మాత్రమే 90 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. అనంతరం సిఎం మాట్లాడుతూ.. నిరంతరం ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ పథకాన్ని వైసిపి నీర్వర్యం చేయడంతోపాటు నిధులు తీసుకురావడంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తెలిపారు. కేంద్రం ఇచ్చిన రూ.27,248 కోట్లలో వైసిపి ప్రభుత్వం రూ.4,235 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, ఇంకా రూ.28 లక్షల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈ పథకాన్ని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళ వంటి రాష్ట్రాలు బాగా వినియోగించుకున్నాయని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అలసత్వం, మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడం వల్ల ముందుకు సాగలేదని పేర్కొన్నారు. సమీపంలోని రిజర్వాయర్ల నుండి గ్రామాలకు పైపులైన్లు ఏర్పాటు చేసి నిరంతరం నీటిని అందించేందుకు అవసరమైన యాక్షన్‌ప్లాను సిద్ధం చేయాలని తెలిపారు. దీనికోసం నీటి సామర్థ్యం, వినియోగంపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగునీరు అందించాలని, మిగతా 28 లక్షల ఇళ్లకు డిపిఆర్ సిద్ధం చేయాలని తెలిపారు. దీనికోసం అత్యున్నతస్థాయి కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సురక్షిత నీటితోపాటు వేగంగా సరఫరా అయ్యేలా లీకేజీలను పర్యవేక్షించడానికి స్కాడా వంటి తాజా సాంకేతికతను ఉపయోగించాలని తెలిపారు. పురోగతిలేని పనుల టెండర్లు రద్దు చేయాలని, వైసిపి ప్రభుత్వం తప్పిదాలే జల్‌జీవన్ మిషన్ ఆలస్యానికి కారణమని సిఎం అన్నారు. తప్పులు సరిదిద్ది కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసి తగు నిధులు తీసుకొస్తామని, 2027 నాటికి ప్రతి ఇంటికీ కుళాయి ఉండేలా టార్గెట్ పెట్టుకోవాలని తెలిపారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్

- గోవాలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ కొరియో గ్రాఫర్ జానీ మాస్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. గోవాలోని ఓ గెస్ట్ హౌస్‌లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. జానీ మాస్టర్ తనపై లైంగికదాడి చేశాడని అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి గాలించారు. ఆంధ్రప్రదేశ్, బెంగళూరుతోపాటు పలు ప్రాంతాల్లో గాలించారు. గోవాలో ఉన్నట్టు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి ఆయనను అరెస్టు చేశారు. అతనికి వైద్య పరీక్షలు నిర్వహించి గోవా కోర్టులో హాజరు పరిచారు. అక్కడి నుంచి నార్సింగి పిఎస్‌కు తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం అత్తాపూర్ కోర్టులో జానీ మాస్టర్‌ను హాజరు పరచనున్నట్టు సమాచారం. తన భర్త అరెస్టు అయ్యారనే విషయం తెలుసుకున్న అతని భార్య నార్సింగి పోలీసుస్టేషన్‌కు వచ్చారు. పోలీసులను కలిసి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

జనసేనలోకి బాలినేని, సామినేని

- పవన్‌తో భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపికి చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరారెడ్డి, మరో ముఖ్యనేత సామినేని ఉదయభాను జనసేనలో చేరనున్నారు. వీరిద్దరు మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో గురువారం పవన్‌కల్యాణ్‌తో భేటీ అయ్యారు. వివిధ రాజకీయ పరిణామాలపైన చర్చించారు. అనంతరం విడివిడిగా మీడియాతో మాట్లాడారు. ఈ నెల 22వ తేది జనసేనలో చేరుతున్నట్లు సామినేని ఉదయభాను ప్రకటించారు. మంచిరోజు చూసుకుని త్వరలోనే చేరతానని బాలినేని చెప్పారు.

గౌరవం కావాలి : బాలినేని

తనకు వై.ఎస్.రాజశేఖరరెడ్డి రాజకీయ అవకాశం కల్పించారని, ఆయన అనంతరం వైసిపిలో కొనసాగానని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. జగన్‌పై నమ్మకంతో మంత్రి పదవికి కూడా రాజీనామా చేశానని, ఆస్తులు పోగొట్టుకున్నానని చెప్పారు. వై.ఎస్.రాజశేఖరరెడ్డి వేరని, జగన్ వేరని అన్నారు. జగన్ వ్యక్తులకు కనీస గౌరవం ఇవ్వరని చెప్పారు. తనకు పదవులు కాదు, గౌరవం కావాలని అన్నారు. పవన్‌కల్యాణ్‌తో తనకు ఇంతకు ముందు వ్యక్తిగత పరిచయం లేదని, అయినా కలిసి వెంటనే ఎంతో ఆప్యాయతతో మాట్లాడారని పేర్కొన్నారు. ఒంగోలు జిల్లాలో తనతోపాటు ఎంతోమంది జనసేనలోకి వస్తారని అన్నారు.

వైసిపి పరిస్థితి దారుణంగా ఉంది : సామినేని

ప్రస్తుతం వైసిపిలో పరిస్థితి దారుణంగా ఉందని సామినేని ఉదయభాను తెలిపారు. పార్టీ పరిస్థితి గురించి ఎంత చెప్పినా జగన్ కనీసం వినడానికి కూడా ఇష్టపడలేదని అన్నారు. ఈ పరిణామాలు చూస్తే వైసిపికి భవిష్యత్ లేదని తేలిపోతోందని అన్నారు. తమ భవిష్యత్ కోసం పార్టీకి రాజీనామా చేశానని చెప్పారు.

సిసిఆర్‌సి కార్డులపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భూ యజమాని సంతకం లేకుండా సిసిఆర్‌సి కార్డులు ఇస్తామని మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం స్వాగతించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు గురువారం ప్రకటన విడుదల చేశారు. పంటసాగు హక్కుపత్రం-2019 చట్టాన్ని సవరించకుండా ప్రకటన చేయడం వల్ల ఉపయోగం లేదని పేర్కొన్నారు. దీని అమలు కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, భూ యజమాని సంతకం తొలగించడంతోపాటు దీనికి సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని, ఇందుకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కౌలు రైతు సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ రంగ నిపుణులతో సమావేశాన్ని నిర్వహించాలని కోరారు.

రాష్ట్రంలోనూ హైడ్రా తరహా చట్టం

- మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వరదల వల్ల ముంపు సమస్యను పరిష్కరించేందుకు కాల్వలు, నదులపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు హైడ్రా తరహా కొత్త చట్టాన్ని త్వరలో తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గుంటూరు జిల్లా పేరేచర్ల హౌసింగ్ కాలనీలో ఉన్న నిర్మాణాలను అధికారులతో కలిసి గురువారం ఆయన సందర్శించారు. అనంతరం ప్రభుత్వ అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు నిబంధనలకు లోబడి హైడ్రా తరహా చట్టాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. కాల్వలు, డ్రెయిన్ల ద్వారా ముందుకు వెళ్లాల్సిన నీటికి ఆటంకంగా ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపునకు త్వరలో నూతన చట్టం తీసుకువచ్చే యోచన ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. జగనన్న కాలనీల్లో జరిగిన గృహ నిర్మాణాల్లో అక్రమాలపై విజిలెన్సు విచారణ వేశామని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పేరేచర్ల కాలనీలో 18 వేల ఇళ్లకు గాను 11 వేల ఇళు నిర్మాణం చేపట్టారని, వీటిల్లో కొన్ని నాణ్యత లేవని లబ్ధిదారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లను 2025 మార్చిలోగా పూర్తి చేయాలని, లేదంటే లబ్ధిదారులకు బ్యాంకు రుణం రాదన్నారు. ప్రభుత్వం తరుపున గుత్తేదార్లకు పూర్తి సహకారం అందిస్తామని, వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ కాలనీల్లో విద్యుత్తు , రహదారులు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. నాణ్యత లేకుండా నిర్మించిన ఇళ్ల స్థానంలో కొత్త ఇళ్లు నిర్మించి ఇస్తామని లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే గళ్ళా మాధవి తదితరులు ఉన్నారు.

నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలిస్తున్న మంత్రి

సంపాదకీయం

వేళల పరిమితి.. డ్రై డే ...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నాడు ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళనకరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో ... నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే - మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ... మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప- ఆరోగ్యకర సమాజానికి బాసటగా నిలవదు.

2019 ఎన్నికల సమయంలో మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ ... రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. 'నాణ్యమైన మద్యం', 'బ్రాండు మద్యం', 'తక్కువ ధరకు మద్యం' అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ విమర్శించారు. వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి, కొత్త పాలసీని తీసుకొస్తామని వెల్లడించారు. అధ్యయనం కోసం నలుగురు మంత్రులతో ఏర్పడిన ఉపసంఘం... ఆరు రాష్ట్రాల్లో పరిశీలనలు జరిపినట్టు పేర్కొంది. అక్టోబరు 1 నుంచి అమల్లోకి రానున్న నూతన మద్య విధానం గురించి చెబుతూ ... గత ప్రభుత్వ తీరును విమర్శించింది. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా ప్రకటించింది. దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న రాష్ట్రాల్లో రెండోస్థానం పొందిన తెలంగాణా మద్యం పాలసీ తమకు ఆదర్శంగా ఉన్నట్టుగా తెలిపింది.

మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది తప్ప, ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించుకోలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయని దక్షిణాదిన కేరళ అనుభవం. బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో మన రాష్ట్రంలోనూ మద్య నిషేధంపై మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి, విజయం సాధించిన అనుభవం ఉంది. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగుతాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయాయుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కేరళ, తమిళనాడు, ఢిల్లీ, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఇలాంటి కృషి వేర్వేరు రూపాల్లో జరుగుతుంది. ఇలాంటి అనుభవాలను మంత్రివర్గ ఉపసంఘం ఏమేరకు అధ్యయనం చేసిందో, ఏయే అంశాలను గ్రహించిందో కూడా వెల్లడించాలి.

మహనీయుల మాట



మనం చదువుతున్న పుస్తకం తలపై
ఓ మొట్టికాయ వేసి మనల్ని మేల్కొలపాలి.
పుస్తకం మనలో గడ్డకట్టిన సముద్రాల్ని
గొడ్డలి లాగా పగలగొట్టాలి.
లేనిపక్షంలో అసలు చదవడం ఎందుకు?
- కాఫ్కా
ప్రముఖ రచయిత.

F Kafka

మెడికో హత్యాచారం - నేర్వాల్సిన పాఠం

విశ్లేషణ

డా॥ దేశం

కోల్‌కతా ఆర్.జి.కర్ మెడికల్ కాలేజ్‌లో జరిగిన జూనియర్ డాక్టర్ హత్యాచారం దేశమంతా ఉలిక్కిపడేలా చేసింది. ప్రతీ ఒక్క డాక్టర్ ఈ ఘటన పట్ల తమ నిరసన తెలిపారు. నిర్భయ (2012) ఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఇంత కలకలం రేగడం మళ్ళీ ఇదే. రోడ్లపైన, బహిరంగ స్థలాల్లో మహిళకి సరైన రక్షణ లేదని అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడు పని చేసే చోటు కూడా మహిళలకి సురక్షితం కాదని తేలిపోయింది. ఒక ప్రొఫెషనల్ సంస్థగా చెప్పుకునే వైద్య కళాశాలకి అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలోనే ఇలాంటి ఘటన జరిగితే, ఇంక మామూలు పని ప్రదేశాల్లో మహిళలకు ఎటువంటి రక్షణ ఉంటుందనేది అందరిలోనూ తలెత్తిన ప్రశ్న.

ఈ లైంగిక దాడి, హత్య ఒక జూనియర్ డాక్టర్ పైన జరిగింది. ఆవిడ ఛాతీ వైద్యానికి సంబంధించిన పీజీ కోర్స్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. హత్య జరిగిన రోజు ఆమె 36 గంటల షిఫ్ట్‌లో ఉన్నారు. అంటే నైట్ డ్యూటీలో ఉన్నారని అర్థం. చాలా మందికి వైద్యులు చేసే డ్యూటీ షిఫ్ట్‌ల గురించి అవగాహన ఉండదు. స్పెషాలిటీ వైద్య విద్యలో విద్యార్థులకు వంతులవారీగా నైట్ డ్యూటీలు వేస్తారు. ఆ డ్యూటీ ఈ రోజు పొద్దున్న ఎనిమిది గంటలకి మొదలైతే, రేపు సాయంత్రం నాలుగు నుండి ఎనిమిది గంటల మధ్యలో ముగుస్తుంది. ఒక్కో ఆసుపత్రిని బట్టి అది నలభై ఎనిమిది గంటల వరకు కూడా సాగుతుంది. ఈ ముప్పై ఆరు గంటల-నలభై ఎనిమిది గంటల షిఫ్టులు ఎప్పటి నుండో ఆనవాయితీగా వస్తున్నాయి. అయితే సీనియర్ డాక్టర్లు ఈ డ్యూటీలు చేయరు. ఇంటర్న్‌షిప్ చేసే వాళ్ళు (హౌస్ సర్జన్లు), పీజీ వైద్య విద్యలో ఉన్నవాళ్ళు (జూనియర్ డాక్టర్లు), అప్పుడే పీజీ అయిపోయి హాస్పిటల్‌లో అసిస్టెంట్ కన్సల్టెంట్‌గా చేరినవాళ్లే ఈ నైట్ డ్యూటీలు చేస్తారు. సీనియర్ డాక్టర్లు, కన్సల్టెంట్లు అత్యవసరంగా పిలిస్తే మాత్రమే వస్తారు. ఏ రోగి పరిస్థితి ఎప్పుడు ఎలా ఉంటుందో తెలీక, నిద్ర లేక, చాలా మానసిక ఒత్తిడితో ఉంటారు.

అయితే మన భారత దేశంలో వైద్య వృత్తిని ఎంచుకునే వారిలో అధిక భాగం మహిళలే ఉంటున్నారు. వైద్య ఆరోగ్య రంగాన్ని మనం సేవా రంగం కింద గుర్తిస్తాము. ఏ సేవా రంగం తీసుకున్నా అధిక భాగం మహిళలే కనబడతారు. అయితే వైద్య రంగంలో ఉండే ఆడవాళ్ళ సంఖ్య చాలా ఎక్కువ. ఆసుపత్రిలో పని చేసే డాక్టర్లు, నర్సులు, ఆయమ్మలు అధిక భాగం ఆడవారే ఉంటారు. ఆరోగ్య రంగంలో ఉండే ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, నర్సులు, ఎ.ఎన్.ఎమ్ లు చాలా వరకు మహిళలే. వీళ్ళందరూ వారి జీవితాల్లో ఎప్పుడో ఒకప్పుడు కచ్చితంగా తమపై అధికారులైన మగవారి నుండి లేదా రోగుల నుండి లైంగిక దాడులు ఎదుర్కొనే ఉంటారు. అయితే ఆసుపత్రుల్లో ఈ నైట్ డ్యూటీలు చేసే సమయాల్లో మహిళా ఉద్యోగులకు, విద్యార్థినులకు విశ్రాంతి తీసుకోవడానికి సరైన స్థలాలు ఉండవు. కోల్‌కతాలో ఈ సంఘటన జరగడానికి ప్రధాన కారణం ఇదేనని చెప్పవచ్చు. నైట్ డ్యూటీ చేస్తున్న సమయంలో హత్యకి గురైన జూనియర్ డాక్టర్ విశ్రాంతి గది లేనందువల్ల, ఆసుపత్రి బిల్డింగ్‌లోనే వేరే అంతస్థులో ఉన్న సెమినార్ గదిలో విశ్రాంతి తీసుకోవడానికి వెళ్ళింది. అక్కడ నేలపైన బెడ్ వేసుకొని నిద్రిస్తున్న సమయంలో ఆగంతకులు వచ్చి తనపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆపైన హత్య కూడా చేశారు. ఈ సంఘటనతో దేశంలో వైద్యులకు సరైన రక్షణ లేదని వైద్యులు ఉవ్వెత్తున లేచారు. వాళ్ళకే కాదు, ఆసుపత్రిలో పని చేసే ఏ మహిళకూ రక్షణ లేదని ఆవేదన పడ్డారు. యాభై సంవత్సరాల క్రితం అరుణా షాన్‌బాగ్ అనే నర్సు డ్యూటీకి వచ్చి యూనిఫామ్ వేసుకోవడానికి సరైన గది లేక, ఆసుపత్రిలోని బేస్‌మెంట్‌లోకి వెళ్లేది. ఆ సమయంలో ఒక రోజు ఓ దుండగుడు తనని బలాత్కారం చేసి భౌతిక దాడి చేయగా, ఆమె కోమాలోకి వెళ్లారు. అలా అదే స్థితిలో నలభై ఒక్క సంవత్సరాలున్నారు. తను చనిపోయి ఇప్పటికి తొమ్మిది సంవత్సరాలు. ఈ యాభై ఏళ్ళల్లో ఆసుపత్రుల్లో వచ్చిన తేడా ఏమీ లేదు! బిల్డింగులు పెరిగినా, మెషిన్లు పెరిగినా అందులో వైద్యులకు, నర్సులకు వసతులు ఏ మాత్రం పెరగకపోగా ఇంకా అధ్వానంగా తయారయ్యాయి. వారికంటూ విశ్రాంతి గది లేకపోవడం, బట్టలు మార్చుకునే గది, టాయిలెట్లు లేకపోవడం, కనీసం చేతులు కడుక్కోవడానికి ఒక వాష్ బేసిన్ లేకపోవడం చాలా విమర్శలకు దారి తీస్తున్నది. ఎంతో ఇష్టంగా వైద్య వృత్తిని ఎంచుకొని, అందులోకి

మనలో వేళ్లూనుకున్న పితృస్వామ్య భావజాలానికి పరాకాష్ట ఆడవాళ్లపైన ఈరోజు జరుగుతున్న లెక్కలేనన్ని లైంగిక దాడులని చెప్పుకోవచ్చు. ఈ భావజాలానికి తగ్గట్టుగానే మనం ఈరోజు చూస్తున్న అశ్లీల వీడియోలు, సీరియళ్లు, సినిమాలు. స్త్రీ పురుష సమానత్వం గురించి మనం రోజువారీ జీవితాల్లో చర్చించడం అటుంచి, అసమానతను బలపరిచే భావజాలాన్ని సినిమా, సీరియళ్ల ద్వారా మెదళ్లలోకి ఎక్కించుకుంటున్నాం. విద్యావ్యవస్థలో ఎక్కడా కూడా సమానత్వానికి సంబంధించిన అంశాలు బోధించకుండా, సమాజం పట్ల వ్యక్తికి ఉండాల్సిన బాధ్యతను చెప్పకుండా, స్త్రీ పురుష సంబంధాలు ఎలా ఉండాలో బోధించకుండా మగవారు ఆడవారి పట్ల గౌరవంగా మాట్లాడాలని, ప్రవర్తించాలని ఆశించడం, మహిళలు పురుషులతో సమానంగా చర్చల్లో పాల్గొనాలని, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ముందడుగు వేయాలని ఆశించడం దుస్సాహసం.

ప్రవేశించడానికి ఎన్నో సంవత్సరాలు కష్టపడి, చివరికి అందులోకి చేరాక, ఏ మాత్రం ప్రశాంతత ఉండటం లేదు. రాత్రుళ్ళు పడుకోవడానికి కనీస సౌకర్యాలు లేకపోవడం, ఎన్ని సంవత్సరాలైనా అయిపోని చదువులు, ఆర్థికంగా తల్లిదండ్రులపైన ఆధారపడాల్సి రావడం, సరైన సమయాల్లో స్టైపెండ్/జీతం రాకపోవడం వాళ్ళని మరింత కుంగదీస్తోంది.

ఒక మనిషిగా కావాల్సిన కనీస సౌకర్యాలు కూడా వారికి అందడం లేదు. వారు పని చేసే ఆసుపత్రుల్లో సరైన తిండి, తాగే నీరు, పడుకోవడానికి కాసింత చోటు కూడా లేకుండా పోతున్నది. ఇవన్నీ తట్టుకొని, ఎలాగో ఒక లాగా డ్యూటీ చేస్తుంటే, అర్థరాత్రుళ్లు ఆసుపత్రుల్లోకి జొరబడి అక్కడ మహిళలపై లైంగిక దాడులు చేసే తాగుబోతులు! అందుకే డాక్టర్లు ఈ విషయంలో చాలా అసహనంగా ఉన్నారు. కనీస రక్షణ లేని చోట మేం వైద్యం చేయలేమని చేతులెత్తేస్తున్నారు. ప్రాణాలను కాపాడే డాక్టర్‌ని అత్యంత కిరాతకంగా చంపిన వాళ్ళకి సరైన శిక్ష వేయాల్సిందే అని రోడ్లెక్కారు. అయితే ఈ ఘటన తర్వాత ఆసుపత్రి యాజమాన్యం, బెంగాల్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి/అలసత్వం డాక్టర్లని మరింత ఆగ్రహానికి గురి చేసింది.

పని చేసే చోట ఏ కార్మికులకైనా సరైన వసతులు కల్పించడం యాజమాన్యం కనీస బాధ్యత. మన సమాజంలో ఎంతో ఉన్నతంగా పిలవబడే వైద్య వృత్తిలోనే వసతులు ఇంత అధ్వానంగా ఉంటే, మిగిలిన వృత్తుల్లోని మహిళా కార్మికుల పరిస్థితి ఎలా వుంటుందో అర్థం చేసుకోవచ్చు. వైద్యులకు విశ్రాంతి తీసుకోవడానికి సరైన వసతి లేకపోవడం, రెండు రోజుల వరకు కూడా సాగే పని దినం ఈ ఘటనకు ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. అందులోనా మహిళల పరిస్థితి ఇంకా దారుణం. కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా వారికి అనువైన చోటు ఉండదు. ఏదైనా ఒక వసతి ఉన్నా, తలుపు సందుల్లో నుండి, కిటికీల్లో నుండి చూసేవారికి కొదువ ఉండదు.

మూల కారణాలు...

మన దేశంలో హత్రాస్, కథువా, ఉన్నావో అత్యాచారాలు, మహిళా రెజ్లర్లపై జరిగిన లైంగిక దాడులు, కోల్‌కతా ఘటన తర్వాత ఉత్తరాఖండ్‌లో నర్సు అత్యాచారం, హత్య, బీహార్ లో పద్నాలుగేళ్ల దళిత బాలికపై అగ్రవర్ణ మగవారు చేసిన సామూహిక అత్యాచారం, హత్య, ముంబైలో నాలుగేళ్ల చిన్నారిపై అఘాయిత్యం, సిద్దిపేటలో మూడేళ్ల బాలికపై లైంగిక దాడి వంటివి మనం ప్రతీ రోజూ చూస్తునే వున్నాం. వయసుతో సంబంధం లేకుండా, పుట్టిన బిడ్డ దగ్గరి నుండి వయసుడిగిన బామ్మ వరకు ఎవరినీ వదలకుండా లైంగిక దాడులు జరిగే సమాజంలో వున్నాం. మనలో వేళ్లూనుకుని ఉన్న పితృస్వామ్య భావజాలం, సాంకేతికత దుర్వినియోగం, జీవితంలో ప్రతి దాన్నీ సరుకుగా మార్చే పెట్టుబడిదారీ వ్యవస్థ...ఈ లైంగిక దాడులకు మూల కారణాలు.

మనలో వేళ్లూనుకున్న పితృస్వామ్య భావజాలానికి పరాకాష్ట ఆడవాళ్లపైన ఈరోజు జరుగుతున్న లెక్కలేనన్ని లైంగిక దాడులని చెప్పుకోవచ్చు. ఈ భావజాలానికి తగ్గట్టుగానే మనం ఈరోజు చూస్తున్న అశ్లీల వీడియోలు, సీరియళ్లు, సినిమాలు. స్త్రీ పురుష సమానత్వం గురించి మనం రోజువారీ జీవితాల్లో చర్చించడం అటుంచి, అసమానతను బలపరిచే భావజాలాన్ని సినిమా, సీరియళ్ల ద్వారా మెదళ్లలోకి ఎక్కించుకుంటున్నాం. విద్యావ్యవస్థలో ఎక్కడా కూడా సమానత్వానికి సంబంధించిన అంశాలు బోధించకుండా, సమాజం పట్ల వ్యక్తికి ఉండాల్సిన బాధ్యతను చెప్పకుండా, స్త్రీ పురుష సంబంధాలు ఎలా ఉండాలో బోధించకుండా ఈనాడు మనం మగవారు ఆడవారి పట్ల గౌరవంగా మాట్లాడాలని, ప్రవర్తించాలని ఆశించడం, మహిళలు పురుషులతో సమానంగా చర్చల్లో పాల్గొనాలని, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ముందడుగు వేయాలని ఆశించడం దుస్సాహసం.

ఈ సమాజంలో స్త్రీ ఏ రకంగా పెళ్లిలో, సినిమాల్లో, సామజిక మాధ్యమాల్లో సరుకుగా మారిందో, అదే రకంగా ఈ రోజు లైంగిక చర్య కూడా ఒక సరుకుగా మారింది. ఆ సరుకుని మనం మన అరచేతుల్లోని ఫోన్లలో ఎప్పుడు కావాలంటే అప్పుడు చూసుకోవచ్చు. దానికి మన శ్రమ అక్కర్లేదు. మానవ సంబంధాలు అక్కర్లేదు. ప్రేమ అక్కర్లేదు. కేవలం ఒక ఆండ్రాయిడ్ ఫోన్, ఇంటర్నెట్ డేటా కొనగలిగే ఆర్థిక స్థోమత ఉంటే చాలు. మనుషుల మధ్యలో దూరాలను పెంచి, వాళ్ళని రోజు రోజుకి ఒంటరి వాళ్ళని చేసి ఒక నిస్సహాయ స్థితిలోకి నెట్టేస్తుంది పెట్టుబడిదారీ సమాజం. ఇది వరకు పని చేసే చోట మాత్రమే వుండే ఒంటరితనం, ఇప్పుడు ఇళ్లల్లోకి కూడా ప్రవేశించింది. ఆ ఒంటరితనాన్ని పోగొట్టుకోవడానికి చేసే రకరకాల ప్రయత్నాలలో కొన్ని-మందు, మాదక ద్రవ్యాల వంటి వ్యసనాలకు అలవాటుపడటం, అశ్లీల చిత్రాలకు బానిస అవడం. మనుషులను ప్రేమతో కూడుకున్న సంబంధాల నుండి దూరం చేసి, ఒంటరి వాళ్ళని చేసి, అశ్లీల నీలి చిత్రాలకు బానిసలయ్యేలా చేసి, లైంగిక చర్యను కూడా చాలా అసహజంగా (భౌతికంగా ఇద్దరు వ్యక్తులు ఒకే చోట ఉండాల్సిన అవసరం లేని ఒక స్థితిని తీసుకువచ్చి) ఒక సరుకుగా మార్చేసింది ఈ సమాజం.

ఏ రోజైతే మన సమాజం ఈరోజు లాగా డబ్బుతో కాకుండా కేవలం ప్రేమతో మాత్రమే సంభోగ సుఖం అనుభవించే దిశగా ఎదుగుతుందో ఆ రోజే మన సమాజంలో లైంగిక దాడులు జరగబోవని ఆశించవచ్చు. అందుకే ఈ రోజు మనం మన విద్యా వ్యవస్థని లైంగిక సమానత్వ దిశగా పునరుద్ధరించుకోవాల్సి ఉంది. విద్య/వైద్యం ప్రజల ప్రాథమిక హక్కుగా పరిగణించి ప్రతీ ఒక్కరికీ నాణ్యత గల విద్యను/వైద్యాన్ని అందించడం, ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి, సాకారం చేసుకునే దిశగా ప్రయత్నించాలి. అంతవరకూ లైంగిక దాడులకు ఎన్ని కఠినమైన శిక్షలు అమలు చేసినా అవి అన్ని చట్టాల లాగే సమాజంలో ఎందుకూ పనికిరాని చట్టాల్లాగే వుండిపోతాయి.

/ వ్యాసకర్త అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సిద్ధిపేట./

జనవాక్యం

బదిలీలతో సరిపెట్టొద్దు

రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అనేక మంది అధికారులు, ఉద్యోగులు విధి నిర్వహణలో చట్ట విరుద్ధంగా వ్యవహరించడం, అక్రమాలకు పాల్పడిన విషయాలు పత్రికల్లో ఆధారాలతో సహా వస్తున్నాయి. మీడియాలో, సోషల్ మీడియాలో వస్తున్న ఒత్తిడితో పాలకులు అటువంటి వారిని బదిలీలతో సరిపెట్టడం చూస్తున్నాం! బదిలీ అయితే సదరు ఉద్యోగికి వచ్చిన నష్టం ఏమీ లేదు. అక్కడ కూడా తన అక్రమాలను అదేవిధంగా కొనసాగిస్తాడు? ఇక బాధితులకు స్వాంతన ఎక్కడ? కావున ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి కఠిన శిక్షలు విధించాలి. అప్పుడే ఇలాంటి తప్పులకు అడ్డుకట్ట పడుతుంది! ఇక్కడ ప్రజా ప్రతినిధులు కూడా ఆ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. కానీ వీళ్ళు కూడా లాలూచీ రాజకీయం చేస్తున్న పోకడలు కనబడు తున్నాయి! ఇలాగైతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుంది. ఇది అరాచకానికి దారితీస్తుంది!

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా.

వ్యాఖ్య

చర్చ లేకుండానే జమిలి ఎన్నికల నిర్ణయం!

ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? ఒక ప్రతిపాదన ఎవరైనా చేస్తే దాని మంచిచెడ్డలను చర్చించి మెజారిటీ అభిప్రాయం ప్రకారం తీసుకొనే నిర్ణయం లేదా చర్య. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన ఏ సంస్థలకైనా ఇదే సూత్రం. కానీ అలాంటి ప్రక్రియ లేకుండానే ముందుగానే ఒక నిర్ణయం తీసుకొని దాన్ని ఎలా అమలు జరపాలో సూచించండి అంటూ ఒక కమిటీని వేసి, దానికి మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు, పార్టీలతో చర్చించి ఒక బిల్లును పెట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అదే జమిలి ఎన్నికల అంశం. ఇదేం ప్రజాస్వామ్యం? ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ 2023 సెప్టెంబరు రెండున తీసుకున్న నిర్ణయం ప్రకారం మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటీని వేశారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకుగాను ఆ సమస్యను పరిశీలించి సిఫార్సులు చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని వేసినట్లు న్యాయశాఖ తీర్మానంలో ఉంది. దాని అర్థం ఏమిటి ముందే తీసుకున్న నిర్ణయాన్ని ఎలా అమలు జరపాలో చెప్పమని కోరటమే కదా? కోవింద్ కమిటీ అదే చేసింది, దానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోద ముద్ర వేసింది. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం లేదా గేలి చేయటం తప్పితే...'ఇంత చేసిన తరువాత బిల్లు పెట్టటానికి పార్టీలను అడిగేదేమిటి? అవి చెప్పేదేమిటి? మీ అభిప్రాయాలను చెప్పండ'ంటూ కోవింద్ కమిటీ పార్టీలకు లేఖ రాసింది. అన్ని పార్టీలు దానికి తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా సమర్పించాయి. వాటిలో వ్యతిరేకతను వ్యక్తం చేసినవి భిన్నాభిప్రాయాలు వెల్లడించినవీ ఉన్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకోకుండానే సిఫార్సులు చేసినట్లు తీరు తెన్నులు వెల్లడిస్తున్నాయి. అందుకే అనేక పార్టీలు తమ వ్యతిరేకతను పునరుద్ఘాటించాయి.

స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాల్లో జమిలి ఎన్నికలు జరిగాయి. రాజ్యాంగంలో ఎక్కడా వాటికి సంబంధించి నిర్దిష్ట ఆదేశమేమీ లేదు. అందుకే రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుందని కోవింద్ కమిటీ కూడా చెప్పింది. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఆర్.ఎస్.ఎస్ పెద్దలు ముందుకు తెచ్చిన



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం లేదా గేలి చేయటం తప్పితే...'ఇంత చేసిన తరువాత బిల్లు పెట్టటానికి పార్టీలను అడిగేదేమిటి? అవి చెప్పేదేమిటి? మీ అభిప్రాయాలను చెప్పండ'ంటూ కోవింద్ కమిటీ పార్టీలకు లేఖ రాసింది. అన్ని పార్టీలు దానికి తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా సమర్పించాయి. వాటిలో వ్యతిరేకతను వ్యక్తం చేసినవి భిన్నాభిప్రాయాలు వెల్లడించినవీ ఉన్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకోకుండానే సిఫార్సులు చేసినట్లు తీరు తెన్నులు వెల్లడిస్తున్నాయి. అందుకే అనేక పార్టీలు తమ వ్యతిరేకతను పునరుద్ఘాటించాయి.

నినాదాన్ని అమలు చేసేందుకు పూనుకున్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందినదిగా మార్చాలనుకుంటున్నామని ఆ దిశగా తీసుకుంటున్న పెద్ద చర్యలలో ఇదొకటని బిజెపి పెద్దలు నమ్మబలుకుతున్నారు. దీన్నే మోకాలికి బోడిగుండుకు ముడి పెట్టటం అంటారు. జమిలి ఎన్నికలు మేలని 1999లోనే లా కమిషన్ అభిప్రాయపడింది. దేశాభివృద్ధికి ఇది సర్వరోగ నివారణి జిందా తిలిస్మాత్ అనుకుంటే నరేంద్రమోడీ అధికారానికి వచ్చిన వెంటనే దీన్ని ఎందుకు ముందుకు తేలేదు? ప్రపంచంలో జమిలి ఎన్నికలు జరుగుతున్నవి మూడే మూడు దేశాలు అవి స్వీడన్, బెల్జియం, దక్షిణాఫ్రికా. ఈ మూడు చోట్లా దామాషా ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయి. మరి ఈ విధానాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు. ఇటీవల ఎన్నికలు జరిగిన దక్షిణాఫ్రికాలో 64 లక్షలు (40 శాతం) ఓట్లు తెచ్చుకున్న పార్టీకి 200కు గాను 73 సీట్లు వస్తే కేవలం 29 వేలు తెచ్చుకున్న పార్టీకి ఒక సీటు వచ్చింది. ఇది కదా ప్రజాస్వామ్యమంటే! కానీ మన దేశంలో జరుగుతున్నదేమిటి? పార్టీలు తెచ్చుకున్న ఓట్లకు సీట్లకు పొంతన ఉంటోందా? 2019లో బిజెపికి వచ్చిన ఓట్లు 37.36 శాతమైతే సీట్లు 55.8 శాతం, అదే 2024లో ఓట్లు 36.56 శాతం కాగా సీట్లు 44 శాతం వచ్చాయి. మైనారిటీ ఓట్లతో అధికారాన్ని పొందింది. డబ్బు ప్రమేయం లేకుండా ఎందుకు చేయరు? ఎన్నికల విధానాన్ని ఎందుకు సంస్కరించరు?

అధికార యంత్రాంగ సమయం, డబ్బు వృధాను అరికట్టటానికి ఒకేసారి ఎన్నికలని మరొక పాట పాడుతున్నారు. కోవింద్ కమిటీ చేసిన సూచనలలో ఏ కారణంతోనైనా ఒక ప్రభుత్వం పడిపోతే జరిగే ఎన్నికలు ఐదేళ్లలో మిగిలిన కాలానికి మాత్రమే అన్నది ఒకటి. సంక్షోభంతో ఐదేళ్లలో ఎన్నిసార్లు పతనమైతే అన్నిసార్లు జరుపుతారా? హాస్యాస్పద ప్రతిపాదన కాకపోతే మరేమిటి? జనాభా లెక్కలతో కలిపి బిసి కులగణన జరపాలని కోరితే దానికి బిజెపి ససేమిరా అంటున్నది. కావాలంటే రాష్ట్రాలు లెక్కించుకోవచ్చు అన్నది. అప్పుడు సిబ్బంది సమయం, డబ్బు దండగ కాదా? జమిలి ఎన్నికల వాదన దీనికి ఎందుకు వర్తించదు? జమిలి ఎన్నికల చర్చ జరుగుతుండగానే దాని స్ఫూర్తిని దెబ్బ తీసేదిగా కేంద్ర ఎన్నికల సంఘం గతంలో ఒకేసారి జరిగిన హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలను ఈసారి విడదీసింది. మరోవైపు జమిలిని వ్యతిరేకించే పార్టీలకు నీతులు చెబుతారా? పదేళ్ల మోడీ విఫల పాలన పైనుంచి జనం దృష్టిని మళ్లించేందుకు తప్ప జమిలి ఎన్నికలు మరొక మేలుకు కాదన్నది స్పష్టం. జనాభిప్రాయాన్ని తుంగలో తొక్కి నిరంకుశంగా ఏదో ఒక సాకుతో జమిలిని రుద్దితే హమ్ భీ దేఖేంగే (మనమూ సంగతి చూద్దాం) అని పాలకులకు పాఠాలు చెప్పేందుకు జనం సిద్ధపడటం తప్ప చేసేదేముంది !

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

అభిప్రాయం

పెరిగిన ధరలతో పేదల కష్టాలు

దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత మూడోసారి అధికార పీఠంపై కొలువుదీరిన ఎన్.డి.ఏ ప్రభుత్వం ఇటీవల కాలంలో తీసుకుంటున్న విధాన నిర్ణయాలు సామాన్య ప్రజల జీవనానికి అవరోధాలుగా నిలుస్తున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం విదేశీ వస్తు దిగుమతులపై దిగుమతి సుంకాన్ని పెంచిన నేపథ్యంలో నిత్యావసర వస్తువులపై పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి. ఈ ప్రభావంతో వంట నూనె ధరలు ఒక్కసారిగా కిలోపై రూ.15 నుంచి రూ.25 వరకు పెరిగాయి. ఎక్కువ మంది ఉపయోగించే పామాయిల్, పొద్దుతిరుగుడు నూనె ధరలు పైపైకి చేరాయి. అంతేకాకుండా దసరా, దీపావళి వంటి పండగలు వస్తున్న నేపథ్యంలో నూనె వాడకం పెరుగుతుంది. ఆమేరకు భారం పడనుంది. ఈ భారాన్ని ప్రజలందరూ భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీటికి తోడుగా ప్రజల నిత్యవసరాలైన పప్పుదినుసులు, ఉల్లిపాయలు, కూరగాయల ధరలు కూడా ఆకాశన్ని అంటుతున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసేంత వరకు నిత్యావసర సరుకుల ధరలు పెరగకుండా ప్రజలలో వ్యతిరేక భావనలు కలగకుండా జాగ్రత్త పడ్డ కేంద్రం అధికారం లోకి రాగానే ఒక్కొక్కటిగా అమలు చేయటానికి సంకల్పిస్తోందనడానికి ఇదో ఉదాహరణగా భావించొచ్చు. ఇదే అదునుగా కొన్ని వర్గాలు నిత్యవసర వస్తువులను అనధికారికంగా నిల్వ చేస్తూ కృత్రిమ కొరత సృష్టించటం ద్వారా అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తూ సామాన్యుల కష్టాలను రెట్టింపు చేస్తున్నాయి. ఎన్నికలకు కొద్ది నెలల ముందు కేంద్ర ప్రభుత్వం చాలా కొద్ది కాలం సామాన్యునికి తక్కువ ధరలలో భారత్ రైస్ పేరుతో బియ్యం, అలాగే గోధుమలు, పప్పు దినుసులు లాంటి నిత్యావసరాలను అందుబాటులోకి తెచ్చింది. ఆ తర్వాత ఈ కార్యక్రమం పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే కార్యక్రమంలో భాగంగా కనీస అవసరాలైన ఆహార దినుసులు సామాన్య ప్రజానీకానికి అందుబాటు ధరలలో ఉండేలా కేంద్ర ప్రభుత్వ పెద్దలు కార్యాచరణ రూపొందించకపోతే దేశంలో ఆహార కొరత ఏర్పడి ఆహార ద్రవ్యోల్బణానికి దారితీసే పరిస్థితులు ఏర్పడతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

- అప్పన్న గొనప

మూడు జిల్లాలకు వైసిపి అధ్యక్షులు నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని మూడు జిల్లాలకు వైసిపి నూతన అధ్యక్షులను నియమించింది. ఈ మేరకు వైసిపి వైసిపి కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. శ్రీకాకుళం జిల్లాకు మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్, విజయనగరం జిల్లాకు జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్వతీపురం మన్యం జిల్లాకు శత్రుచర్ల పరీక్షిత్‌రాజులను నియమించారు. అలాగే శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులుగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను నియమించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

మాజీ మంత్రి అప్పలసూర్యనారాయణకు అస్వస్థత

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. ఈనెల 16న శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలోని తన నివాసంలో ఉండగా వాంతులు కావడంతో ఈనెల 17న అతన్ని విశాఖపట్నంలోని కేర్ ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన మెదడులో రక్తం కొన్నిచోట్ల గడ్డకట్టి ఉందని వైద్యులు నిర్ధారించారు. ఇంజెక్షన్ల ద్వారా వీటిని కరిగించడానికి ప్రయత్నించినా ఫలితం కనిపించకపోవడంతో, బుధవారం శస్త్రచికిత్స చేసి రక్తపుగడ్డలను తొలగించారు. ప్రస్తుతం ఆయన ఐసియులో ఉన్నారని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు.

డెంగీతో చిన్నారి మృతి

ప్రజాశక్తి - శంఖవరం (తూర్పుగోదావరి)

శంఖవరం అంబేద్కర్ నగర్‌కు చెందిన వనజ (3) డెంగీతో గురువారం మృతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు స్థానిక అంబేద్కర్ నగర్‌లోని ఇందిరమ్మ కాలనీలో ఎమ్మిలి తాతాజీ, శిరీష దంపతులు నివశిస్తున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె వనజ గత ఆదివారం జ్వరం రావడంతో రౌతులపూడిలో గల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంటనే వైద్యులు రక్త పరీక్ష చేసి, మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించాలని సూచించారు. కాకినాడ ఆసుపత్రిలో చిన్నారిని పరీక్షించి డెంగీగా నిర్ధారించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందారు.

రూ.6,585 కోట్లతో 384 కి.మీ హైవేలు

- రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్థనరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 384 కిలోమీటర్ల మేర ఏడు జాతీయ రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం 6,585 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు.

భారతమాల కార్యక్రమం కింద మంజూరైన ఏడు ప్రాజెక్టుల పనులు గత ప్రభుత్వ హయంలో నిలిచిపోయాయని, తమ ప్రభుత్వం మళ్లీ వాటిలో కదలికను తీసుకువచ్చిందన్నారు. కొండమూడు నుంచి పేరిచర్ల వరకు 49.9 కిలోమీటర్లు, సంగమేశ్వరం నుంచి నల్లకాలువ, వెలుగోడు, నంద్యాల దాకా 62.5 కిలోమీటర్లు, నంద్యాల నుంచి కడప బోర్డర్ సెక్షన్ దాకా 62 కిలోమీటర్లు, వేంపల్లి నుంచి చాగలమర్రి సెక్షన్ వరకు 78.95 కిలోమీటర్లు, గోరంట్ల నుంచి హిందుపూర్ సెక్షన్ వరకు 33.58 కిలోమీటర్లు, ముద్దనూరు నుంచి బి కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కిలోమీటర్లు, పెందుర్తి నుంచి బవ్వరా సెక్షన్ వరకు 40.55 కిలోమీటర్ల జాతీయ రహదారుల పనులు మొదలు కానున్నాయని తెలిపారు.

అలాగే ప్రతి ఏడాది సిఆర్ఐఎఫ్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చే రూ 350 కోట్లు రూ 500కోట్లకు పెరిగినట్లు చెప్పారు. రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖకు చెందిన 31 రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయమని కోరుతూ చేసిన వినతికి కూడా కేంద్రం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపై గుంతలను పూడ్చేందుకు రూ 290 కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. గుజరాత్, అస్సామ్‌తో పాటు పలు రాష్ట్రాల్లో రహదారుల నిర్వహణకు పిపిపి విధానాన్ని విజయ వంతంగా అమలు చేస్తున్నారని, దానిని అధ్యయ నం చేసేందుకు రాష్ట్రం నుండి అధికారుల బృందం ఈనెల 23,24 తేదీల్లో గుజరాత్‌కు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా పిపిపిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

లా కోర్సుల ప్రవేశాల్లో జాప్యమెందుకు?

- రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) నిబంధనల ప్రకారం లా కోర్సుల ప్రవేశాలు ఎందుకు జాప్యం అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. జాతీయ న్యాయ కాలేజీల్లో జులై కల్లా కౌన్సెలింగ్ పూర్తి చేసి తరగతులు ప్రారంభిస్తుంటే, రాష్ట్రంలో ఎందుకు ఆలస్యం అవుతోందని ప్రశ్నించింది. ఏటా నవంబరు, డిసెంబర్లతో తరగతులు ప్రారంభించడానికి కారణాలు ఏంటో కూడా చెప్పాలంది. ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, లాసెట్ కన్వీనర్ తదితరులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 25కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. లా కోర్సుల ప్రవేశాలను నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయకపోవడాన్ని సవాలు చేస్తూ న్యాయవాది తాండవ యోగేష్ దాఖలు చేసిన వ్యాజ్యంపై విచారణ వాయిదా పడింది.

ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో అడ్మిషన్లపై పిల్

ఎస్సి వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ దానిని పరిగణనలోకి తీసుకోకుండా ఈ ఏడాది ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ ఇవ్వడంతోపాటు కౌన్సెలింగ్ చేపట్టడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మెడికల్ కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో సీట్ల భర్తీ సమయంలో వర్గీకరణ తాలూకు రిజర్వేషన్లు అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ పశ్చిమ గోదావరి జిల్లా, బ్రాహ్మణగూడెంకు చెందిన విద్యార్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ప్రత్యేక పాలసీ : మంత్రి టిజి భరత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ప్రత్యేక పాలసీని తీసుకొస్తామని వాణిజ్య, పరిశ్రమల, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ పేర్కొన్నారు. గురువారం నాడిక్కడ ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో ఏర్పాటుచేసిన వరల్డ్ ఫుడ్ ఇండియా ఎగ్జిబిషన్‌లో మంత్రి టిజి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఫుడ్ ప్రాసెసింగ్ స్టాల్స్‌ను సందర్శించారు. స్టాల్స్ పెట్టేవారిని ఆ ఉత్పత్తులకు సంబంధించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వరల్డ్ ఫుడ్ ఇండియా ఎగ్జిబిషన్‌లో రాష్ట్రం నుంచి పెవిలియన్ ఏర్పాటు చేశామని, అందులో రాష్ట్రానికి చెందిన ఫుడ్ ప్రాసెసింగ్ స్టాళ్లను ఉంచామని తెలిపారు. గత ఐదేళ్లలో ఇలాంటి ప్రయత్నం ఏదీ జరగలేదని, ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ప్రత్యేక పాలసీ తీసుకొస్తామని అన్నారు. ఇప్పటికే ఆ పాలసీ తయారుచేసి ఉండేవాళ్లమని, వరదల కారణంగా ఆలస్యమైందని పేర్కొన్నారు. లేదంటే ఈ కార్యక్రమంలోనే కొత్త ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ గురించి వివరించేవాళ్లమని అన్నారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కాబట్టి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఎక్కువ మొత్తంలో ఏర్పాటుచేసే అవకాశం ఉందని, అరకు కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా సిఎం చంద్రబాబు ప్రచారం కల్పించారని గుర్తు చేశారు.

'జమిలి'పై టిడిపి, వైసిపి వైఖరి వెల్లడించాలి

(మొదటిపేజీ తరువాయి)

సిఎం చంద్రబాబు కష్టపడ్డారని, అయితే సాయం అందించే విషయంలోనూ ఇదే తీరు కనిపించాలన్నారు. మద్యం విషయంలో క్వార్టరు బాటిల్ ధర రూ.99 నిర్ణయించారని, మద్యం ఎక్కువగా తాగించేందుకే తగ్గించారా? అని ప్రశ్నించారు. మహిళలపై గౌరవంతో కనీసం వారానికి ఒక రోజు మద్యం అమ్మకాలపై విరామం ప్రకటించాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ పేరుతో నీరు, భూములను అదానీకి అప్పగించే ప్రక్రియ నడుస్తోందన్నారు. నీటి వనరులు, అడవులు, గిరిజన ప్రాంతాలు అదానీకి అప్పగించే చర్యలు జరుగుతున్నాయన్నారు. దీనిపై సమగ్ర వైఖరి తీసుకోవాలని కోరారు. తిరుమల లడ్డు విషయంలో చంద్రబాబు అలా మాట్లాడటం సరికాదన్నారు. లౌకికవాదిగా ఉన్న చంద్రబాబు మతం రంగు పులిమేలా మాట్లాడటం మంచిది కాదన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంటు విషయంపై మాట్లాడుతూ ప్రయివేటీకరణ చేయబోమని చెబుతున్నారన్నారు. ఏదేమైనా విశాఖ స్టీలు సమర్థవంతంగా నడవాలంటే సెయిల్‌కు అప్పగించాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొన్నారు.

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం:- ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362266
శాఖ చిరునామా:- జి కార్పొరేషన్ టెక్ పార్క్, 8వ అంతస్తు, కసర్ వడవల్లి, గోడ్‌బందర్ రోడ్డు, థానె, ఎమ్‌హెచ్-400601.

డిమాండ్ నోటీసు (సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రూల్ 3(1) కింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, సెక్షన్ 13(2) క్రింద నోటీసు యొక్క ప్రత్యామ్నాయం సర్వీస్ మీరు క్రింద పేర్కొన్న రుణగ్రహీత షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందారు ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్ఎఫ్ఎల్) నుండి వారు పొందిన క్రెడిట్ సదుపాయాన్ని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయినందున దిగువ పేర్కొన్న విధంగా రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది. మరియు వారి ఖాతాలను ఆర్‌బిఐ కంపెనీ పుస్తకాలలో మార్గదర్శకాల ప్రకారం నాన్-పర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. ఆ తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద ఎబిహెచ్ఎఫ్ఎల్ డిమాండ్ నోటీసును జారీ చేసింది. ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చివరిగా తెలిసిన చిరునామాకు తద్వారా పైన పేర్కొన్న మొత్తం మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు, ఛార్జీలు మొదలైన వాటిపై కాంట్రాక్టు రేటుతో మరింత వడ్డీతో పాటు మొత్తం బకాయిని తిరిగి చెల్లించమని వారిని కోరడమైనదని డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, (SARFAESI యాక్ట్) లోని రూల్ 3 ప్రకారం డిమాండ్ నోటీసు ప్రచురణ ద్వారా కూడా అందించబడుతోంది.

క్ర. సం	చిరునామా మరియు రుణగ్రహీత/సహ రుణగ్రహీత మరియు హామీదారులు/ సహ హామీదారుల పేరు మరియు లోను ఖాతా నం.	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం/తేది నాటికి
1	**1. శ్రీ.దుర్గాప్రసాదు తిప్పు,** డో.నం.1-214ఎ, పంచాయితీ వీధి, వెంకమ్మతల్లి గుడి, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108, **2. శ్రీమతి.సాహితి తిప్పు,** డో.నం.1-214ఎ, పంచాయితీ వీధి, వెంకమ్మతల్లి గుడి, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108. **3. శ్రీ.దుర్గాప్రసాదు తిప్పు,** డో.నం.353/బి, డో.నం.132-5-628 వద్ద, చైతన్య స్కూల్ వద్ద, ఇన్నర్ రింగ్ రోడ్డు, రెడ్డిపాలెం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **4. శ్రీమతి. సాహితి తిప్పు,** డో.నం.353/బి, డో.నం.132-5-628, చైతన్య స్కూల్ వద్ద, ఇన్నర్ రింగురోడ్డు, రెడ్డిపాలెం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **5. శ్రీ.దుర్గా ప్రసాదు తిప్పు,** కేరాఫ్. సుషితశ్రీ, మానిఫాక్చుర్, డో.నం.1-214, వాటర్ ట్యాంక్ రోడ్డు వద్ద, పంచాయితీ, చెరువు ప్రక్కన, నమూరు, గుంటూరు (జిల్లా), ఎ.పి.522508. **6. శ్రీ.దుర్గాప్రసాదు తిప్పు,** 1-213, శ్రీ బాబ నిలయం, పంచాయితీ వీధి, రామవరప్పాడు, విజయవాడ (రూరల్), కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108. **లోన్ ఎకౌంట్ నం.: LNVIJHL_-11180045426 & LNVIJHL_-11180046444**	08-09-2024	12.09.2024	**రూ.26,48,226.7/-** (ఇరవై ఆరు లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయల ఏడు పైసలుమాత్రమే) **10.09.2024** వరకు బాకీ ఉన్న ప్రిన్సిపల్, బకాయిలు (పెరిగిన ఛార్జీలతో సహా) మరియు వడ్డీ.

స్థిరాస్తి) తనఖా ఆస్తులు వివరణ : ఆంధ్రప్రదేశ్-522007, గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ రిజిస్ట్రార్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు టౌన్, రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్ రోడ్డు, చైతన్య స్కూల్ వద్ద, డో.నం.132-5-628 లో ఉన్న ఖాళీ రెసిడెన్షియల్ సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ పరిధి 266 చ.గ.లు. లేదా 222.41 చ.మీ.లు. మరియు **హద్దులు : తూర్పు :** లంకిరెడ్డి మంగమ్మ ద్వారా ఇతరులకు అమ్మబడిన ఆస్తి, **పడమర :** లంకిరెడ్డి మంగమ్మ ద్వారా ఇతరులకు అమ్మబడిన ఆస్తి, **ఉత్తరం :** మార్గం సరిహద్దు, **దక్షిణం :** తియ్యగుర వెంకటేశ్వర్‌రెడ్డి స్థలం సరిహద్దు.

వడ్డీ మరియు ఖర్చు, ఛార్జీలు, ఖర్చులతో పాటు సదరు మొత్తాన్ని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో చెల్లించవలసిందిగా ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీతలను మేము ఇందు మూలంగా పిలుస్తున్నాము. విఫలమైనయెడల రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనం చేసుకోవడంతో సహా అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సెక్యూర్డ్ అసెట్స్‌కు వ్యతిరేకంగా ఈ చట్టం యొక్క నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకునే స్వేచ్ఛ మాకు ఉంటుంది.
దయచేసి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, కంపెనీ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌లను అమ్మకం, లీజు చేయకుండా మీరందరూ నిషేధించబడ్డారు. మీ ద్వారా ఏదైనా ఉల్లంఘన జరిగితే SARFAESI చట్టంలోని పేర్కొన్న సెక్షన్ యొక్క సెక్షన్ 29 మరియు/లేదా దీనికి సంబంధించి ఏదైనా ఇతర చట్టపరమైన నిబంధనల కింద నిర్దేశించిన శిక్షా నిబంధనలను అమలు చేయాల్సి వస్తుంది.
దయచేసి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) ప్రకారం, ఎబిహెచ్ఎఫ్ఎల్ యొక్క బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఎబిహెచ్ఎఫ్ఎల్ ద్వారా అమ్మకానికి లేదా బదిలీకి నిర్ణయించిన తేదికి ముందు ఎప్పుడైనా ఎబిహెచ్ఎఫ్ఎల్ కి టెండర్ చేయబడితే, సెక్యూర్డ్ అసెట్ ఎబిహెచ్ఎఫ్ఎల్ ద్వారా విక్రయించబడదు మరియు ఎబిహెచ్ఎఫ్ఎల్ ద్వారా సెక్యూర్డ్ అసెట్‌ని బదిలీ చేయడం లేదా విక్రయించడం వంటి తదుపరి చర్యలు తీసుకోబడదు.

తేది: 20.09.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — (ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS — Translating Dreams into Reality

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచి ఆఫీస్ : # 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్డు, హరిహర్ మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064. మొబైల్ : 76250 79146
ఇ-మెయిల్ : guntur@canfinhomes.com
CIN No.L85110KA1987PLC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[proviso to rule 8 (6)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 8 (6) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గుంటూరు** బ్రాంచ్ వారిచే **భౌతికంగా స్వాధీనత** చేసుకోబడి **తేది.25.10.2024** న **"ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **శ్రీ చెరుకూరి విజయ కుమార్ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి చెరుకూరి జ్యోత్స్న (సహా-ఋణగ్రహీత)** వార్లను **తేది.19.09.2024** నాటికి **రూ.32,16,842/- (అక్షరాల ముప్పై రెండు లక్షల పదహారు వేల ఎనిమిది వందల నలభై రెండు రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ.30,50,000/- (అక్షరాల ముప్పై లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) మరియు ధరావత్తు రూ.3,05,000/- (అక్షరాల మూడు లక్షల ఐదు వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

గుంటూరు రిజిస్ట్రేషన్, గుంటూరు సబ్-జిల్లా మరియు రిజిస్ట్రేషన్, గుంటూరు గ్రామం, ప్లాట్ నెం.7 గా గల మున్సిపల్ డోర్ నెం.136-3-66, గుంటూరు సిటీ అసెస్‌మెంట్ నెం. 1021052464, రెడ్డిపాలెం రోడ్డు, ఆదిత్య నగర్, 1వ లేన్, గుంటూరు గ్రామ డి.నెం. 357/ఎ లో ఉన్న ఎ.2.72 సెంట్లు మరియు డి.నెం.358/బి లో ఎ.1-93 సెంట్లలో 168.1/2 చ॥గ॥లు లేదా 140.88 చ॥మీ॥ల స్థలమునకు **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.8, **దక్షిణం :** 21 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** పప్పల సుబ్బారెడ్డి గారికి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం :** ప్లాట్ నెం.6.

పై హద్దుల మధ్య విస్తీర్ణం 168.1/2 చ॥గ॥లు లేదా 140.88 చ॥మీ॥ల స్థలం ఆర్‌సిసి బిల్డింగ్‌తో డోర్, డోర్ వేస్, విండోస్ ట్రాన్స్‌ఫర్‌లతో సహా.

ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధికారిక వెబ్‌సైట్ : **(https://www.canfinhomes.com/SearchAuction.aspx)** నందు ఇవ్వబడినవి.

ఇ-వేలంలో పాల్గొనడానికి **https://sarfaesi.auctontiger.net** లింకను చూడగలరు.

తేది : 19.09.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया — भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : మెస్సర్స్ సత్య ఎంటర్‌ప్రైజెస్, ప్రొ॥ అడవి శ్రీనివాసరావు, తండ్రి : నారాయణమూర్తి, డి.నెం. 27-12-38, అలీబాగ్ వీధి, గోల్డెన్ పెవిలియన్ హోటల్ ప్రక్కన, గవర్నర్‌పేట, విజయవాడ – 520002. **అడవి శ్రీనివాసరావు,** తండ్రి : నారాయణమూర్తి, డి.నెం. 1240/102, అనూటెక్స్ దగ్గర, భవానీ నగర్, మల్కాజ్‌గిరి రంగారెడ్డి జిల్లా – 500047. **అడవి శ్రీనివాసరావు,** డి.నెం. 20-3/1-93, జి.ఎఫ్-3, శివసదనం, అయోధ్యానగర్, విజయవాడ – 520003. **శ్రీమతి నంబూరి వెంకట పద్మజ,** భర్త : నంబూరి రమేష్‌బాబు, డి.నెం. 16-11-14, పాపరాజుతోట, రామస్థూపం దగ్గర, చీరాల టౌన్, ప్రకాశం జిల్లా. **శ్రీమతి నంబూరి వెంకట పద్మజ,** భర్త : నంబూరి రమేష్‌బాబు, డి.నెం. 16-11-14, తిమ్మసముద్రం పోస్టు, నగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి నంబూరి వెంకట పద్మజ గారికి కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 09-05-2017** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 29-08-2017** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 09-05-2017** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్ -ఎ : గుంటూరు జిల్లా, పెదకాకాని గ్రామ పంచాయితీ, డి.ఆర్.నెం. 10ఎ, ప్లాట్ నెం. 146 కి చెందిన 200 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 145, **పడమర :** ప్లాట్ నెం. 167, **ఉత్తరం :** ప్లాట్ నెం. 147

తేది : 09-09-2024 — అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విరాళాల వెల్లువ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద బాధితుల కోసం పలువురు దాతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సచివాలయంలో గురువారం చెక్కులను అందించారు. అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ రూ.25కోట్లు, ఎపి మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ.5కోట్లు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆ నియోజకవర్గ ప్రజలు రూ.2,22,70,749లు అందించారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ సెంటర్ రూ.1,00,10,116లు, పశ్చిమ గోదావరి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రూ.1కోటి, ఎపి గ్రామీణ వికాస బ్యాంక్ నుంచి కె ప్రతాప్ రెడ్డి రూ.60లక్షలు, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి రూ.30లక్షలు, తాడేపల్లిగూడెం నియోజకవర టిడిపి ఇన్‌చార్జ్ వలవల బాబ్జి రూ.30లక్షలు, ఎస్‌బిఐ పెన్షనర్స్ అసోసియేషన్ అమరావతి సర్కిల్ రూ.20లక్షలు, అచ్యుతాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ నుంచి పి నారాయణరాజు రూ.10, 78000లు, ఎస్‌సి కిరణ్‌కుమార్, వై భవన చంద్ చెరొక రూ.10లక్షలు అందించారు. మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి రూ.7లక్షలు, నెల్లూరు జిల్లా కమ్మజన సంక్షేమ సమితి, నెల్లూరి రమేష్, దుర్గా సారథి, దొడ్డా చిన్నబాలాజీ, నవత రోడ్‌ట్రాన్స్‌పోర్ట్స్ రూ.5లక్షలు చొప్పున అందించారు. తెనాలి ఏవిఆర్ గోడౌన్స్, కామినేని రామకృష్ణ, పి సుజాత, ఎస్ తేజ్ భవానీ, డిపి లక్ష్మీకనక, డి బాలయ్య, డి ఝాన్సీలక్ష్మీ, కామినేని దుర్గారాణి రూ.3లక్షలు చొప్పున ఇచ్చారు. ఎంటి చినవెంకట నాయుడు రూ.2.52లక్షలు, ఆర్ఆర్ గోడౌన్స్ రూ.2.50లక్షలు, కెవి రత్నాకర్‌రావు రూ.2.25లక్షలు అందించారు. నూనె వీరాంజనేయులు, తోట లక్ష్మీ కోటేశ్వరరావు, శ్రీబాలాజి రెసిడెన్సీ, త్రిపురనేని నాగమణి బ్రదర్స్ రూ.2లక్షలు చొప్పున అందించారు. వీరితో పాటు పలువురు కలిసి చంద్రబాబుకు నగదు అందించారు.

ఎంఎస్ఎంఇలకు ఆర్థిక బాసట

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన చిన్న మధ్య తరహా పరిశ్రమలను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమౌతోంది.

తమను ఆదుకోవాలంటూ ఇటీవల వారు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. దీనిలో వారు పలు అంశాలను ప్రస్తావించారు. వారి వినతుల పట్ల సానుకూలంగా స్పందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.

రుణాల చెల్లింపులను మూడేళ్ల పాటు వాయిదా, యంత్ర పరికరాలను మార్చుకునేందుకు 30 శాతం అదనపు రుణ సౌకర్యం, రుణాలపై వడ్డీ రేట్లను కూడా సరళీకృతం చేయడం తదితర అంశాలు వీటిలో ఉన్నాయి. అదే విధంగా ఆస్తి పన్ను, వృత్తి పన్ను, లైసెన్సు పునరుద్ధరణ ఫీజు, వంటివి ఏడాది పాటు రద్దు చేయాలని, ఆదాయపు పన్నును ఎటువంటి అపరాధ రుసుము లేకుండా డిసెంబర్ వరకు చెల్లించేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.

ఉద్యోగుల కోసం

వరదల సమయంలో విధులకు వెళ్లలేని ఉద్యోగులకు ఇఎస్ఐ, ప్రావిడెండ్ ఫండ్‌ల నుంచి ఆగస్టు నెల వేతనాన్ని చెల్లించేందుకు, సొంతంగా వృత్తి పనులు చేసుకుంటున్న వారికి 15 వేల రూపాయల విలువ చేసే పనిముట్ల కిట్లను అందించాలని కూడా ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

సుప్రీంలో టెల్కోలకు ఎదురుదెబ్బ

- ఎజిఆర్ బకాయిలు చెల్లించాల్సిందే

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని టెల్కోలకు సుప్రీంకోర్టులో తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. సర్దుబాటు చేసిన స్థూల రెవెన్యూ (ఎజిఆర్) బకాయిల గణనలో తప్పులను సరిదిద్దాలంటూ వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ సహా పలు కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్‌లను న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. 2019లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై టెల్కోలు గతేడాది క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై ఓపెన్ కోర్టులో నిర్ణయం ప్రకటించాలని కోరాయి. క్యూరేటివ్ పిటిషన్ అనేది సుప్రీంకోర్టులో చివరి ప్రయత్నం.. ఆ తర్వాత కోర్టును ఆశ్రయించడానికి చట్టపరమైన మార్గం ఉండదు. సాధారణంగా ఇలాంటి పిటిషన్లను న్యాయమూర్తులు ఛాంబర్‌లో పరిశీలించి.. విచారణకు అర్హత ఉందో.. లేదో నిర్ణయిస్తారు. ఈ కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. క్యూరేటివ్ పిటిషన్‌లను ఓపెన్ కోర్టులో లిస్ట్ చేయాలన్న పిటిషన్లను ధర్మాసనం తాజాగా కొట్టివేసింది. ఎజిఆర్ బకాయిలను నిర్ణయించడంలో అనేక లోపాలున్నాయని.. మొత్తం రూ.లక్ష కోట్లకుపైగా ఉన్నాయంటూ టెలికాం కంపెనీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను ఇంతకు ముందు జులై 2021లో కోర్టు తిరస్కరించింది. తాజా తిరస్కరణతో వొడాఫోన్ ఐడియా షేర్లు 10శాతం పతనమయ్యాయి.

రాష్ట్రంలో యాక్సిస్ బ్యాంక్ ఆరు కొత్త శాఖలు

ప్రజాశక్తి - గుంటూరు

ప్రయివేటు రంగంలోని యాక్సిస్ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఆరు శాఖలను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. గుంటూరులోని అమరావతి రోడ్డులో తమ 194 శాఖను ఆ బ్యాంక్ బ్రాంచ్ ఆపరేషనల్ హెడ్ షేక్ రసూల్ సమక్షంలో చలపతి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఛైర్మన్ వీరాంజనేయులు ప్రారంభించారు. దీంతో రాష్ట్రంలో 194 శాఖలకు విస్తరించినట్లు తెలిపింది. ఈ వ్యూహాత్మక విస్తరణ ద్వారా వినియోగదారులకు విస్తృత శ్రేణీ బ్యాంకింగ్ సేవలను అందించనున్నట్లు పేర్కొంది. మిగితా శాఖలను రావులపాలెంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, తిరుపతి జిల్లా వెంకటగిరి, వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, అనంతపురం జిల్లా రాంనగర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.

తిరుమల ప్రసాదంపై సిఎం వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

- న్యాయ పోరాటం చేస్తాం
- టిటిడి మాజీ ఛైర్మన్, ఎంపి వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో కోట్లాది మంది ప్రజల విశ్వాసాలు దెబ్బతినేలా సిఎం చంద్రబాబు తిరుమల ప్రసాదాలపై బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యలు చేశారని టిటిడి మాజీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. తిరుమల ప్రసాదం విషయంలో భక్తుల విశ్వాసాన్ని బలపరిచేందుకు తాను, తన కుటుంబం సభ్యులు ప్రమాణానికి సిద్ధమని, చంద్రబాబు తన కుటుంబంతో ప్రమాణానికి సిద్ధమా? అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. ప్రసాదం, నైవేద్యం తయారీలో మొత్తం ఆర్గానిక్ సామగ్రినే వాడామని తెలిపారు. స్వచ్ఛమైన నెయ్యినే వాడామన్నారు. కేవలం బహిరంగ మార్కెట్‌లో కొనే వస్తువుల్లో రసాయనిక పదార్థాలు ఉంటాయని, రాజస్థాన్‌లోని ఒక ఫార్మ్ నుండి నెయ్యిని తెప్పించామని తెలిపారు. టిటిడిలో నెయ్యి నాణ్యతను పరిశీలించటానికి ల్యాబ్ వుందని, ఆ ల్యాబ్‌లో పరిశీలన అయ్యాకే దిగుమతి చేసుకుంటామని అన్నారు. చంద్రబాబు చెప్పిన ఆరోపణలకు ఆధారాలు చూపకపోతే సుప్రీంకోర్టు వరకు వెళ్లి పరువునష్టం దావా వేస్తామన్నారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదు కార్యాలయం చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400 013
శాఖ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం : 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520 008

స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం **07-10-2024న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా.** రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. **ఇ -వేలం 07-10-2024న మ. 2 గం.లకు.** ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్టును కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు : **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్,** డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లేరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008 వద్ద **05-10-2024, సా.5 గం.ల లోపు సమర్పించాలి.**
క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి / స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర సం.	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు / చట్టపరమైన ప్రతినిధి / హామీదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	బయానా మొత్తం	స్వాధీనతా విధానం
2.	10333437 & 10292671	శ్రీ ఎస్. శ్రీనివాస్ నోరి, శ్రీమతి రాంబిల్లి నాగపల్లవి	లోన్ అకౌంట్ నం.10333437 క్రింద మీ ద్వారా చెల్లింపు మరియు బకాయి రూ. 2045825/- మరియు లోన్ అకౌంట్ నం. 10292671 క్రింద మీ ద్వారా చెల్లింపు మరియు బకాయి రూ. 2220843/- మరియు మొత్తం రూ. 4266668/- మరియు 03-06-2023	రూ. 40,00,000/- (నలభై లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-520010, కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, పటమట (అశోక్ నగర్, మేరీ స్టెల్లా కాలేజి ఎదురు) వద్ద ఉన్న ఫ్లాట్ మూల్యాంకనం నం.605734, బేరింగ్ డో.నం.603019, పాత మూల్యాంకనం నం.34644, కొత్త మూల్యాంకనం నం.263666, ఆర్.ఎస్.నం.8లో శ్రీ.నోరి సత్యశ్రీనివాస్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.3172/2014 "యజ్ఞవల్క్య నివాస్ మరియు మాధవ్ ఎన్‌క్లేవ్" లోని మూడవ అంతస్తు, ఫ్లాట్ నం.టిఎస్-1 మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ తో ప్లింత్ ఏరియా 721 చ.అ.లు., కామన్ ఏరియా 100 చ.అ.లు., మరియు 125 చ.అ.లు. కార్ పార్కింగ్ తో కలిపి ఉమ్మడి విస్తీర్ణం 46.58 చ.గ.లు. బయట మొత్తం విస్తీర్ణం 400.7 చ.గ.లు. మరియు **సరిహద్దులు : తూర్పు :** సుజనమ్మ ఆస్తి 114.0 లిం.లు., **దక్షిణం :** ఇతరుల ఆస్తి 73.0 లిం.లు., **పడమర :** గోగినేని ఉమా మహేశ్వరరావు ఆస్తి 113.0 లిం.లు., **ఉత్తరం :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 73.0 లిం.లు. ఫ్లాట్ **సరిహద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** కామన్ కారిడార్, కామన్ మెట్లకేస్, కామన్ లిఫ్ట్, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

గమనిక : డిఆర్‌టి విశాఖపట్నం ముందు టిసిహెచ్ఎఫ్ఎల్ (ఎస్ఎ/252/2024) కి వ్యతిరేకంగా రుణగ్రహీత దాఖలు చేసిన ఎస్ఎ అప్లికేషన్ పెండింగ్‌లో ఉంది, పేర్కొన్న సందర్భంలో టిసిహెచ్ఎఫ్ఎల్ కి వ్యతిరేకంగా ఎటువంటి స్టే ఆర్డర్ పాస్ చేయబడదు. వేలం దావా ఫలితానికి లోబడి ఉంటుంది.

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు ఆహ్వానించడమైనది. రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'ఆధీకృత అధికారికి టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.

ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను :

గమనిక : ఇ-వేలం 07.10.2024న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 5 నిమిషాల పొడగింపుతో పోర్టల్ http://bankauctions.in/ ద్వారా జరుగుతుంది.

నియమాలు మరియు నిబంధనలు :

[illegible]

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి
తేది : 20-09-2024 — టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

2,123 కేజీల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-అమలాపురం(డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాడులో విజిలెన్స్ అధికారులు దాడులు చేసి 2,123 కేజీల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రీజనల్ విజిలెన్స్ ఎస్‌పి కెఎస్-ఎన్‌వి.సుబ్బారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. రావులపాడులో పిడిఎస్ బియ్యం నిల్వ ఉందనే సమాచారం మేరకు గ్రామంలోని వెంకట దుర్గారెడ్డికి చెందిన ఖాళీ స్థలంలో 36 బ్యాగుల్లో నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. మూడు మోటారు సైకిళ్లు, ఒక వ్యాన్‌ను సీజ్ చేశారు. ఈడిమూడికి చెందిన నాగవరపు సత్యనారాయణ వీర్వేశ్వరరావు, ఖండ్రిగకు చెందిన కనూరి వీరవెంకన్న, గోపాలపురానికి చెందిన మేడపాటి శ్రీనివాస రెడ్డి తమ మోటారు సైకిళ్లపై ఆయా గ్రామాల్లో కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలు చేసి రావులపాడులోని కర్రి రామిరెడ్డికి విక్రయిస్తున్నట్టు గుర్తించామని సుబ్బారెడ్డి తెలిపారు. వీటి విలువ రూ.9,79,658 ఉంటుందన్నారు. ఈ మేరకు కేసులు నమోదు చేశామని తెలిపారు.

2.4 ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యం

నవంబరు 1న స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిక

- 21 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ
- సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడంతోపాటు 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దే ధ్యేయంగా విజన్-2047 రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ తెలిపారు. విజన్ డాక్యుమెంటు రూపకల్పనలపై తీసుకోవాల్సిన చర్యలపై గురువారం అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్‌లో లక్ష్యంగా విజన్ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ రూపొందించిన నవంబరు ఒకటో తేదీన దీన్ని విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏడాదికి 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పేర్కొన్నారు. రాష్ట్రం 974 కిలోమీటర్ల పొడవు సముద్రతీర ప్రాంతాన్ని కలిగి ఉందని, ప్రస్తుతం ఉన్న పోర్టులతోపాటు మూలపేట, గంగవరం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులు అందుబాటులోకి రానున్నాయని సిఎస్ తెలిపారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు కూడా తీర ప్రాంతాల్లో ఏర్పాటవుతున్నాయని, ఎగుమతి, దిగుమతులకు పెద్దయెత్తున అవకాశాలను కలిగివున్నాయన్నారు. వ్యవసాయంతోపాటు ఆక్వా రంగం కూడా పెద్దయెత్తున అభివృద్ధి చెందుతోందని తెలిపారు. బ్లూ ఓషన్ ఎకానమీని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ ప్రాధాన్యతలైన జీరో పేదరికం, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమోగ్రాఫిక్ మేనేజ్‌మెంట్, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి గ్రోత్ ఇంజిన్ల దృష్టిలో ఉంచుకుని జిల్లా ప్రణాళిక రూపొందించాలన్నారు. దీంతోపాటు మండల స్థాయిలోనూ జిల్లా విజన్ రూపొందించాలని పేర్కొన్నారు. గ్లోబల్ హైవ్యాల్యూ అగ్రి అండ్ ప్రాసెసింగ్ పవర్ హౌస్, పరిశ్రమ ఆధారిత నైపుణ్య పెంపుదల విద్య, తూర్పు తీరంలో లాజిస్టిక్ ఎదగడం, పారిశ్రామిక పునరుత్పాదకాలకు కేంద్రంగా ఎపిని తీర్చిదిద్దడం వంటి అంశాల ప్రాధాన్యతతో విజన్ ఉంటుందని వివరించారు.

దీనిపై వివిధ సంస్థలు వ్యక్తుల నుండి సలహాలు స్వీకరించేందుకు ముసాయిదా డాక్యుమెంటును ఈ నెల 21 నుండి అక్టోబరు 5 వరకు ఐటి విభాగం ద్వారా ప్రభుత్వ వెబ్‌సైట్లో ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. 5వ తేదీలోపు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు, ఇండస్ట్రియల్ ఛాంబర్ అసోసియేషన్లు, రైతులు, సంఘాలు, ఆక్వా సంఘాలు తదితరుల నుండి సలహాలు తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 21 నుండి అన్ని స్థాయిల్లోనూ అవగాహన సదస్సులు పెడతామన్నారు.

ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని సిఎస్ పేర్కొన్నారు. ఈ నెల 30 నాటికి మండల ప్రణాళిక సిద్ధం చేయాలని, అక్టోబరు 15 నాటికి జిల్లా విజన్, అక్టోబరు 16-20 మధ్య ముసాయిదా ప్రణాళిక ఖరారు చేశాక అక్టోబరు చివరి వారంలో స్వర్ణాంధ్ర ముసాయిదాను మంత్రులకు ప్రెజెంటేషన్ చేస్తామని తెలిపారు. నవంబరు ఒకటో తేదీన లాంఛనంగా ప్రారంభిస్తామని వివరించారు. దీనిపై అన్ని స్థాయిల్లో అధికారులు, ఉద్యోగులకు అన్ని రూపాల్లోనూ సందేశాలు పంపించాలని ఆదేశించారు. అంతకుముందు ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్‌కుమార్ స్వర్ణాంధ్ర ప్రణాళిక ఉద్దేశాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐటిశాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ ఆయా శాఖల పరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులు అనిల్‌కుమార్ సింఘాల్, హరినారాయణ, కృష్ణతేజ, సూర్యకుమారి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మకాలను పెంచడమే లక్ష్యంగా నూతన ఎక్సైజ్ పాలసీ

- మహిళా సంఘాల ఐక్యవేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మద్యాన్ని నియంత్రించేందుకు కాకుండా, అమ్మకాలను పెంచడమే లక్ష్యంగా నూతన ఎక్సైజ్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని మహిళా సంఘాల ఐక్యవేదిక పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీపై ఏర్పాటుచేసిన మంత్రుల సబ్ కమిటీ నివేదిక మేరకు రాష్ట్ర కేబినెట్ తీర్మానాన్ని మహిళా సంఘాల ఐక్యవేదిక తప్పు పట్టింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కమిషనర్‌కు ఐక్యవేదిక నాయకులు డి రమాదేవి, పి దుర్గాభవాని, సుంకర పద్మశ్రీ, పి పద్మ, ఎస్ విష్ణు లేఖ రాశారు. గతంలో 2,934 మద్యం షాపులుంటే ఇప్పుడు నాలుగు వేలకు పైగా షాపులను తెరుస్తామనడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వం షాపులను తగ్గించినట్టే తగ్గించి వాక్ ఇన్ స్టోర్లను అనుమతించిందన్నారు. ఈ ప్రభుత్వం కూడా పెద్దయెత్తున మద్యం అమ్మకాలు జరిగేలా విధానాన్ని రూపొందించడం తగదన్నారు. గత ప్రభుత్వ హయాంలో 30 వేల మంది మద్యపానంతో అనారోగ్యానికి గురై మృతి చెందారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేటా మద్యం అమ్మకాలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారానికి ఒక రోజును డ్రైడేగా పాటించి మద్యం షాపులను మూసివేయాలన్నారు. అలాగే షాపుల్లో, బయట అక్రమ అమ్మకాల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. మద్యం షాపులను ప్రైవేటుకు కాకుండా ప్రభుత్వమే నడపాలన్నారు. ప్రతి పిహెచ్‌సి కేంద్రంలో డి ఆడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119

Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987PLC008699

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (నెం. 54 యొక్క 2002) లోని సెక్షన్ 13 (2) క్రింద

డిమాండ్ నోటీసు

వీరికి, **1) శ్రీ బాడిత సాయి కుమార్, తండ్రి : లేటు సత్యనారాయణ బాడిత** (కో-అప్లికెంట్), (లేటు సత్యనారాయణ బాడిత ప్రాతినిధ్యం వహించారు) డి.నెం. 3-55, పంచాయితీ దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108. **2) శ్రీమతి బాడిత కనకదుర్గ** (హామీదారు), డి.నెం. 3-55, పంచాయితీ దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108. మరియు ఇతర చట్టపరమైన వారసులు.

మీరు లేటు సత్యనారాయణ బాడిత గారితో కలిసి మా శాఖనుండి హౌసింగ్ రుణాలను దిగువ ఆస్తులు తనఖా ఉంచి పొందియున్నారు. **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి లేటు సత్యనారాయణ బాడిత గారు **రూ. 5,17,973/-** (అక్షరాలా ఐదు లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల డెబ్భై మూడు రూపాయలు మాత్రమే) బకాయి అయినవారు ది. 17/09/2024 నుండి తదుపరి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించ వలసియున్నది.

తనఖా ఆస్తి యొక్క వివరములు:

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ, ప్రసాదంపాడు, ఆర్.ఎస్.నెం. 74/5ఎ4, డి.నెం. 210 వద్ద మొత్తం 169 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తినందు అవిభక్త వాటా 22.42 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తితో పాటు అందలి నిర్మించిన 'సాయి బాలాజీ నిలయం' నందు ప్లింత్ ఏరియా మరియు కామన్‌ఏరియాలు కలిపి 700 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥లతో రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-1కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** మెట్లు మరియు లిఫ్ట్,. **స్థలమునకు హద్దులు : తూర్పు :** పంచాయితీ రోడ్డు, **పడమర :** భాస్కరరావు గారి ఆస్తి, **దక్షిణం :** సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 7 ఆస్తి.

పైన తెలిపిన సదరు యాక్టు ప్రకారం, ఋణగ్రహీత ఆఖరిసారి తెలిపిన చిరునామా వద్ద దిగువ సంతకందారు ఈ నోటీసులు అతికింపచేసినారు. మీకు SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2) క్రింద రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ రెండు నోటీసులు మీకు బట్వాడా కాకుండానే తిరిగి (మరణించి నందున) వచ్చినవి. కావున ఈ ప్రకటన ప్రచురించడమైనది. అయినప్పటికీ సదరు ఆమోదించబడిన నిబంధనలను ఉల్లంఘించినందున మీ ఖాతాను ఎన్‌హెచ్‌బి సూచనలను అనుసరించి **తేది : 29-08-2024 న నిరర్థక ఆస్తులుగా** వర్గీకరించడమైనది. కావున ఇందుమూలముగా మీకు తెలుపడమేమనగా పైన తెలిపిన మొత్తమును ది. 17-09-2024 నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీతో ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనట్లయితే సర్ఫేసి యాక్ట్ క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ పై ఈ క్రింద సంతకందారు తగిన చర్యలు తీసుకోనుటకు ఉపక్రమించెదరు. ఇంకా తెలుపునది ఏమనగా ఋణగ్రహీత / హామీదారులు సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల కాలపరిమితి గురించి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నందు గల నియమములు పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 19-09-2024, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

అఘాయిత్యాల నివారణలో ప్రభుత్వ వైఫల్యం

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మహిళలు, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, లైంగిక వేధింపులు అరికట్టడంలో ఈ ప్రభుత్వ పనితీరు అధ్వానంగా ఉందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి విమర్శించారు. ఏలూరు దయానంద సరస్వతి ఆశ్రం హాస్టల్‌లో బాలికలపై వార్డెన్ భర్త శశికుమార్ లైంగిక వేధింపులకు పాల్పడిన నేపథ్యంలో గురువారం ఏలూరు విచ్చేసిన రమాదేవి ఆ హాస్టల్‌ను సందర్శించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమీనాపేటలోని బిసి వసతి గృహ సముదాయానికి వెళ్లి బాలికలతో మాట్లాడారు. బాలికలకు అందుతున్న సదుపాయాలు, భద్రత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ.. దయానంద సరస్వతి హాస్టల్ వార్డెన్ భర్త శశికుమార్ ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి, నిబంధనలకు విరుద్ధంగా 50 మంది ఆడపిల్లలు ఉన్న ఆశ్రమానికి కస్టోడియన్‌గా ఉండి, అరడజను మందికి పైగా అమ్మాయిలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్నారు. దీనిపై సాంఘిక సంక్షేమశాఖ గాని, చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ గాని, పోలీస్ డిపార్టుమెంట్‌గాని పట్టించుకోలేదని ఆరోపించారు. నేటికీ శశికుమార్‌ను అరెస్టు చేయకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. విధుల నుంచి శశికుమార్‌ను సస్పెండ్ చేసినట్లు అధికారులు చెబుతున్నారని, అయితే సస్పెన్షన్ చేయటమే కాక అతని గురించి పూర్తిగా విచారణ జరిపి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతనికి సహకరించిన భార్య ఫణిశ్రీ, మేనకోడలు లావణ్యపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం రాత్రి డ్యూటీలో ఉన్న వైద్యురాలిపై రోగి బంధువులు దౌర్జన్యం చేశారని, దీనిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం మాత్రం నాణ్యమైన మద్యం ఇస్తామని, నూతన మద్యం పాలసీని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. శాంతిభద్రతలు, మహిళలకు రక్షణ విషయంలో ఈ ప్రభుత్వం అధ్వానంగా ఉందని విమర్శించారు. దయానంద సరస్వతీ ఆశ్రమంలో ఉన్న మిగిలిన 50 మంది పిల్లలకు రక్షణ కల్పించి, వారిని మిగిలిన హాస్టళ్లలో సర్దుబాటు చేసి, వారి విద్యాభ్యాసం కొనసాగేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.శ్యామలారాణి, జిల్లా నాయకులు జి.శారద, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్ పాల్గొన్నారు.

చేనేతకు పూర్వవైభవం

- మంత్రి సవిత

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

వీవర్స్ శాలను సందర్శించిన మంత్రి సవిత.

రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రాష్ట్ర జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్‌లో వీవర్స్‌శాలను గురువారం ఆమె పరిశీలించారు. అక్కడ మగ్గాలను పరిశీలించి చేనేత కార్మికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సవిత మాట్లాడుతూ వీవర్స్ శాల అభివృద్ధి పై మంత్రి లోకేష్ తమతో ప్రత్యేకంగా చర్చించినట్టు చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా చేనేత పరిశ్రమలు తీవ్రంగా నష్టపోయాయని, పరిశ్రమలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని లోకేష్ అన్నారని తెలిపారు. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని, అప్పుల్లో ఉన్న చేనేతలకు సబ్సిడీ అమలు చేసి పూర్వ వైభవాన్ని కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన చేనేత మగ్గాల కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నందం అబద్దయ్య, దామర్ల రాజు, హ్యాండ్లూమ్ ఎడి వనజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో వికలాంగుల పాత్ర గొప్పది

- దివ్య కళా మేళా ప్రారంభోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

దివ్య కళా మేళా ప్రారంభంలో మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

దేశాభివృద్ధిలో విభిన్న ప్రతిభావంతుల పాత్ర గొప్పదని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వకళా పరిషత్ మెరైన్ మైదానంలో 11 రోజులపాటు నిర్వహించనున్న 19వ దివ్య కళా మేళాను కేంద్ర సామాజిక న్యాయం, సాధికారతశాఖ మంత్రి వీరేంద్ర కుమార్‌తో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. దేశంలోని 20 రాష్ట్రాల నుంచి వంద మంది కళాకారులు హాజరై ఆహార, సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు, వజ్రాభరణాలు, పరికరాలు, దుస్తులు తదితర ఉత్పత్తులను ఈ మేళాలో ప్రదర్శించారు. అతిథులు హస్త కళాకారులతో మాట్లాడి వారు తయారు చేసిన ఉత్పత్తుల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు నేడు అన్ని రంగాల్లో ముందున్నారని తెలిపారు. వారి ప్రతిభ, సృజనాత్మకత పలువురికి ఆదర్శమని కొనియాడారు. విభిన్న ప్రతిభావంతుల ఉత్పత్తులు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. వారికి ఎన్‌డిఎఫ్‌డిసి మంచి సహకారం లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకూ 1.5 లక్షల మందికి రుణాలు అందాయన్నారు. వారికి మరింత చేయుతనిచ్చి ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు తమ ప్రభుత్వ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పది జాతీయ విద్యా సంస్థలు వారి కోసం ఉన్నాయని తెలిపారు. పారా ఒలింపిక్స్‌లో విభిన్న ప్రతిభావంత క్రీడాకారుల ప్రదర్శన అమోఘమని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్‌డిఎఫ్‌డిసి సిఎమ్‌డి నవీన్ షా, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రింటింగ్ విభాగం ఉద్యోగి ఏసుబాబు మృతి

ప్రజాశక్తి - తాడేపల్లి :

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రింటింగ్ విభాగంలో పనిచేస్తున్న కొండా ఏసుబాబు (32) బుధవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మరణించారు. తాడేపల్లి నులకపేట ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆయన వారం క్రితం అనారోగ్యంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. 2009లో ప్రజాశక్తిలో చేరిన ఆయన ప్రస్తుతం డైలీవేజ్ వర్కర్‌గా ఉంటూ ప్రింటింగ్ ప్రెస్ బైండింగ్ విభాగంలో పనిచేస్తున్నారు. ఆయనకు భార్య సుశీల, ఇద్దరు కుమారులు ఉన్నారు. సిపిఎం, ప్రజా సంఘాల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, ప్రింటింగ్ ప్రెస్ మేనేజర్ పి.వి.సురేష్‌రాజు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఆయన అంత్యక్రియలు గురువారం సాయంత్రం స్థానిక శ్మశాన వాటికలో జరిగాయి.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ — **డిమాండ్ నోటీసు**

TATA

సంప్రదించాల్సిన చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి 400013 సంప్రదించాల్సిన నం. (022) 6606 9383

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలను అధ్యయనం చేస్తూ రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతల(లు)/హామీదారు(లు) (ఒక్కరు లేదా "పత్రం రాసి ఇచ్చినవారిని పరిగణించే వారందరిని)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) జాబితా దిగువ ఇవ్వడమైనది, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం చెల్లించుటకు, సంబంధిత నోటీసు యొక్క తేది నుండి 60 రోజులలోగా, వివరాల ప్రకారం దిగువన ఇవ్వడమైనది. సదరు నోటీసుల కాపీలు రిజిస్టర్డ్ పోస్ట్ ఎ.డి. ద్వారా పంపించడం జరిగింది మరియు దిగువసంతకందారుడుతో అందుబాటులో ఉంటుంది మరియు సదరు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు), కాబట్టి వారి కోరిక మేరకు, సాధారణ కార్యాలయ వేళలో దిగువ సంతకందారుడి నుండి సంబంధిత కాపీని పొందవచ్చు.

పైదానికి అనుసందానంగా, ఇక్కడ నోటీసు ఇవ్వడమేమనగా, మరొక సారి, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) లోను అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్‌లు/వ్రాతపూర్వాకాలు చదువుతూ, చెల్లింపులు మరియు/లేదా తెలుసుకున్న తేది నుండి దిగువ కాలమ్ (డి) లో పేర్కొన్న సంబంధిత తేది నుండి దిగువ వివరిరాచిన వడ్డీతో కలుపుకొని సంబందిత పేర్లకు ఎదురుగా దిగువ గుర్తించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/లు తేది నుండి 60 రోజులలోగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించవలెను, ఒకవేళ, సదరు లోన్ అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్లు రాసి ఇచ్చినవారు(లు) ద్వారా అమలు జరిగినట్లయితే. లోను తిరిగిచెల్లించుటకు బకాయిల కొరకు సెక్యూరిటీగా ఉంచబడింది, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు) చే టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు దిగువ సెక్యూర్డ్ ఆస్తు(లు) తాకట్టుపెట్టబడింది.

క్ర సం.	లోన్ అకౌంట్ నం.	ఆబ్లిగేటర్ (లు) / చట్టబద్ధ వారసు(లు) /చట్టబద్ధ ప్రతినిధు(లు) పేరు	దిగువ తేదీ ప్రకారం ఉన్న మొత్తం బకాయిలు (రూ)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ తేది
3.	10405880.	శ్రీ బల్ల ట్యాక్సీ రాముడు (రుణగ్రహీత) శ్రీమతి బేబీ పద్మిని అంకం (సహ రుణగ్రహీతలు)	11-09-2024 నాటికి రూ. 7,72,359/- (ఏడు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	11-09-2024 & 03-09-2024

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ : ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట ఎస్ఆర్ఓ పరిధిలోని భీమవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, వాత్సవాయి గ్రామం, శ్రీ.బల్ల ట్యాక్సీ రాముడు పేరు మీద ఉన్న వైడ్ డీడ్ నం.9609/2018 ఆర్.ఎస్.నం.328/2 లో విస్తీర్ణం 172 చ.గ.లు. ఉప విభజన 328/2బి డి.టి.సి.పి. లే అవుట్ నం.327/2 ఆమోదం ప్రకారం ప్లాట్ నం.28, టిఎల్‌పి నం.141/2025/ఆర్ మరియు క్రింది విధమైన **హద్దులు : సరిహద్దులు : తూర్పు :** రోడ్డు 33-0 అ.లు., **దక్షిణం :** ప్లాట్ నం.49-47.0 అ.లు., **పడమర :** ప్లాట్ నం.33-33.0 అ.లు., **ఉత్తరం :** ప్లాట్ నం.47-47.0 అ.లు.

*తదుపరి వడ్డీతో, అదనంగా వడ్డీ సంబంధిత డిమాండ్ నోటీసులో తెలిపిన మరింత ప్రత్యేకంగా వివరించిన రేటు వద్ద, అదనపు వ్యయాలు, ఖర్చులు, చార్జీలు వగైర చెల్లించవలసిన మరియు/లేదా తెలిసినమేర తేదివరకు అనుభవించినవి. ముందు చెప్పి టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించుటకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు) విఫలంచెందినట్లయితే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) ఎదురుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ తదుపరి చర్యలు సిద్ధమవుతుంది మరియు ఖర్చులు మరియు తదుపరి పర్యావసనాలకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) వర్తించే నియమాలకు మొత్తం బాధ్యత వహిస్తారు.

బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఏవిధంగాను అమ్ముట, విక్రయించుట లేదా ఇతర ఏ రకంగాను ముందు చెప్పిన సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) బదిలీ చేయడం చట్టం క్రింద నిషేధించబడింది. చట్టం యొక్క నిబంధనలను లేదా దానిపై చేసిన నిబంధనలను ఉల్లంఘించే లేదా ప్రోత్సహించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.

ప్రదేశం : ముంబై
తేది : 20.09.2024
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్., తరపున

సువెన్ ఫార్మా ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా వివేక్ శర్మ

హైదరాబాద్ : సువెన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ నూతన ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వివేక్ వర్మ నియమితులయ్యారు. సెప్టెంబర్ 20 నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుందని ఆ కంపెనీ తెలిపింది. కాగా సువెన్ అడ్వైజరీ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా వైదీష్ అన్నస్వామి వ్యవహరించనున్నారని పేర్కొంది.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119

Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987PLC008699

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (నెం. 54 యొక్క 2002) లోని సెక్షన్ 13 (2) క్రింద

డిమాండ్ నోటీసు

వీరికి, **1) శ్రీ బాడిత సాయి కుమార్, తండ్రి : లేటు సత్యనారాయణ బాడిత** (కో-అప్లికెంట్), (లేటు సత్యనారాయణ బాడిత ప్రాతినిధ్యం వహించారు) డి.నెం. 3-55, పంచాయితీ దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108. **2) శ్రీమతి బాడిత కనకదుర్గ** (హామీదారు), డి.నెం. 3-55, పంచాయితీ దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108. మరియు ఇతర చట్టపరమైన వారసులు.

మీరు లేటు సత్యనారాయణ బాడిత గారితో కలిసి మా శాఖనుండి హౌసింగ్ రుణాలను దిగువ ఆస్తులు తనఖా ఉంచి పొందియున్నారు. **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి లేటు సత్యనారాయణ బాడిత గారు **రూ. 5,17,973/-** (అక్షరాలా ఐదు లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల డెబ్భై మూడు రూపాయలు మాత్రమే) బకాయి అయినవారు ది. 17/09/2024 నుండి తదుపరి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించ వలసియున్నది.

తనఖా ఆస్తి యొక్క వివరములు:

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ, ప్రసాదంపాడు, ఆర్.ఎస్.నెం. 74/5ఎ4, డి.నెం. 210 వద్ద మొత్తం 169 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తినందు అవిభక్త వాటా 22.42 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తితో పాటు అందలి నిర్మించిన 'సాయి బాలాజీ నిలయం' నందు ప్లింత్ ఏరియా మరియు కామన్‌ఏరియాలు కలిపి 700 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥లతో రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-1కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** మెట్లు మరియు లిఫ్ట్,. **స్థలమునకు హద్దులు : తూర్పు :** పంచాయితీ రోడ్డు, **పడమర :** భాస్కరరావు గారి ఆస్తి, **దక్షిణం :** సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 7 ఆస్తి.

పైన తెలిపిన సదరు యాక్టు ప్రకారం, ఋణగ్రహీత ఆఖరిసారి తెలిపిన చిరునామా వద్ద దిగువ సంతకందారు ఈ నోటీసులు అతికింపచేసినారు. మీకు SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2) క్రింద రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ రెండు నోటీసులు మీకు బట్వాడా కాకుండానే తిరిగి (మరణించి నందున) వచ్చినవి. కావున ఈ ప్రకటన ప్రచురించడమైనది. అయినప్పటికీ సదరు ఆమోదించబడిన నిబంధనలను ఉల్లంఘించినందున మీ ఖాతాను ఎన్‌హెచ్‌బి సూచనలను అనుసరించి **తేది : 29-08-2024 న నిరర్థక ఆస్తులుగా** వర్గీకరించడమైనది. కావున ఇందుమూలముగా మీకు తెలుపడమేమనగా పైన తెలిపిన మొత్తమును ది. 17-09-2024 నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీతో ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనట్లయితే సర్ఫేసి యాక్ట్ క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ పై ఈ క్రింద సంతకందారు తగిన చర్యలు తీసుకోనుటకు ఉపక్రమించెదరు. ఇంకా తెలుపునది ఏమనగా ఋణగ్రహీత / హామీదారులు సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల కాలపరిమితి గురించి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నందు గల నియమములు పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 19-09-2024, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్యారేజీ వద్ద రెండో బోటు తొలగింపు

- కొనసాగుతున్న పడవల వెలికితీత పనులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహానికి అడ్డుపడిన బోట్ల తొలగింపు చర్యలు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే అధికారులు శతవిధాలుగా ప్రయత్నించి మంగళవారం రాత్రి ఓ బోటును విజయవంతంగా ఒడ్డుకు చేర్చారు. అదే క్రమంలో గురువారంనాడు రెండవ బోటును బయటకు తీశారు. ఇనుప గడ్డర్లతో రెండు పడవలను అనుసంధానించి అడ్డుపడిన రెండో బోటును బయటకు వెలికితీసి బ్యారేజీ ఎగువన పున్నమి ఘాట్‌కు వద్దకు చేర్చారు. బ్యారేజీ వద్ద బోట్ల వెలికితీత పనులు సుమారు పది రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. కాకినాడ అబ్బులు బృందంతోపాటు వైజాగ్ డైవింగ్ బృందానికి చెందిన మొత్తం 30 మంది ఈ బోట్ల తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. బ్యారేజీ వద్ద మరో భారీ బోటు, మోస్తరు బోటు నదిలో ఉన్నాయి. శుక్రవారం మూడో బోటును తరలించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. బోట్ల తొలగింపు పనులను నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

దోపిడీ కోసమే ప్రైవేటు షాపులు

- మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భారీ దోపిడీ కోసమే సిఎం చంద్రబాబు నూతన మద్యం విధానాన్ని తీసుకొచ్చారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ప్రభుత్వంలో వున్న అమ్మకాలను కమిషన్ల కోసమే ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. అలాగే చంద్రబాబు చెబుతున్న నాణ్యమైన మద్యం తాగితే ఆరోగ్య సమస్యలు వస్తాయా? రావా? అనేది చెప్పాలన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ వంద రోజుల్లో పెన్షన్‌ను పెంచడం తప్ప ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. హామీలను అమలు చేయని ప్రభుత్వం ఎలా మంచి ప్రభుత్వం అవుతుందని ప్రశ్నించారు. వరదలపై ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో ఈ ప్రభుత్వం అనేక మంది ప్రాణాలను బలిగొందని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో భవిష్యత్తు అవసరాల కోసం 80 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను రీచ్‌లలో నిల్వ చేస్తే టిడిపి ఎమ్మెల్యేలు 60 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను స్వాహా చేశారని తెలిపారు. రామోజీరావు సంతాప సభ నిర్వహణ కోసం రూ.4.28 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) CIN: L65110TN2014PLC097792

రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 7వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031. Tel: +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022

IDFC FIRST Bank

అనుబంధం-4-A (రూల్ 8(6)& 9(1) లోని ప్రొవిజో చూడండి) స్థిరాస్తుల అమ్మకానికి సంబంధించి విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) ప్రొవిజో ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి సంబంధించి ఇ-వేలం విక్రయ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియుసహ-రుణగ్రహీత(ల)కు తెలియజేయునది ఏమనగా దిగువ కాలమ్- (iii) లో పేర్కొన్నదిగువ పేర్కొన్న కాలమ్-(iv)లో పేర్కొన్న స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జ్ చేయచేసినవి గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్‌గా అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకున్నారు, అవి కాలమ్-(i) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(ల) నుండి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) వారికి మొత్తాల బకాయిల రికవరీ కొరకు దిగువ వివరించినట్లుగా "ఎక్కడ ఎలా ఉన్నది మరియు "అక్కడ అలాగే ప్రాతిపదికన"విక్రయించబడును.

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కోసం దయచేసి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.idfcfirstbank.com లో కల్పించిన లింక్‌ను పరిశీలించండి.

క్ర. సం.	(i) డిమాండ్ నోటీసు మొత్తం	(ii) అగ్రిమెంట్ ఐడి	(iii) రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(ల) పేరు	(v) రిజర్వ్ ధర మొత్తం	(vi) ఇఎండి మొత్తం	(vii) వేలం తేదీ& సమయం	(viii) వేలం యొక్క ఇఎండి తేదీ& సమయం	(ix) పరిశీలన తేదీ & సమయం	(x) అధీకృత అధికారి యొక్క పేరు & సంప్రదించు నెంబర్
1	రూ.2799653.04/- డిమాండ్ నోటీసు తేది: 30 జూన్, 2021	12913865 & 28343404	ధారా మాణిక్యాలరావు, ధారా రుక్మిణితాయారు & శ్రీ కాత్యాయని ఫ్యాన్సీ & జనరల్ స్టోర్స్	INR 2792880.00/-	INR 279288.00/-	08-Oct-2024 11.00 AM to 1.00 PM	07-Oct-2024 10.00 AM to 5.00 PM	03-Oct-2024 10:00 AM To 4:00 PM	పేరు: పొన్నమండ తాతరాజు సంప్రదించు నెం.9177050538 పేరు: శ్రీ ఎన్.రాజేందర్ సంప్రదించు నెం.8093772119
(iv) **తనఖాపెట్టిన ఆస్తి చిరునామా:** పాయకాపురం, ప్రకాష్ నగర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ జిల్లా-రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లాలోని డోర్ నెం.77-40/1-5, కొత్త అసిస్ట్ నెం.157882, పాత అసిస్ట్ నెం.43444, ఫ్లాట్ నెం.1016, మున్సిపల్ వార్డు నెం.19, బ్లాక్ నెం.40, ఆర్.ఎస్.నెం.8పి, 46, 47పి, 48, 57, 58, 59, 60పి, 66పి, 80పి, 85 కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటుగా సైటు యొక్క72.00చ.గ.లు (60.20చ.మీ.ల) విస్తీర్ణపు కలిగిన ఆస్తిమొత్తం భాగం మరియు సరిహద్దులుగా: తూర్పు: ప్లాట్ నెం.1045, పడమరం మున్సిపల్ రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.1015 & దక్షిణం: ప్లాట్ నెం.1017									
2	రూ.2373485.21/- డిమాండ్ నోటీసు తేది: 06 జనవరి, 2020	11319178	శ్రీ.రవి సుభాష్ రెడ్డి, శ్రీమతి రవి కృష్ణకుమారి & శ్రీ సాయి బాలాజీ ఎంటర్‌ప్రైజెస్	INR 2299000.00/-	INR 229900.00/-	08-Oct-2024 11.00 AM to 1.00 PM	07-Oct-2024 10.00 AM to 5.00 PM	03-Oct-2024 10:00 AM To 4:00 PM	పేరు: పొన్నమండ తాతరాజు సంప్రదించు నెం.9177050538 పేరు: శ్రీ ఎన్.రాజేందర్ సంప్రదించు నెం.8093772119
(iv) **తనఖాపెట్టిన ఆస్తి చిరునామా:** రాయనపాడు గ్రామం, విజయవాడ రూరల్ మండలం, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-521241లోని డోర్ నెం.7-112 దగ్గర, ఆర్.ఎస్.నెం.74, యుడిఏ ఎల్.పి.నెం.28/2008లోని 209చ.గ.లు (174.751) విస్తీర్ణపు ఫ్లాట్ నెం.ఆర్53 కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం:ఫ్లాట్ నెం.54 ఆస్తి, దక్షిణం: ఫ్లాట్ నెం.52 ఆస్తి, తూర్పు: అ.ల 33.0 వెడల్పు రోడ్డు & పడమర: ఫ్లాట్ నెం.39 ఆస్తి									
3	రూ.2859023.77/- డిమాండ్ నోటీసు తేది: 15 ఏప్రిల్, 2021	29439087	అవరినేని బుచ్చి బాబు & అవిర్నేని సరస్వతి	INR 2193750.00/-	INR 219375.00/-	08-Oct-2024 11.00 AM to 1.00 PM	07-Oct-2024 10.00 AM to 5.00 PM	03-Oct-2024 10:00 AM To 4:00 PM	పేరు: పొన్నమండ తాతరాజు సంప్రదించు నెం.9177050538 పేరు: శ్రీ ఎన్.రాజేందర్ సంప్రదించు నెం.8093772119
(iv) **తనఖాపెట్టిన ఆస్తి చిరునామా:** ప్రసాదంపార్డు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం మరియు ఎస్ఆర్ఓ గుణదల పరిధిలో, విజయవాడ (తూర్పు) కృష్ణా జిల్లా-పిన్:521108, ఆం.ప్రలోని ఆర్.ఎస్‌నెం.70/6, డోర్ నెం.9-245, అసిస్ట్ నెం.2386లోని అన్ని ఇతర ఉమ్మడి వసతులతో అన్ని ఇతరసౌకర్యాలు అనగా వాటర్, డ్రైనేజీ, మెట్లు, మోటర్ మొ॥న వాటితోసహా స్కూటర్‌పార్కింగ్ కొరకు 20చ.అ.లు, ఉమ్మడి ఏరియా &బాల్కనీలతోకలిపి 908.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.2లోగల "విష్ణుతేజ రెసిడెన్సీ" పేరు &శీర్షికన నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 435.6చ.గ.లు లేదా 346. 218 చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలోని నిర్మించిన 35.0చ.గ.లు లేలదా (29.26చ.మీ.ల) విస్తీర్ణపు విడదీయలేని మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్ & లిఫ్ట్, ఉత్తరం: పార్కింగ్ ఏరియా & దక్షిణం: ఓపెన్ టు స్కై.									
4	రూ.1061218.78/- డిమాండ్ నోటీసు తేది: 05 ఫిబ్రవరి, 2020	17374322	శ్రీ.బండ్లమూడి వెంకట రామకృష్ణ, శ్రీ బండ్లమూడి వెంకటేశ్వరరావు & రోహన్ సాయి సెల్యులార్స్	INR 1240262.00/-	INR 124026.20/-	08-Oct-2024 11.00 AM to 1.00 PM	07-Oct-2024 10.00 AM to 5.00 PM	03-Oct-2024 10:00 AM To 4:00 PM	పేరు: పొన్నమండ తాతరాజు సంప్రదించు నెం.9177050538 పేరు: శ్రీ ఎన్.రాజేందర్ సంప్రదించు నెం.8093772119
(iv) **తనఖాపెట్టిన ఆస్తి చిరునామా:** గుంటూరు జిల్లా, చేబ్రోలు పరిధిలోని కోవెలమూడి గ్రామం మరియు గ్రామ పంచాయితీలోగల సర్వే నెం.120, 1బి2, 121-సి2 తాసిల్దార్ తేదీ.01.09.2018 ద్వారా జారీచేసిన ఎండోర్స్‌మెంట్ ప్రకారం డోర్ నెం.118/2ఎఫ్‌లోగల ఉత్తరవైపునగల ఫ్లాట్ నెం.65లో ఆర్.ఎస్.నెం.లు119/ఏ, 119/01, 119/02, 120/2సి 120/2బి, 120/2డి, 120/1బి2, 121/ఏ3, 121/బి3, 121/సి2, ఎన్‌లోగల ఎక 4.07 సెంట్లకుగాను 425.33 చ.గ.లు లేదా 355.62చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ నివాసిత సైటు కలిగిన ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: గుణగంటి పిచ్చయ్య ఆస్తి, దక్షిణం: ఎ ముదాల భద్రాచలంకు చెందిన భూమి, తూర్పు: 23.6 అ.ల వెడల్పు రోడ్డు & 3 వల్లూరు వెంకట్రామయ్యకు చెందిన భూమి.									

డిస్‌క్లైమర్: దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే స్థిరాస్తి అమ్మకం మాత్రమే సదరు నోటీసు జారీచేయబడినది మరియు చరాస్తులు ఒకవేళ ప్రస్తుతం స్థిరాస్తులు వున్నచో విక్రయించే అధికారి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిటెటెడ్ వారికి లేదు.

తేది: 20-09-2024
సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

21 నుండి అమెరికాలో మోడీ పర్యటన

- ట్రంప్‌తో భేటీ ?

న్యూఢిల్లీ : ఈ నెల 21 నుండి 23వరకు ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. ఆ సమయంలో ప్రధాని షెడ్యూల్ వివరాలను విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ గురువారం మీడియాకు వెల్లడించారు. క్వాడ్ సదస్సుకు హాజరవడం కోసం మోడీ నేరుగా డెల్వర్‌లోని విల్మింగ్టన్‌కు వెళతారని మిస్త్రీ తెలిపారు. అంతకుముందు ఐక్యరాజ్య సమితి సదస్సుకు హాజరయ్యేందుకు న్యూయార్క్ వెళతారు. అక్కడ ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. టెక్ సిఇఓలతో సమావేశాలు జరుపుతారు. వివిధ నాయకులతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ పర్యటనా సమయంలో మోడీ, తాను భేటీ అవుతామని రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మిస్త్రీ దానిని ధ్రువీకరించలేదు. అమెరికాలో పలు సమావేశాలకు మోడీ హాజరుకావాల్సి వుందని అవన్నీ నిర్ధారణ అయిన తర్వాత తాను మరిన్ని వివరాలు ఇవ్వగలనని మిస్త్రీ తెలిపారు.

37 వేల తీర్పులు హిందీలోకి అనువదించాం : సిజెఐ

న్యూఢిల్లీ : స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి సుప్రీం కోర్టు వెలువరించిన వాటిలో దాదాపు 37 వేల తీర్పులను ఇప్పటి వరకు హిందీలోకి అనువదించినట్లు సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు.

సుప్రీంకోర్టు ఇప్పటివరకు ఇచ్చిన తీర్పుల్లో ఎక్కువగా హిందీలోకి అనువదించగా.. ఆ తర్వాతి స్థానంలో తమిళం ఉన్నట్లు చెప్పారు. ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ వివరాలను వెల్లడించింది. రాజ్యాంగం గుర్తించిన ప్రాంతీయ భాషల్లోకి తీర్పులను అనువదిస్తున్నట్లు పేర్కొంది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పొందుపర్చిన 22 భాషల్లోకి తీర్పులను అనువదిస్తున్నట్టు తెలిపారు. అతి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. విచారణ సమయంలో ఇ-ఎస్‌సిఆర్ ఉపయోగించి పాత తీర్పులను ప్రస్తావించాలని న్యాయవాదులకు జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఇ-ఎస్‌సిఆర్ ద్వారా సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగా పొందేందుకు సామాన్య ప్రజలు, న్యాయ విద్యార్థులకూ వీలు కల్పించింది. ఈ ప్రాజెక్టును 2023లో ప్రారంభించింది.

విచారణ సమయంలో న్యాయవాదులు ఇ-ఎస్‌సిఆర్‌ను ఉపయోగించి తమ వాదనల్లో గతంలో ఇచ్చిన తీర్పులు ఉదహరించుకోవచ్చు. ఈ తీర్పులు సుప్రీంకోర్టు వెబ్‌సైట్, మొబైల్ యాప్, నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జెడిజి)కి సంబంధించిన పోర్టల్‌లోనూ అందుబాటులో ఉంటాయి. సుప్రీం తీర్పుల అనువాదం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కోర్టుల్లో అందుబాటులోకి వస్తుందని ధర్మాసనం పేర్కొంది.

మహిళలకు నెలకు రూ. 2,100

- హర్యానా బిజెపి మేనిఫెస్టో విడుదల

చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో రోహతక్‌లో జరిగిన కార్యక్రమంలో గురువారం బిజెపి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, హర్యానా బిజెపి అధ్యక్షుడు మోహన్‌లాల్ బదోలి, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్‌సింగ్ షైనీ 'సంకల్ప్ పత్ర' పేరుతో ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. లాడో లక్ష్మీ యోజన కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.2,100 స్టయిఫండ్ ఇస్తామని బిజెపి హామీ ఇచ్చింది. రూ.10 లక్షల వరకూ ఉచితంగా వైద్య సహాయం, 70 ఏళ్లు దాటిన వారికి అదనంగా మరో రూ.ఐదు లక్షల వరకూ వైద్య సహాయాన్ని బిజెపి వాగ్దానం చేసింది. రాష్ట్రంలో యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పన, ఆవల్ బాలికా యోజన కింద కాలేజీకి వెళ్లే విద్యార్థినులకు స్కూటర్లు, హర్ ఘర్ గ్రాహిణి యోజన కింద రూ.500కే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ వంటి హామీలు ఇచ్చింది. కాంగ్రెస్ బుధవారం తన మేనిఫెస్టోను విడుదల చేసిన తరువాత రోజునే బిజెపి కూడా మేనిఫెస్టోను విడుదల చేసింది. హర్యానాలో అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి.

భరత్ జైన్ ప్రపంచ సంపన్న యాచకుడు

ముంబయి : ప్రపంచ సంపన్న యాచకుడిగా భరత్ జైన్(54) నిలిచాడు. ఆయన ఆస్తుల నికర విలువ రూ.7.5 కోట్లు. దేశ వాణిజ్య రాజధాని ముంబయిలో నివసిస్తున్న భరత్ జైన్.. గత 40 ఏళ్లుగా యాచిస్తున్నాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ రైల్వే స్టేషన్ (సిఎస్‌ఎంటి), ఆజాద్ మైదాన్ వంటి కీలక ప్రదేశాల్లో ఆయన యాచిస్తూ ఉంటాడు. ఆయన రోజూ 10 నుంచి 12 గంటలపాటు భిక్షాటన చేసి, రోజుకు రూ.2000 నుంచి రూ.2500 మధ్య సంపాదిస్తాడు. ఈ క్రమంలో సెలవులు కానీ, విరామాలు కానీ ఏవీ తీసుకోడు. భరత్ జైన్‌కు ముంబయిలోని పరెల్‌లో రూ.1.2 కోట్లు విలువ చేసే ఒక 2 బిహెచ్‌కె ఫ్లాట్ కూడా ఉన్నది. ఆయన తన భార్య, ఇద్దరు కుమారులు, సోదరుడు, తండ్రితో కలిసి నివసిస్తుంటాడు. ఆయన తన ఇద్దరు కుమారులను ఒక పేరున్న కాన్వెంట్‌లో చదివించాడు. ఇతర కుటుంబసభ్యులు ఒక స్టేషనరీ స్టోర్ నడుపుతున్నారు. థానేలో బ రెండు దుకాణాలు ఉన్నాయి. యాచించటాన్ని ఆయన ఆస్వాదిస్తాడని భరత్‌జైన్ కుటుంబీకులు తెలిపారు. తాను భిక్షాటనను ఇష్టంతో చేస్తానని, తరచూ ఆలయాలకు, చారిటీలకు డబ్బును దానం చేస్తానని భరత్ తెలిపాడు.

21 మంది దళితుల ఇళ్లకు నిప్పు

- బీహార్‌లో దారుణం
- 15 మంది నిందితుల అరెస్టు
- ల్యాండ్ మాఫియా పనేనన్న బాధితులు

కాలిపోయిన ఇళ్లు

పాట్నా : బీహార్‌లో దారుణం జరిగింది. 21 మంది దళితుల ఇళ్లను కొంతమంది బుధవారం రాత్రి తగులబెట్టిన ఘటన నవాడా జిల్లా ముఫస్సిల్ పోలీస్‌స్టేషన్ పరిధి కృష్ణానగర్ గ్రామంలో జరిగింది. ల్యాండ్ మాఫియాకు చెందిన వ్యక్తులు ఈ దారుణానికి ఒడిగట్టారని, ఇళ్లకు నిప్పుపెట్టడంతోపాటు అనేక రౌండ్ల కాల్పులకు దుండగులు తెగబడ్డారని స్థానికులు చెబుతున్నారు. భూవివాదాల నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు తమ ప్రాథమిక విచారణలో వెల్లడయిందని పోలీసులు చెప్పారు. దుండగులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టినట్లు, ఇప్పటి వరకూ మొత్తం 15 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో భారీగా పోలీసులను మోహరించారు. నవాడా జిల్లా ఎస్‌పి అభినవ్ ధీమాన్ మాట్లాడుతూ బుధవారం రాత్రి 7:15 గంటల సమయంలో ఘటనపై తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదని, ప్రధాన నిందితుడు నందు పాశ్వాన్‌తో సహా 11 మందిని అరెస్టు చేశామని చెప్పారు. గురువారం మరో నలుగుర్ని అరెస్టు చేశారు. మూడు దేశీయ పిస్టల్స్, కొన్ని ఖాళీ కాట్రిడ్జ్‌లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నితీష్ కుమార్ స్పందించారు. ఘటనా స్థలాన్ని సందర్శించి, ఈ కేసు విచారణను స్వయంగా పర్యవేక్షించాలని అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (శాంతిభద్రతలు)ను ఆదేశించారు. ఈ ఘటనను ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. దళితులపై దమనకాండ జరుగుతుంటే నితీష్‌కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల్లో వారే వున్నా చర్యలు చేపట్టకుండా వారిని ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు. బీహార్‌లో మంటలను, దౌర్జన్యాలను సహించబోమని ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. దళితులపై దాడులకు పాల్పడుతుంటే డబుల్ ఇంజన్ సర్కార్ ఏమి చేస్తోందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. దళితులకు కాపాడటంలో బీహార్‌లోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. 80 కుటుంబాల కంటే ఎక్కువమంది ఇళ్లను తగలబెట్టడం బీహార్‌లో బహుజనులకు జరిగిన అన్యాయమని, ఆ అణగారిన కుటుంబాల ఆర్తనాదాలు బీహార్ ప్రభుత్వాన్ని మేల్కొలపలేక పోయాయని రాహుల్‌గాంధీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

ఉక్రెయిన్‌కు భారత ఆయుధాలు!

- దారిమళ్లించిన యూరప్ దేశాలు
- రష్యా నిరసన... పట్టించుకోని భారత్

న్యూఢిల్లీ : భారత ఆయుధ తయారీదారులు విక్రయించిన ఫిరంగి గుళ్లను యూరోపియన్ వినియోగదారులు ఉక్రెయిన్‌కు మళ్లించారు. ఈ విషయంలో రష్యా నుండి నిరసనలు వ్యక్తమైనా వాణిజ్య కార్యకలాపాలు నిలుపుచేసేందుకు భారత్ ఎన్నడూ యత్నించలేదని 11మంది భారత, యురోపియన్ ప్రభుత్వ అధికారులు, రక్షణ శాఖ అధికారులు తెలిపారు. వాణిజ్యపరంగా అందుబాటులో వున్న కస్టమ్స్ డేటాను విశ్లేషిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది.

రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు మద్దతుగా ఇలా ఆయుధాలు బదిలీ చేయడమనేది ఏడాదికి పైగా సాగుతోందని కస్టమ్స్ డేటాలో వెల్లడైంది. భారత ఆయుధ ఎగుమతుల నిబంధనల ప్రకారం ఎవరైతే కొనుగోలు చేస్తారో వారే ఆయుధాలను ఉపయోగించాల్సి వుంటుంది. ఒకవేళ అనధికారికంగా ఆయుధ బదిలీలు జరిగితే భవిష్యత్తులో ఆ అమ్మకాలను రద్దు చేసే ప్రమాదముంటుంది. ఈ విషయాన్ని రష్యన్ అధ్యక్ష భవనం రెండుసార్లు భారత్ వద్ద ప్రస్తావించింది. జులైలో విదేశాంగ మంత్రి జై శంకర్, రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్‌తో జరిపిన సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చిందని ముగ్గురు భారతీయ అధికారులు తెలిపారు. ఇలా ఆయుధ బదిలీల గురించి సమాచారం బయటకు రావడం ఇదే తొలిసారి. ఇందుకు సంబంధించి తలెత్తిన కొన్ని ప్రశ్నలకు ఇరు దేశాల విదేశాంగ, రక్షణ మంత్రిత్వశాఖలు స్పందించలేదు. ఉక్రెయిన్‌కు భారత ఆయుధాలను పంపిన యురోపియన్ దేశాల్లో ఇటలీ, చెక్ రిపబ్లిక్‌లు వున్నాయని ప్రభుత్వ కంపెనీ అయిన యంత్ర ఇండియాకి చెందిన మాజీ ఎగ్జిక్యూటివ్ ఒకరు వెల్లడించారు. తాజా పరిస్థితిని భారత ప్రభుత్వం పర్యవేక్షిస్తోందన్నారు.. యూరప్‌కు సరఫరాలను నిలిపివేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాయిటర్స్ ఇంటర్వ్యూ చేసిన 20మందికి పైగా అధికారుల్లో ఎక్కువ మంది ఇదే మాట చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై స్పందించడానికి వైట్‌హౌస్ తిరస్కరించింది.

2018-2023 మధ్య 300కోట్ల డాలర్లకు పైగా విలువైన ఆయుధాలను భారత్ ఎగుమతి చేసినట్లు స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డేటా వెల్లడించింది.

ఢిల్లీ సిఎంగా రేపు అతిషి ప్రమాణం

- ముఖేష్ అహ్లావత్‌సహా ఐదుగురికి మంత్రి పదవులు

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి శనివారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. అదే రోజున మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరిలో నలుగురు పాత మంత్రులు గోపాల్ రాయ్, సౌరభ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, ఇమ్రాన్ హుస్సేన్ ఉన్నారు. ఎమ్మెల్యే ముఖేష్ అహ్లావత్‌కు కొత్తగా మంత్రి పదవి లభించనుంది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని సుల్తాన్‌పూర్ మజ్రా నియోజకవర్గం ఎమ్మెల్యే ముఖేష్ అహ్లావత్‌తో భర్తీ చేయనున్నారు. ఏప్రిల్‌లో ఆప్ పార్టీకి, మంత్రి పదవికి రాజ్ కుమార్ ఆనంద్ రాజీనామా చేశారు. శనివారం గరిష్టంగా ఏడుగురు ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటి వరకూ సిఎంసహా ఆరుగురు పేర్లను ఆ పార్టీ ప్రకటించింది.

జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా : ప్రధాని మోడీ

కాత్రా : కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి), పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి)లు జమ్ముకాశ్మీర్‌ను అనేక ఏళ్ల పాటు నాశనం చేశాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాత్రాలో గురువారం నిర్వహించిన బిజెపి ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. జమ్ముకాశ్మీర్ భవిష్యత్‌తో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల్లో ప్రజలు జాగ్రత్తగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ హిందూ దేవతలను అవమానిస్తూ వ్యాఖ్యలు చేశారని, 'నక్సల్ మనస్తత్వం' కారణంగానే రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.

ఇది ఊహించని దెబ్బే!

- పేజర్లతో ఇజ్రాయిల్ చేసిన దాడిపై హిజ్బుల్లా చీఫ్


హిజ్బుల్లా చీఫ్ టీవి ప్రసంగం

బీరుట్ : ఇజ్రాయిల్ నుంచి ఊహించని రీతిలో తమ గ్రూపునకు దెబ్బ తగిలిందని హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రుల్లా వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ అన్ని లక్ష్మణ రేఖలను అతిక్రమించి ఈ దారుణానికి ఒడిగట్టిందని, ఇలా జరుగుతుందని తాము ఊహించలేకపోయామని హిజ్బుల్లా నేత తెలిపారు. రెండు రోజులుగా సాగుతున్న ఈ పేజర్ల దాడిలో ఇంతవరకు 37 మంది మరణించగా, 3,000 మంది దాకా గాయపడ్డారు. శత్రువు అన్ని రకాల హద్దులను మీరి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఆయన అన్నారు. నస్రుల్లా తొలిసారి టివిలో ప్రసంగిస్తూ ఈ దాడులను యుద్ధ నేరాలుగా లేదా యుద్ధంగా పరిగణించాలన్నారు. శత్రువు ఉద్దేశం కూడా అదేనని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు బీరుట్ నుండి వెళ్లే విమానాల్లో వాకీటాకీలు, పేజర్లను తీసుకెళ్లడాన్ని లెబనాన్ అధికారులు నిషేధించారు.

లెబనాన్‌పై ఇజ్రాయిల్ బాంబు దాడులు

పేజర్, వాకీటాకీలు, రేడియో పేలుళ్ల నేపథ్యంలో గురువారం దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ బాంబు దాడులకు పాల్పడింది. సరిహద్దు ప్రాంతాల్లో వైమానిక దాడులు మళ్లీ మొదలయ్యాయని హిజ్బుల్లా పేర్కొంది. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును, రక్షణ మంత్రిని లేదా షియా బెట్ గూఢచారి సంస్థ అధినేత హత్య చేసేందుకు ఇరాన్ మద్దతుతో హిజ్బుల్లా పన్నిన హత్య కుట్రను భగ్నం చేశామని తెలిపింది. మాజీ రక్షణ మంత్రి మోషె యాలాన్‌ను హత్య చేసేందుకు హిజ్బుల్లా కుట్ర పన్నిందని షిన్ బెట్ కనుగొంది. ఈ నేపథ్యంలో గత నెల్లో ఇజ్రాయిల్ వ్యాపారవేత్తను అరెస్టు చేశామని, ఆ వ్యక్తి ఇరాన్‌లో రెండు సమావేశాలకు హాజరయ్యాడని గురువారం ఇజ్రాయిల్ భద్రతా వర్గాలు తెలిపాయి. గతవారం, ఈ వారం లెబనాన్‌లో పరిస్థితులకు పెద్ద తేడా ఏమీ లేదని ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణ మిషన్ ప్రతినిధి తెలిపారు. ఇంకా ఆందోళన కలిగించేలానే పరిస్థితులు వున్నాయని చెప్పారు.ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం లెబనాన్ వ్యాప్తంగా, సిరియాలో కొన్ని ప్రాంతాల్లో వందలాది పేజర్లు ఒకేసారి పేలిపోయాయి మరుసటి రోజు వాకీ టాకీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పేలాయి. ఇజ్రాయిల్ సాగించిన నీతిబాహ్యమైన ఈ దాడులను అమెరికా కానీ, యూరప్ దేశాలు కానీ ఖండించకపోవడం పై విమర్శలు వెల్లువెత్తాయి.

తైవాన్, హంగేరిలకు సంబంధం?

తైవాన్‌కు చెందిన గోల్డ్ అపోలో కంపెనీ ఈ పేజర్లను సరఫరా చేయగా, వాటిలో పేలుడు పదార్థాలు పెట్టారన్న అంశంపై పలు కథనాలు వచ్చాయి. ఆ కథనాలను కంపెనీ ఖండించింది. హంగేరి కంపెనీ బిఎసి కన్సల్టింగ్ కెఎఫ్‌టి ఈ ఎఆర్924 మోడల్ పేజర్లను తయారు చేసిందని, ఆ కంపెనీతో తమకు సుదీర్ఘకాల భాగస్వామ్యం వుందని గోల్డ్ అపోలో పేర్కొంది. నిర్దిష్ట ప్రాంతాల్లో ఉత్పత్తి అమ్మకాలకు తమ బ్రాండ్ ట్రేడ్ మార్క్‌ను ఉపయోగించుకోవడానికి బిఎసికి అనుమతినిచ్చామని తెలిపింది. వాటి డిజైన్, తయారీ వ్యవహారాలు పూర్తిగా బిఎసినే చూసుకుందని ఆ ప్రకటన పేర్కొంది. ఈ బిఎసితో సహా మూడు బూటకపు కంపెనీలను ఇజ్రాయిల్ ఇంటెలిజెన్స్ సంస్థల అధికారులు ఏర్పాటు చేశారని న్యూయార్క్ టైమ్స్ కథనం పేర్కొంది.

పన్నూన్ హత్య కుట్ర కేసులో అజిత్ దోవల్, గోయెల్‌లకు సమన్లు

- న్యూయార్క్ కోర్టు సమన్లను తిరస్కరించిన భారత్

న్యూఢిల్లీ : సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను హత్యకు కుట్ర పన్నారన్న అభియోగాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రిసెర్చ్ అండ్ అనాలిసిస్ విభాగం (రా) మాజీ చీఫ్ సమంత్ గోయల్‌లకు న్యూయార్క్ కోర్టు సమన్లు జారీ చేసింది. దీంతో తీవ్ర ఇరకాటంలో పడ్డ మోడీ ప్రభుత్వం ఈ సమన్లను తిరస్కరించింది. ఆ అభియోగాలు అవాంఛనీయమైనవి, నిరాధారమైనవని భారత్ పేర్కొంది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ గురువారం ప్రత్యేక పత్రికా గోష్టిలో ఈ విషయం వెల్లడించారు. అయితే ఈ కేసు వెనక గల వ్యక్తి పూర్వాపరాలు ఏమిటనేది మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను." అని మిస్త్రీ విలేకర్లతో చెప్పారు. ప్రత్యేక ఖలిస్తాన్ కోసం భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను, భద్రతను సవాలు చేసిన పన్నూన్‌ను 2020లో భారత్ తీవ్రవాదిగా ముద్ర వేసింది. ఆయన ఏర్పాటు చేసిన సంస్థ సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జె) ను 2019 నుండి భారత్ నిషేధించింది. అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం, 1967 కింద దీన్ని చట్టవిరుద్ధమైన సంస్థగా ప్రకటించినట్లు మిస్త్రీ చెప్పారు. అంతకుముందు పన్నూన్ సోషల్ మీడియాలో న్యూయార్క్ కోర్టులో దాఖలు చేసిన సివిల్ కేసు పిటిషన్‌కు సంబంధించిన ఒక పత్రాన్ని షేర్ చేశారు. అందులో అజిత్ దోవల్, 'రా' ప్రస్తుత చీఫ్ విక్రమ్ యాదవ్, మాజీ చీఫ్ సమంత్ గోయల్, జైల్లో వున్న భారత వ్యాపారవేత్త నిఖిల్ గుప్తాల పేర్లను పేర్కొన్నారు. 21 రోజుల్లోగా సమాధానం ఇవ్వాల్సిందిగా న్యూయార్క్ కోర్టు జారీ చేసిన సమన్లలో భారత ప్రభుత్వాన్ని కోరింది. అమెరికా పౌరుడైన పన్నూన్‌ను హత్య చేసేందుకు కిరాయికి ఒక వ్యక్తిని మాట్లాడారని గుప్తాపై అభియోగాలు నమోదయ్యాయి. గుప్తాను చెక్ రిపబ్లిక్‌లో అరెస్టు చేశారు. అక్కడ నుండి అమెరికాకు అప్పగించారు. జూన్‌లో కోర్టులో కూడా హాజరయ్యారు. ఈ హత్య కేసుకు సంబంధించి భారత ప్రభుత్వ అధికారుల ప్రమేయం వుందన్న ఆరోపణలపై విచారించాల్సిందిగా భారత ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ వేసింది.

జమిలి వెనుక రహస్య అజెండా

- కేరళ సిఎం విజయన్
- సంఘ్ కుయుక్తులను తిప్పికొట్టాలని పిలుపు

తిరువనంతపురం : 'ఒక దేశం...ఒకే ఎన్నిక' విధానాన్ని మోడీ ప్రభుత్వం తెరపైకి తేవడాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా విమర్శించారు. ఈ నిర్ణయం దేశ సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తుందని తెలిపారు. దేశంలో జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం వెనుక రహస్య ఎజెండా ఉందన్నారు. 'సమాఖ్య వ్యవస్థ పీక నులిమేందుకు కేంద్రానికి విశేషాధికారాలు కట్టబెట్టే రహస్య అజెండా దీని వెనక ఉంది' అని చెప్పారు. ఈ మేరకు ఆయన ఫేస్‌బుక్‌లో ఓ పోస్ట్ పెట్టారు.

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వైవిధ్యాన్ని నాశనం చేసేందుకే ఒక దేశం ఒకే ఎన్నికను ముందుకు తెచ్చారని పినరయి తెలిపారు. 'దేశంలో ప్రస్తుతం ఉన్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అధ్యక్ష తరహా ప్రజాస్వామ్యంగా మార్చేందుకు సంఘ్ పరివార్ పన్నాగం పన్నిందని అన్నారు.

ఎన్నికల ప్రక్రియకు స్వస్తి పలికేందుకే

- జమిలీ ఎన్నికలపై తేజస్వి యాదవ్

న్యూఢిల్లీ : దేశంలో ఎన్నికల ప్రక్రియకు స్వస్తి పలికేందుకే 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' నినాదాన్ని తీసుకొచ్చారని ఆర్‌జెడి నేత తేజస్వియాదవ్ విమర్శించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాలరాయాలని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఎల్లప్పుడూ కోరుకుంటాయని అన్నారు. పార్లమెంట్‌లో జమిలీ ఎన్నికల బిల్లు ప్రవేశపెడితే బిల్లులో లోటుపాట్లను ప్రస్తావిస్తామని చెప్పారు. ఒకే పార్టీ, ఒకే ఎన్నిక... ఆపై నో ఎలక్షన్ వన్ లీడర్... నినాదాన్ని కాషాయ పాలకులు తెరపైకి తీసుకొస్తారని అన్నారు.

రేపటి నుంచి అత్యవసర సేవలందిస్తాం

- బెంగాల్ వైద్యుల ప్రకటన

కొల్‌కతా : 41 రోజుల నుంచి సమ్మె చేస్తున్న పశ్చిమ బెంగాల్‌లోని జూనియర్ డాక్టర్లు శనివారం నుంచి అత్యవసర సేవలందిస్తామని ప్రకటించారు. ఒపిడి సర్వీస్‌లలోనూ, ఎంపిక చేసిన ఆపరేషన్లలోనూ పాల్గొనబోమని వైద్యులు స్పష్టం చేశారు. వైద్యుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చిన తరువాత వీటిని పునఃప్రారంభిస్తామని చెప్పారు. ప్రభుత్వంతో ఇప్పటి వరకూ జరిగిన రెండు విడతల చర్చల్లో కొన్ని డిమాండ్లకు ఆమోదం లభించడం, దక్షిణ బెంగాల్‌లో భారీ వరదల నేపథ్యంలో ఆరోగ్య సేవలందించాల్సిన పరిస్థితుల్లో అత్యవసర సేవలందించాలని నిర్ణయం తీసుకున్నారు. కొల్‌కతా ఆర్‌జి కర్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన తరువాత నుంచి వైద్యులు సమ్మె నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. సమ్మె విరమించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా వైద్యులు సమ్మె విరమించలేదు. తరువాత జరిగిన చర్చల్లో కొల్‌కతా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్ బదిలీకి, రాష్ట్ర వైద్య విద్యా డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, ఆరోగ్య శాఖల డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లను వారి బాధ్యతల నుంచి తొలగించడానికి ప్రభుత్వం అంగీకరించింది. బుధవారం రాత్రి దాదాపు ఆరుగంటల పాటు చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వరద ప్రాంతంలో పర్యటనకు వెళ్లడంతో ఈ చర్చల్లో ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు. ఈ చర్చల తరువాత గురువారం కొన్ని ముఖ్యమైన సూచనలతో ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాసారు. తగినన్ని డ్యూటీ గదులు అందుబాటులో ఉంచాలని, వాష్‌రూమ్‌లు, సిసి టివిలు ఏర్పాటు చేయాలని, నిఘా కోసం మహిళా పోలీసులు, మొబైల్ పోలీస్ బృందాలు, సెంట్రల్ హెల్ప్ లైన్లను అందుబాటులో ఉంచాలని లేఖలో స్పష్టం చేశారు.

మెడికల్ కౌన్సిల్ నుంచి సందీప్ ఘోష్ అవుట్

- రిజిస్టర్ల నుంచి తొలగింపు

ఆర్‌జి కర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ పేరును పశ్చిమ బెంగాల్ మెడికల్ కౌన్సిల్ తన రిజిస్టర్ల నుంచి గురువారం తొలగించింది. ఆర్‌జి కర్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసుకు సంబంధించి... వివిధ ఆరోపణలతో సందీప్ ఘోష్‌ను ఈ నెల 14న సిబిఐ అరెస్టు చేసింది. అంతకుముందు ఆసుపత్రిలో ఆర్థిక అక్రమాల కేసులో అరెస్టు చేసింది. ఈ నెల 6న సందీష్ ఘోష్‌కు మెడికల్ కౌన్సిల్ షోకాజ్ నోటీసు జారీ చేసింది. నోటీసు జారీ చేసిన 13 రోజుల తరువాత కూడా సందీష్ ఘోష్ నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో తమ కౌన్సిల్ నిర్వహించే మెడికల్ ప్రాక్టీసనర్ రిజిస్టర్ నుంచి సందీష్ ఘోష్ పేరు తొలగిస్తున్నట్లు పశ్చిమ బెంగాల్ మెడికల్ కౌన్సిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. బెంగాల్ మెడికల్ చట్టం 1914లోని సెక్షన్ 25(ఎ), సెక్షన్ 37(3) ప్రకారం సందీప్ ఘోష్ పేరు తొలగించినట్లు స్పష్టం చేసింది.

ఇడి ముందు టిఎంసి ఎమ్మెల్యే సుదిప్తో రాయ్ హాజరు

ఆర్‌జి కర్ ఆసుపత్రిలో ఆర్థిక అక్రమాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఇడి అధికారుల ముందు విచారణకు టిఎంసి ఎమ్మెల్యే సుదిప్తో రాయ్ గురువారం హాజరయ్యారు. సాల్ట్ లేక్ ప్రాంతంలోని ఇడి కార్యాలయానికి గురువారం మధ్యాహ్నం 1 గంటలకు రాయ్ చేరుకున్నారు. మంగళవారం శ్రీరాంపూర్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే నివాసం, ఇతర ప్రాంతాల్లో ఇడి సోదాలు నిర్వహించింది. ఈ కేసులో సుదిప్తో రాయ్‌ను సిబిఐ ఇప్పటికే విచారించింది. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కేసును ఇడి నమోదు చేసింది.

మంచులో చిక్కుకున్న జవాన్

- మూడు రోజుల తర్వాత రక్షించిన రెస్క్యూ సిబ్బంది

న్యూఢిల్లీ: భారత్-చైనా సరిహద్దులో గస్తీ నిర్వహిస్తూ అదృశ్యమైన సైనికుడిని, పోర్టర్‌ను మూడు రోజుల తరువాత రెస్క్యూ సిబ్బంది రక్షించారు. బీహార్‌లోని బక్సర్‌కు చెందిన అనిల్ రామ్, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. భారత్-చైనా సరిహద్దులో మున్సియారి నుంచి మిలామ్ వరకు గస్తీ కోసం మోహరించిన బృందంలో ఉన్నాడు. మూడు రోజుల కిందట జవాన్ అనిల్ రామ్, పోర్టర్ దేవేంద్ర సింగ్ కనిపించకుండా పోయారు. ఈ విషయం తెలిసి వారి కుటుంబాలు ఆందోళన చెందాయి. ఈ నేపథ్యంలో రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగింది. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ఆ ప్రాంతంలో వెతికింది. జవాన్ అనిల్, అతడి పోర్టర్ దేవేంద్ర సింగ్, భారీ మంచు కారణంగా దారి తప్పారు. మంచులో చిక్కుకున్న వారిద్దరూ మున్సియారీకి 84 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక గుహలో మూడు రోజులుగా ఆశ్రయం పొందారు. రెస్క్యూ బృందం 36 గంటలపాటు వారి కోసం వెతికింది. ఎట్టకేలకు మూడో రోజు అనిల్, దేవేంద్రలను గుర్తించారు. మంచుతో కప్పి ఉన్న గుహ నుంచి వారిని కాపాడారు. జవాన్ అనిల్‌ను ఉత్తరాఖండ్‌లోని ఆర్మీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఓం ప్రకాశ్ విస్తృత ప్రచారం

చండీగఢ్ : హర్యానాలో భివానీ నియోజకవర్గం నుంచి వామపక్షాలు, కాంగ్రెస్ మద్దతుతో బరిలోకి దిగిన సిపిఎం అభ్యర్థి ఓం ప్రకాశ్ ప్రచారం జోరుగా సాగుతోంది. భివానీ పట్టణంలో ఆయన గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పలువురు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని, ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు. అక్టోబర్ 5న హర్యానాలో పోలింగ్ జరగనుంది.

మీకోసం

ఎండలో ఎక్కువ సేపు తిరగడం వల్ల తలనొప్పి వచ్చినా తల తిరిగినట్లుగా ఉన్నా చిన్న అల్లం ముక్క నూరి నిమ్మరసంలో కలిపి తాగితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.

జీవన సౌరభం

ఆవేశపరుడితో ఆలోచనలు, అసూయపరుడితో అభివృద్ధిని పంచుకోకూడదు.

తెలుగు శతకం

అమ్మ అనెడి పదము కమ్మని భావమ్ము
మామ అనెడి మాట మధుర ఫలము
బంధు గణము పిలవ బహు పదమ్ములు తీపి
తేనె లొలుకు తెలుగు తీపి నెరుగు

క్రీస్తు శకము నుండి కీర్తి పొందిన భాష
నన్నయ కవి నుండి నాంది పలికె
తరతరాల నుండి తరగని భాషరా
తేనె లొలుకు తెలుగు తీపి నెరుగు

కృతులు రచన జేసి కృష్ణరాయల వారు
అష్టదిగ్గజాల నాదరించి
తెలుగు లెస్స యనుచు తెలుగు కీర్తిని పెంచె
తేనెలొలుకు తెలుగు తీపి నెరుగు

తెలుగనినను పద్యములు పద్యమన తెల్గు
విడదీయలేము వేరు వేరు
తెలుగు గొప్పదనము వెలిగె పద్యములందు
తేనె లొలుకు తెలుగు తీపి నెరుగు

అష్ట పృచ్ఛకులిల ఆటలాడు కొనగ
వారినాడుకొనును వాక్కు పటిమ
ఆంధ్ర భాష కీర్తి అష్టావధానమ్ము
తేనెలొలుకు తెలుగు తీపి నెరుగు

అక్షరాలు జూడ అందమ్ముగ నమరు
పలుకు విధముగాను వ్రాయవచ్చు
గొప్పదైన భాష కులుకు యాసల భాష
తేనె లొలుకు తెలుగు తీపి నెరుగు

సంస్కృతమ్ము చదువ సంకటమ్మౌనని
అర్థమైన భాష అవసరమని
పట్టు బట్టి గిడుగు ఫలితమ్ము పొందెను
తేనెలొలుకు తెలుగు తీపి నెరుగు

గొప్ప రచనలన్ని గురజాడ రచియించె
మాటలాడు భాష మధువు లొలక
మాతృభాష లోన మధురమౌ చదువంగ
తేనెలొలుకు తెలుగు తీపి నెరుగు

పట్టి తెలుగు నేర్చి పరదేశి జనులెల్ల
మధుర భాషని మరి మరి స్తుతించి
తూర్పు ఇటలి యనుచు దొరలే పొగడి నారు
తేనె లొలుకు తెలుగు తీపి నెరుగు

తెలుగు వారు నేడు దేశదేశములందు
తెలుగు వెలుగు నట్లు దృష్టి పెట్టి
తెలుగుదనము పంచి తెలుగు ఖ్యాతిని బెంచె
తేనె లొలుకు తెలుగు తీపి నెరుగు

– ఆవుల చక్రపాణి యాదవ్,
99633 50973.

నేను గీసిన బొమ్మ



రావూరి రోహిత్ నాగ సూర్య గణేష్,
3వ తరగతి,
శ్యామలా హైస్కూల్, పెడన.



దారి కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న నాలుగు స్టార్‌చెట్లు ఒకే దారి గుండా బయటికి వస్తాయి. ఆ దారి కనిపెట్టండి చూద్దాం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అమ్మ రాసిన ఉత్తరం...

ఉన్నత చదువులు చదివిన పిల్లలు, తాము కలలుగన్న కొలువులో స్థిరపడినప్పుడు ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు వుండవు. బిడ్డలు ప్రయోజకులయ్యారని ఎంతగానో సంతోషపడతారు. ఎప్పుడూ విమానం ఎక్కని తమని, మొదటిసారి తీసుకెళ్తున్న బిడ్డలను చూసి తెగ మురిసిపోతారు. అలాంటి అమ్మానాన్నల్లో ఒకరే అనితా అగస్ట్యన్. తన గారాలపట్టి అన్నా సెబాస్టియన్. కేరళకి చెందిన 26 ఏళ్ల 'అన్నా', పూణెలో ఓ ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలో చార్టర్ ఎకౌంటెంట్‌గా పనిచేసేవారు. ఉద్యోగంలో చేరిన కొన్ని రోజులకే తల్లిదండ్రులను విమానం ఎక్కించింది 'అన్నా'. అంతా బానే వుంది అనుకుంటున్న సమయంలోనే ఊహించని పరిణామం ఆ తల్లికి ఎదురైంది. విధుల్లో ఉన్న 'అన్నా' ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే మరణించింది. ఇది ఆ తల్లి కలలో కూడా తలవని పెను విషాదం.



ఎప్పుడూ చలాకీగా, ఆరోగ్యంగా ఉండే 'అన్నా' మార్చిలో ఉద్యోగంలో చేరి, నాలుగు నెలలకే అంటే, జులై 20న ఆరోగ్యం క్షీణించి చనిపోయింది. ఎందుకిలా జరిగింది? ఈ ప్రశ్న అనితకి ఊపిరినాడనివ్వలేదు. 'అన్నా' ఉద్యోగంలో చేరినదగ్గర నుండి ప్రతి రోజూ తనతో మాట్లాడిన మాటలు, తల్లిదండ్రులతో గడిపిన ప్రతి క్షణమూ పదే పదే గుర్తుచేసుకుంది. తన ముద్దుల కూతురు చావుకు పని ఒత్తిడే కారణమని ఆ తల్లి త్వరగానే గ్రహించింది. అంతే ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన కూతురుకు పట్టిన గతి ఏ బిడ్డకూ రాకూడదని, కంపెనీ హెడ్‌కి ఓ సుదీర్ఘ ఉత్తరం రాసింది. కార్యాలయంలో ఉద్యోగులు ఎంత ఒత్తిడికి గురవుతున్నారో ఆ లేఖలో స్పష్టం చేసింది. ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ఇప్పుడు దీనిపై ప్రధాన స్రవంతి మీడియాలో చర్చ నడుస్తోంది. 'అన్నా' చావుకు కారణమేమిటన్న దానిపై సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు కూడా ఇచ్చింది.

అధికార యంత్రాంగం దిగివచ్చేలా అనిత ఆ లేఖలో ఏం రాసింది?

'నా కూతురు యోధురాలు. చదువులో ఎప్పుడూ చురుకుగా ఉండేది. సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా మంచి నైపుణ్యం ప్రదర్శించేది. స్కూల్ టాపర్. కాలేజ్ టాపర్. డిస్టింక్షన్‌లో సిఎ పరీక్ష పాసైంది. కంపెనీలో చేరినదగ్గర నుండి అవిశ్రాంతంగా పనిచేసింది. తనపై ఉంచిన అన్ని బాధ్యతలు సకాలంలో పూర్తిచేసింది. కొత్తగా వచ్చిన ఉద్యోగులపై ఎంతో పని భారం పెట్టారు. రాత్రి పగలు పని చేయించారు. ఆదివారాలూ వదల్లేదు. సొంత ఊరిని, ప్రియమైన వారిని వదిలి నా కూతురు ఎక్కడో దూరంగా ఉంది. అక్కడంతా ఆమెకి కొత్త. ఆ ప్రాంతం, ఆ భాషని అర్థం చేసుకోవడానికి నా బిడ్డ ఎంతో కష్టపడింది. మీ కంపెనీలో పనిచేసే కొత్తవారిని ఇకనైనా అర్థం చేసుకోండి. మేనేజ్‌మెంట్ నా కూతురికి కేటాయించిన పనితో పాటు కేటాయించని పనిని కూడా చేయించింది.

ఎన్నో రోజులు నా 'అన్నా' నిద్రలేని రాత్రుళ్లు గడిపింది. ఒత్తిడితో మానసికంగా, శారీరకంగా కుంగిపోయింది. అయినా 'కష్టపడితేనే త్వరగా విజయం సాధిస్తామ'ని బలంగా నమ్మింది. జులై 6న నేను, నా భర్త పూణెకి చేరుకున్నాం. 'అన్నా' సిఎ కన్వోకేషన్‌కి సిద్ధమవుతోంది. దానికి హాజరుకావాలనే మేము వచ్చాం. ఇది నా కూతురు చిరకాల కోరిక. తన కాన్వొకేషన్‌కి సొంత డబ్బులతో మమ్మల్ని తీసుకెళ్లాలని ఆశ పడింది. విమానం టికెట్లు కొనింది. ఇదంతా గుర్తు చేసుకుంటే నా కళ్ల వెంట జలపాతంలా నీళ్లు కారుతున్నాయి. నా 'అన్నా' మాతో గడిపిన ఆ రెండు రోజులూ.. మాతో గడిపిన చివరి రోజులవుతాయని నేనసలు ఊహించలేదు. అప్పుడు కూడా తను మాతో



ప్రశాంతంగా గడపలేదు. పని ఒత్తిడి తనని కుదురుగా ఉండనీయలేదు. అప్పటికి వారం రోజుల నుండి అన్నా తన పీజీ సబ్మిషన్ కోసం రాత్రి 1 గంట వరకు మేల్కొని ఉంటోంది. పగలు ఆఫీసులో పని, రాత్రుళ్లు చదువుతో ఆరోగ్యం దెబ్బతిందని చెప్పింది. ఛాతిలో మంటగా ఉందని చెబితే ఆస్పత్రికి తీసుకెళ్లాం. డాక్టరు రిపోర్టులో అంతా మామూలుగానే ఉందని చెప్పారు. ఈ ఒత్తిడి అంతా వేళకి తినకపోవడం, నిద్రపోకపోవడం వల్ల వచ్చిందే, కంగారు పడాల్సిందేమీ లేదని అన్నారు. అయినా తనకి విశ్రాంతి అవసరమని చెప్పడంతో కొచ్చికి తీసుకెళ్లాలని అనుకున్నాం. కానీ తనకి సెలవు దొరకదని, విధులకు వెళ్లాల్సిందేనని 'అన్నా' ఒప్పుకోలేదు. మరుసటి రోజు ఆదివారమే తన కన్వోకేషన్. దానికి హాజరయ్యేందుకు వర్క్ ఫ్రమ్ హోమ్‌కి అనుమతి తీసుకుంది. మధ్యాహ్నం వరకు పనిచేసి అక్కడికి వెళ్లేసరికి బాగా ఆలస్యమై పోయింది. చాలా నిరుత్సాహపడింది.

నా కూతురు మీ కంపెనీలో చేరేసమయానికే అక్కడ చాలామంది ఉద్యోగులు రాజీనామాలు

అన్నా సెబాస్టియన్

చేస్తున్నారని తెలుసుకుంది. ఈ పరిస్థితుల్లో తన టీమ్ మెంటాలిటీని మార్చమని మేనేజర్ తనకి కొత్త బాధ్యతలని కూడా అప్పగించారు. కానీ నా బిడ్డ తన జీవితాన్నే త్యాగం చేసింది. ఆఫీసు నుండి వచ్చేసరికి చాలా నీరసించి పోయేది. డ్రస్సు కూడా మార్చు కోకుండా పడుకునేది. అప్పటికే నిద్రకు ఎదురుచూస్తున్నట్లు తన కళ్లు ఉబ్బిపోయి ఉండేవి. ఆరోగ్యం అన్నింటికంటే ముఖ్యమైనదని ఆమెకి ఎన్నోసార్లు చెప్పాను. స్వయంగా తనని రక్షించాలనుకున్నాను. కానీ ఆలస్యమైపోయింది. నా 'అన్నా' నా నుండి దూరమైపోయింది.

అమూల్యమైన కూతురును పోగొట్టుకున్న నేను, నాలా మరే తల్లికి ఈ బాధ రాకూడదని ఈ ఉత్తరం రాస్తున్నాను. భారమైన గుండెతో రాస్తున్న ప్రతి అక్షరం బరువుగా కనిపిస్తోంది. నా బిడ్డ పడ్డ వేదనని చెబుతున్నప్పుడు నా మనసు చెల్లాచెదురైపోతోంది. కానీ ఇది అవసరం. నా కుటుంబం పడుతున్న క్షోభ మరే కుటుంబానికి రాకూడదు. ఉద్యోగ నిర్వహణలో బిడ్డలు పడుతున్న వెతలు ప్రతి తల్లీదండ్రికి తప్పక తెలియాలి' అంటూ అనిత చెమ్మగిల్లిన కళ్లతో తన ఉత్తరాన్ని ముగించారు.

బిడ్డతో తనివితీరా గడపకుండానే అనిత దంపతులు కొచ్చి చేరుకున్న కొన్ని రోజులకే 'అన్నా' మరణవార్త విన్నారు. పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు చేయడం నేటి యువతకు పెద్ద కల. ఆ దిశగానే కష్టపడుతుంటారు. తల్లిదండ్రులూ వారిని ప్రోత్సహిస్తారు. అయితే ఒత్తిడి లేని ప్రపంచాన్ని మన పిల్లలకు అందివ్వాలి. ఆ దిశగా సమాజంలో చైతన్యం రావాలి. అనిత రాసిన ఉత్తరం ఓ 'మేల్కొలుపు'లా మొదటి అడుగు వేసింది. బిడ్డలకు రక్షించుకోవాలంటే ఇక మన వంతే మిగిలి ఉంది..

డిసెంబర్ 20న 'గేమ్ ఛేంజర్'

హీరో రామ్‌చరణ్, హీరోయిన్ కియారా అద్వానీ నటించిన చిత్రం 'గేమ్‌ఛేంజర్'. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా ఈ సినిమా విడుదల చేస్తామని గతంలో నిర్మాత దిల్‌రాజు ప్రకటించారు.కానీ విడుదల తేదీపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా మ్యూజిక్ డైరెక్టర్ ఇచ్చిన హింట్‌తో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. వచ్చే వారం నుంచే గేమ్‌ఛేంజర్‌కు సంబంధించిన అన్‌స్టాపబుల్ ఈవెంట్స్ డిసెంబర్ 20 వరకూ జరుగుతాయని పోస్ట్‌చేశారు. దీంతో అదేరోజున సినిమా విడుదలవుతుందని అభిమానులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీకాంత్, ఎస్‌జే సూర్య, అంజలి, నవీన్ చంద్ర కీలకపాత్రల్లో నటించారు. గేమ్‌ఛేంజర్ సినిమా షూటింగ్ పూర్తికావటంతో రామ్‌చరణ్ తరువాత సినిమా నటించడానికి సిద్ధమవుతున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో నటించే ఈ సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ జాన్వీకపూర్ నటిస్తున్నారు. ఇటీవల ఈ మూవీకోసం ఫిట్‌నెస్ ట్రైనర్ శివోహంతో కలిసి కసరత్తులు చేస్తున్నట్లు ట్విట్టర్‌లో పోస్టుచేశారు.



మ్యూజిక్ సెషన్స్‌లో 'స్వయంభు'

నిఖిల్ సిద్ధార్థ నటిస్తోన్న తాజా చిత్రం 'స్వయంభు'. ఈ చిత్రంలో సంయుక్తామీనన్ ఫీమేల్ రోల్‌లో నటిస్తోంది. రవిబస్రూర్ సంగీతం అందిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ప్రస్తుతం స్వయంభు మ్యూజిక్ సెషన్స్ కొనసాగుతున్నాయి. రవి బస్రూర్ పాటల రికార్డింగ్ సెషన్‌లో ఉన్నారు. రామజోగయ్య శాస్త్రి, డైరెక్టర్ భరత్ కృష్ణమాచారి, రవి బస్రూర్ కలిసి ఉన్న స్టిల్ ఒకటి బయటికి వచ్చింది. ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేస్తున్నారు.

27న 'హిట్లర్' విడుదల

విజయ్ ఆంటోనీ నటించిన సినిమా 'హిట్లర్'. ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది. చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ ఏడో ప్రాజెక్టుగా ఈ సినిమాను నిర్మిస్తోంది. డీటీ రాజా, డిఆర్ సంజయ్‌కుమార్ నిర్మాతలు. యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ధన రూపొందిస్తున్నారు. గురువారం ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదలైంది. 'ఈ ప్రపంచంలో నిజమైన పవర్ అన్నది డబ్బు, అధికారం కాదు. ఒక మనిషిని నమ్మి అతని వెనుకున్న జనమే' పవర్ ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. విజయ్ ఆంటోనీ డిఫరెంట్ గెటప్స్‌లో ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ముగ్గురిని కాల్చి చంపేస్తాడు. ఈ తెలివైన క్రిమినల్ కోసం పోలీసులు వేట సాగిస్తుంటారు. యాక్షన్ సీక్వెన్సులతోపాటు తన ప్రేయసితో హీరోకున్న రొమాంటిక్ లవ్‌స్టోరీని ట్రైలర్‌లో రివీల్ చేశారు. రియా సుమన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ తదితరులు నటించారు. సినిమాటోగ్రఫీ నవీన్‌కుమార్ ఐ, సంగీతం వివేక్, మెర్విన్.

సంపత్ నందితో 'శర్వా 38'

సంపత్ నంది దర్శకత్వంలో శర్వానంద్ ఓ సినిమా చేయనున్నారు. ఈ సినిమా శర్వా సినీ కెరీర్‌లో 38వ సినిమాగా రానుంది. లక్ష్మీ రాధా మోహన్ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో, సాంకేతిక ప్రమాణాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా కెకె రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇది 1960ల చివరలో భారతీయ సెల్యులాయిడ్‌లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న గ్రామీణ నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామా. వెండితెరపై ఇంతకు ముందెన్నడూ రానటువంటి కథ, కథనాలతో ఈ సినిమా ఉండనుంది. కొంతకాలంగా కథపై కసరత్తు చేస్తున్న దర్శకుడు శర్వాను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేయనున్నారు. 60ల నాటి పాత్రను పోషించేందుకు శర్వానంద్ సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారు. తాజాగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో బీడుబారిన భూమిలో మంటలు చెలరేగుతున్నట్లు చూపించారు. ఈ సినిమాకు సౌందర్ రాజన్ ఎస్ కెమెరామెన్‌గా వర్క్ చేస్తుండగా, సిసిరోలియో సంగీతం అందించనున్నారు. ఇతర ప్రముఖ సాంకేతిక నిపుణులు వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

'కంగువ' విడుదల నవంబరులో



తనకంటే సీనియర్ నటుడైన రజనీకాంత్ కోసం హీరో సూర్య తన సినిమా విడుదల తేదీని మార్చుకున్నారు. సూర్య హీరోగా నటించిన పాన్ ఇండియా చిత్రం 'కంగువా'. శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దిశా పటానీ, బాబీడియోల్ కీలకపాత్రలు పోషించారు. అక్టోబర్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రావాల్సివుంది. సీజీ వర్క్ ఇంకా పూర్తికాకపోవటంతో విడుదల తేదీని మేకర్లు వాయిదా వేశారు. నవంబర్ 14న విడుదల చేస్తామని ప్రకటించారు. రజనీకాంత్ నటించిన 'వేట్టయాన్'ను టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహించగా, సుభాస్కరన్ నిర్మించారు. అమితాబ్‌బచ్చన్, రానా, ఫాహద్ ఫాజిల్, మంజు వారియర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. దసరా సందర్భంగా 'వేట్టయాన్' అక్టోబర్ 10న విడుదల కానుంది. అదేరోజు 'కంగువా' కూడా విడుదల చేస్తామని గతంలోనే మేకర్లు ప్రకటించారు. అయితే బరిలో రజనీకాంత్ సినిమా రావటంతో సూర్య వెనక్కి తగ్గారు. తనకంటే సీనియర్ హీరో సినిమాతో పోటీవద్దని ఆయన చెప్పారట. దీంతో అక్టోబర్ 10న కాకుండా నవంబర్ 14న విడుదల చేయాలని మేకర్లు నిర్ణయం తీసుకున్నారు. 'కంగువా'లో సూర్య మూడు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నట్లుగా సమాచారం. రెండున్నరేళ్లుగా సుమారు 1000 మందికిపైగా ఈ సినిమా కోసం శ్రమించారని గతంలో ఓ ఇంటర్వ్యూలో సూర్య వెల్లడించిన విషయం తెలిసిందే. దేవిశ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు.

అశ్విన్ సెంచరీ

జైస్వాల్, జడేజా అర్ధసెంచరీలు

భారత్ 339/6 • బంగ్లాదేశ్‌తో తొలిటెస్ట్

చెన్నై: టీమిండియా ఆల్‌రౌండర్లు రవిచంద్రన్ అశ్విన్ అజేయ సెంచరీ తోడు రవీంద్ర జడేజా అర్ధసెంచరీ, యశస్వి జైస్వాల్ అర్ధసెంచరీలతో రాణించడంతో బంగ్లాదేశ్‌తో ప్రారంభమైన తొలిటెస్ట్‌లో టీమిండియా గౌరవప్రద స్కోర్ చేసింది. సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శుభ్‌మల్ గిల్ సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడంతో టీమిండియా 34పరుగులకే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో వికెట్ కీపర్ పంత్(39)కి తోడు జైస్వాల్(56) అర్ధసెంచరీతో మెరిసారు. వీరిద్దరుకి తోడు కెఎల్ రాహుల్(16) కూడా త్వరగా పెవీలియన్‌కు చేరడంతో టీమిండియా ఓ దశలో 144పరుగులకే 5వికెట్లు కోల్పోయింది. ఆ దశలో 7వ వికెట్‌కు అశ్విన్(102నాటౌట్), జడేజా(86నాటౌట్) మరో వికెట్ పడకుండా ఇప్పటికే 195పరుగులు జతచేశారు. దీంతో తొలిరోజు ఆట ముగిసేసరికి భారత్ 6వికెట్ల నష్టానికి 339పరుగులు చేసింది. బంగ్లాదేశ్ పేసర్ హసన్ హహ మూద్ (4/58) బౌలింగ్‌లో రాణించాడు.

టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. పిచ్ పేస్‌కు అనుకూలించడం బంగ్లా పేసర్లకు వరమైంది. హసన్ హహమూద్(4/58) సూపర్ బౌలింగ్‌తో తొలి సెషన్‌లోనే మూడు కీలక వికెట్లు తీసి టీమిండియాను ఒత్తిడిలోకి నెట్టాడు. అతడి విజృంభణకు రోహిత్ శర్మ(6), శుభ్‌మన్ గిల్(0), విరాట్ కోహ్లి(6)లు క్రీజులో నిలవలేకపోయారు.

147ఏళ్ల చరిత్రలో జైస్వాల్ తొలిసారి..

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. చెన్నై వేదికగా బంగ్లాదేశ్‌తో గురువారం నుంచి ప్రారంభమైన తొలిటెస్ట్‌లో అర్ధసెంచరీని కొట్టి 147ఏళ్ల క్రికెట్ చరిత్రలో ఏ క్రికెటర్ నెలకొల్పలేని రికార్డును జైస్వాల్.. తన పేర లిఖించుకున్నాడు. స్వదేశంలో కేవలం 10 ఇన్నింగ్స్‌లోనే 750కు పైగా పరుగులు కొట్టిన తొలి బ్యాటర్‌గా జైస్వాల్ రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు ఈ రికార్డు 1935లో వెస్టిండీస్ బ్యాటర్ జార్జ్ హెడ్లీ(747పరుగులు) పేరిట ఉండగా.. తాజాగా ఆ రికార్డును జైస్వాల్ అధిగమించాడు.

స్వదేశంలో తొలి 10 ఇన్నింగ్స్‌లో...

755 : యశస్వి జైస్వాల్(భారత్)
747 : జార్జి హెడ్లీ(వెస్టిండీస్)
743 : జావెద్ మియాందాద్(పాకిస్తాన్)
687 : దేవ్ హాటన్(జింబాబ్వే)
680 : వివ్ రిచర్డ్స్(వెస్టిండీస్)

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)షాద్మన్ ఇస్లామ్ (బి)నహిద్ రానా 56, రోహిత్ శర్మ (సి)శాంటో (బి)హసన్ మహ్మద్ 6, శుభ్‌మన్ (సి)లింటన్ దాస్ (బి)హసన్ మహ్మద్ 0, కోహ్లి (సి)లింటన్ దాస్ (బి)హసన్ మహ్మద్ 6, పంత్ (సి)లింటన్ దాస్ (బి)హసన్ మహ్మద్ 39, కెఎల్ రాహుల్ (సి)జాకిర్ హసన్ (బి)మెహిదీ హసన్ 16, జడేజా (బ్యాటింగ్) 86, అశ్విన్ (బ్యాటింగ్) 102, అదనం 28. (80 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 339పరుగులు. **వికెట్ల పతనం:** 1/14, 2/28, 3/34, 4/96, 5/144, 6/144 **బౌలింగ్:** తస్కిన్ 15-1-47-0, మహ్మద్ 18-4-48-4, నహిద్ 17-2-80-1, మెహిదీ 21-2-77-1, షకీబ్ 8-0-50-0, మోమినుల్ 1-0-4-0

క్వార్టర్స్‌కు మాళ్విక

చెంగ్జొ (చైనా): భారత యువ షట్లర్ మాళవిక బన్సోద్ చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో మరో సంచలనం నమోదు చేసింది. గురువారం ఇక్కడ జరిగిన మహిళల సింగిల్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లో 22ఏళ్ల మాళ్విక 21-17, 19-21, 21-16తో 25వ ర్యాంకర్, స్కాట్లాండ్‌కు చెందిన గిల్మోర్‌ను చిత్తుచేసింది. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో మాళ్విక ఏకంగా 7వ ర్యాంకర్ ప్రపంచ 7వ ర్యాంకర్ గ్రెగోరియా మరిస్క(ఇండోనేషియా)ను ఓడించిన సంగతి తెలిసిందే. శుక్రవారం జరిగే క్వార్టర్‌ఫైనల్లో మాళ్విక టాప్‌సీడ్, జపాన్‌కు చెందిన యమగుచితో తలపడనుంది. ఇక త్రిసా-గాయత్రి, సుమిత్-సిక్కి, ఆకర్షి కశ్యప్, కిరణ్ జార్జి వంటి యువ ఆటగాళ్లు తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టిన సంగతి తెలిసిందే.

ఆంధ్ర ఆటగాళ్ల దూకుడు

- రావత్ సూపర్ సెంచరీ
- శ్రీకర్ భరత్, రిక్కీ భుయ్ అర్ధ సెంచరీలు



ప్రజాశక్తి–అనంతపురం

దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్‌డిటి స్పోర్ట్స్ సెంటర్‌లో ఆఖరి రౌండ్‌కు సంబంధించి గురువారం ఇండియా ఎ, సి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో–ఎ జట్టు క్రీడాకారుడు శాశ్వత్ రావత్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. ఇండియా–బి, డి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా డి జట్టు ఆటగాడు సంజు శాంసన్ మెరిశాడు. ఇతనికితోడుగా ఆంధ్ర ఆటగాళ్లు శ్రీకర్ భరత్, రిక్కీ భుయ్‌లు అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నారు. దీంతో ఇండియా–డి జట్టు భారీ స్కోర్ దిశగా పయనిస్తోంది. ఇండియా–డి జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మరోసారి డకౌట్ అయ్యాడు.

సెంచరీతో కదం తొక్కిన రావత్

ఇండియా–ఎ, సి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా సి జట్టు టాస్ నెగ్గి ఫీల్డింగ్ తీసుకుంది. ఇండియా–సి జట్టు బౌలర్ల ధాటికి ఇండియా–ఎ జట్టు 36 పరుగులకే ఐదు కీలకమైన వికెట్లు కోల్పోయింది. ప్రథమ్ సింగ్ 6, కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 6, తిలక్‌వర్మ 5, రియాన్ పరాగ్ 2, కుమార్ కుషగ్రా డకౌట్ అయ్యారు. ఈ దశలో శాశ్వత్ రావత్, సామ్స్ ములానీ వికెట్ పడకుండా బాధ్యతాయుతంగా ఆడారు. ప్రధానంగా శాశ్వత్ రావత్(122నాటౌట్), ములానీ(44) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడారు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి శాశ్వత్ రావత్ 235 బంతుల్లో 15 ఫోర్లతో 122 పరుగులు సాధించి అజేయంగా నిలిచాడు. అవేశ్‌ఖాన్ 16 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. ఇండియా–సి జట్టు బౌలర్లలో అన్షుల్ కాంబోజ్ 3, విజయ్‌కుమార్ వైశాక్ 2 వికెట్లు తీసుకున్నాడు.

ఇండియా–డి 306/5

టాస్ నెగ్గిన ఇండియా–బి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో ఇండియా–డి జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. 77 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 306 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్లు దేవదత్ పడిక్కల్, శ్రీకర్ భరత్‌లు అర్ధసెంచరీలు చేశారు. శ్రీకర్ భరత్ 105 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లతో 52 పరుగులు చేసి ఔటయ్యాడు. రిక్కీ భుయ్ 87 బంతుల్లో 9 బౌండరీల సహాయంతో 56 పరుగులు చేశాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మరోసారి డకౌటయ్యాడు. ఇండియా–బి జట్టు బౌలర్లలో రాహుల్ చాహర్‌కు మూడు, ముకేశ్ కుమార్, నవదీప్ సైనీ చెరో వికెట్ పడగొట్టారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68